

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**Voice of the leader**

నాలుగున్నరేళ్ల జగన్‌రెడ్డి పాలనలో ప్రజలపై బాదుడు, పన్ను పోటు ప్రత్యక్షంగా చూశాం. పేదల్ని సుసంపన్నుల్ని చేయడమే లక్ష్యంగా తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం నుండి పని చేస్తోంది. గతంలోనూ అదే సంకల్పంతో పని చేసింది. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని సవాల్ చేసి చూపించాం. అలాంటి పరిస్థితులు మళ్లీ సృష్టిస్తాం. ధరలు, ఛార్జీలు నియంత్రణలో పెట్టి పేదలపై భారం లేని వ్యవస్థల్ని ఏర్పాటు చేస్తాం.

– నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


**జగన్ ఆలోచనల మేరకే.. రాజేష్‌ను వెంబడించిన పోలీసులు: ధూళిపాళ్ల** 3

**ముస్లింల ద్రోహి జగన్‌రెడ్డి**
ధ్వజమెత్తిన టీడీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహ్మద్, అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ 4

**మైనార్టీ దినోత్సవం నిర్వహించే అర్హత జగన్‌రెడ్డికి లేదు: టీడీపీ నేతలు** 3


## అడ్డూ, అదుపూ లేని జగన్ అప్పులు

# అలమటిస్తున్న పేదలు: యనమల

- వడ్డీల చెల్లింపుల కోసం ఛార్జీల పెంపు, పన్నుల బాదుడు
- సబ్ ప్లాన్ నిధుల దారిమళ్లింపుతో సామాజిక న్యాయాన్ని చంపేస్తున్నారు
- జగన్‌రెడ్డి ఆర్థిక విధానాలతో ఒక్కో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కుటుంబంపై రూ.2,79,136 అదనపు భారం
- రూ.1.14 లక్షల కోట్లు సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించారు

అమరావతి: వైకాపా ప్రభుత్వం లూటీ కోసమే అప్పులు చేస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఊబిలోకి నెట్టిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, శాసనమండలి ప్రతిపక్షనేత యనమల రామకృష్ణుడు విమర్శించారు. రాష్ట్రం దారుణమైన అప్పుల ఊబిలోకి వెళుతోందని గత నాలుగేళ్లుగా ఏకరవు పెడుతున్నా ప్రతిపక్షాలపై విరుచుకుపడటం తప్ప ఏ మాత్రం దిద్దుబాటు చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి వాస్తవ ఆర్థిక పరిస్థితిని విశ్లేషించకుండా పదే పదే అబద్ధాలను వల్లెవేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాగ్, క్రిసిల్ లాంటి సంస్థలు తీవ్రంగా హెచ్చరిస్తున్నా పట్టించుకోకుండా అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు. ఈ ఏడాది ఆగష్టు నెలలో డాయిష్ బ్యాంకు ముఖ్య ఆర్థికవేత్త కౌశిక్ దాస్ తన నివేదికలో

- మిగతా 2లో..



## రాష్ట్రంలో నిరుద్యోగం విలయతాండవం

# ఉసురు తీసుకుంటున్న యువతరం

**ఎన్నికలకు ముందు మాయమాటలతో నిండా ముంచిన జగన్‌రెడ్డి**

- ప్రతి ఏటా జాబ్ కాలెండర్ అంటూ కల్లబొల్లి కబుర్లు
- ఖాళీగానే ప్రభుత్వ శాఖల్లో రెండున్నర లక్షల ఉద్యోగాలు
- పరిశ్రమలను తరిమేయడంతో ఉన్న ఉపాధికీ గండి
- స్వయం ఉపాధి పథకాలకూ మంగళం
- టీడీపీ ప్రభుత్వమిచ్చిన నిరుద్యోగభృతి రద్దు
- చంద్రబాబు వస్తేనే యువతకు భవిత



3

## నిరుద్యోగ యువత ఆత్మహత్యలన్నీ

# జగన్ చేసిన హత్యలే: లోకేష్

అమరావతి: ఏపీలో నిరుద్యోగ యువత ఆత్మహత్యలన్నీ జగన్ చేసిన హత్యలేనని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. జగన్ నాటకాలకి యువత బలవుతోందన్నారు. జగన్ మాయమాటలు నమ్మి మోసపోయిన యువత బలవన్మరణాలకి పాల్పడుతోంది. ప్రతీ ఏటా జనవరి 1నే ఇస్తామన్న జాబ్ క్యాలెండర్ లేదు. నాలుగున్నరేళ్లకి పైగా జగన్ పాలనలో టీచర్ పోస్టుల భర్తీకి ఒక్క ప్రకటనా రాలేదు. ప్రతి ఏటా 2 లక్షలకి పైగా ప్రభుత్వ ఉద్యోగాలకి నోటిఫికేషన్ ఇస్తానని యువతని మోసగించాడు. ఉద్యోగాలు రాక, ఉపాధి లేక ఉసూరుమంటోన్న యువత ఆత్మహత్యలకి ముమ్మాటికీ జగనే కారకుడు. ఉద్యోగం రాలేదని మనస్తాపంతో అనంతపురం జిల్లా, కుందుర్పికి చెందిన శ్రీకాంత్ అనే నిరుద్యోగి ఆత్మహత్య చేసుకున్నాడని తెలిసి తీవ్ర విషాదంలో



మునిగిపోయాను. ఈ ఆత్మహత్యలకి కారకుడైన జగన్ కి మాత్రం చీమకుట్టినట్టయినా లేదు. నిరుద్యోగ యువతకి చేతులెత్తి నమస్కరిస్తూ విన్నవిస్తున్నాను, ఉద్యోగాలు రాలేదని అఘాయిత్యాలకి పాల్పడొద్దు. ఒక్క ఆరు నెలలు ఓపిక పట్టండి. టీడీపీ ప్రభుత్వం వస్తుంది. మీ ఉద్యోగ, ఉపాధికి భరోసా ఇస్తుందని ఒక ప్రకటనలో లోకేష్ హామీ ఇచ్చారు.

## చుక్కల చెంతకు సినీచంద్రుడు!

- సీనియర్ నటుడు చంద్రమోహన్ కన్నుమూత
- రేపు హైదరాబాద్‌లో అంత్యక్రియలు

5



నీ అసమర్థ పాలనకు

## ఇంకెంత మంది బలికావాలి జగన్

ఆర్టీసీ ఆస్తులపై ఉన్న శ్రద్ధ నిర్వహణపై లేదు: లోకేష్

2

## ఆరుగురు సభ్యులతో టీడీపీ-జనసేన ఉమ్మడి మేనిఫెస్టో కమిటీ ఏర్పాటు

2

2

రెండు వర్గాల మధ్య

**వైషమ్యాలు పెంచేలా జూపూడి వ్యాఖ్యలు**

కేసు నమోదు చేసి అరెస్టు చేయాలన్న వర్ల

చైతన్యరథం

## తెలుగు ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు: అచ్చెన్నాయుడు

అమరావతి: జీవితంలోని చీకట్లను పారదోలి వెలుగులు నింపే దీపావళి సందర్భంగా తెలుగు వారందరికీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి అంటేనే సరదాలు, సంబరాలు. దీపాల వెలుగులు, బాణాసంచాల జిలుగులు, కుటుంబం అంతా కలిసి సంతోషంగా జరుపుకునే ఈ దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు విరజిమ్మాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానన్నారు.

## ఈ దీపావళికి వెలిగించే దీపాలు మీ జీవితాల్లో వెలుగులు నింపాలి

### తెలుగు ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు: బాలకృష్ణ

అమరావతి: నరకాసురుని వధించి నరులందరి జీవితాలలో వెలుగును నింపిన మాతా సత్యభామ శౌర్యానికి..చెడుపై మంచి విజయానికి ప్రతీక దీపావళి అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ అన్నారు. కారుచీకట్లను దీపాల కాంతులు తరిమేసినట్టే.. దీపావళి పండుగ మీ కష్టాలను తరిమేయాలి, కష్టాల చీకట్లు తొలగిపోవాలి.. సంతోషాల వెలుగులు ప్రసరించాలి. ప్రకృతికి ఎక్కువ హాని చెయ్యకుండా పండుగ చేసుకుందాం. ఈ దీపావళికి వెలిగించే దీపాలు మీ జీవితాల్లో వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానంటూ తెలుగు ప్రజలందరికీ బాలకృష్ణ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# అడ్డూ, అదుపూ లేని జగన్ అప్పులు

## అలమటిస్తున్న పేదలు: యనమల

*(మొదటి పేజీ తరువాయి)*

రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల్లో ఏపీ 8వ స్థానం నుంచి 11 వ స్థానానికి పడిపోయిందని చెప్పారు. నిన్న క్రిసిల్ రేటింగ్ సంస్థ అమరావతి బాండ్ల రేటింగ్‌ను తగ్గించింది. చేబదుళ్లు, ఓవర్ డ్రాఫ్టలతోనే ఆర్థిక నిర్వహణ చేసే స్థితికి దిగజారిందని చెప్పింది. జగన్ రెడ్డి దోపిడీ, దుబారాల వల్లే నేడు రాష్ట్రానికి ఈ దుస్థితి దాపురించింది. ప్రభుత్వ గ్యారెంటీలతో కార్పొరేషన్ల ద్వారా తెచ్చిన అప్పుల సమాచారం కాగ్ అడిగినా ఆ లెక్కలు వెల్లడించడం లేదు. పబ్లిక్ అకౌంట్ నుంచి ఎంత మొత్తం రుణం ప్రభుత్వం వినియోగించుకుంటుందో కూడా చెప్పడం లేదని యనమల తప్పుబట్టారు. వైకాపా ప్రభుత్వం వెల్లడిస్తున్న కుట్రపూరిత గణాంకాలను రాష్ట్రం ఆవిర్భవించాక ఎన్నడూ చూడలేదు. రాష్ట్ర స్థూల ఉత్పత్తిపై, తలసరి ఆదాయంపై, అప్పులపై తప్పుడు లెక్కలను నిస్సిగ్గుగా పుస్తకాలు వేసి ప్రచారం చేస్తోంది. 2019-20 లో వృద్ధిరేటు ఎక్కువగా చూపించుకోవడం కోసం టీడీపీ హయాంలో సాధించిన వృద్ధిరేటును తారుమారు చేశారు. 2018-19 ఆర్థిక సంవత్సరంలో రూ.6,80,332 కోట్లు (11.02 శాతం) స్థూల ఆదాయం అని ముందస్తు అంచనాల్లో ప్రకటించి 2018-19 ఆర్థిక సర్వే విడుదల చేశారు. ఈ జీడీపీని రూ.6,21,301 కోట్లకు కుదించి 2019-20 ఎకనామిక్ సర్వేలో చూపించారు. 2018-19లో టీడీపీ సాధించిన జీడీపీ కన్నా 2019-20 లో రూ.53,718 కోట్లు తగ్గించి 11.02 శాతం వృద్ధిరేటును 5.36 శాతంకు కుదించారు. 2020-21 లో కోవిడ్‌తో ఆర్థిక వ్యవస్థ పూర్తిగా పతనమైనటువంటి నేపథ్యంలో దేశంలోనూ, రాష్ట్రంలోనూ నెగెటివ్ వృద్ధిరేట్లు నమోదయ్యాయి. కానీ, వైసీపీ ప్రభుత్వం మాత్రం రొయ్యలు, చేపలు ఎగుమతుల్లో దేశంలోనే 3 వ స్థానంలో నిలిచిందని తప్పుడు లెక్కలు చూపింది. కరోనా కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతులు నిలిచిపోయి దారుణమైన పరిస్థితులు నెలకొంటే వైసీపీ ప్రభుత్వం మాత్రం ఏకంగా రూ.40 వేల కోట్లు మేర రొయ్యల ఎగుమతులు జరిగాయని నిస్సిగ్గుగా అబద్ధాలు వల్లెవేసింది. ఈ తప్పుడు లెక్కలపై, రాష్ట్ర ఆర్థికస్థితిపై శ్వేతపత్రం విడుదల చేసి బహిరంగ చర్చకు రావాలని పిలిచినా వైసీపీ నుంచి ఎటువంటి స్పందన లేదని యనమల అన్నారు.

జగన్ రెడ్డి ప్రభుత్వ ఆర్థిక అరాచకపాలనతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోంది. తెచ్చిన అప్పులు, వడ్డీల చెల్లింపుల కోసం, ఛార్జీల పెంపు, పన్నుల బాదుడు, సబ్‌ప్లాన్ నిధుల దారి మళ్లింపుతో సామాజిక న్యాయం గొంతు కోస్తున్నారు. ఈ వర్గాల ప్రజల కొనుగోలుశక్తి దారుణంగా పడిపోయింది. పొదుపు శక్తి పూర్తిగా మందగించింది. నాలుగేళ్లల్లో చేపట్టిన అభివృద్ధి మచ్చుకైనా లేదు. తన లూటీ, దుబారాతో రాష్ట్రాన్ని జగన్‌రెడ్డి అంధకారంలోకి నెట్టారు. భావితరాల భవిష్యత్‌ను సర్వనాశనం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు సొంత కాళ్లపై నిలబడేలా సబ్ ప్లాన్ అమలు చేస్తే వైకాపా ప్రభుత్వం సబ్ ప్లాన్ నిధులు, అన్న క్యాంటీన్లు, నిరుద్యోగ భృతి లాంటి 120 పథకాలను రద్దు చేసింది. ఈ వర్గాలకు చెందిన రూ.1.14 లక్షల కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారు. 14 లక్షల ఎకరాల అసైన్డ్ భూముల్ని కబ్జా చేసేందుకు జగన్ రెడ్డి ముఠా ప్రయత్నిస్తున్నది. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్లను కోత కోసి 16,800 మందికి రాజ్యాంగబద్ధ పదవులు దూరం చేశారు. జగన్ రెడ్డి ఆర్థిక విధానాలతో, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరల వల్ల 53 నెలల జగన్ రెడ్డి పాలనలో ఒక్కో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కుటుంబంపై రూ.2,79,136ల భారం అధనంగా పడిందని యనమల తెలిపారు.

# నీ అసమర్థ పాలనకు ఇంకెంతమంది బలికావాలి జగన్

### ఆర్టీసీ ఆస్తులపై ఉన్న శ్రద్ధ నిర్వహణపై లేదు: లోకేష్



అమరావతి: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసమర్థపాలనకు ఇంకెంతమంది బలికావాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రికి వేలకోట్ల ఆర్టీసీ ఆస్తులపై ఉన్న శ్రద్ధ కొత్త బస్సుల కొనుగోలు, నిర్వహణపై లేదని ఎద్దేవా చేశారు. విజయవాడ ఆర్టీసీ బస్టాండులో బస్సు ప్లాట్ ఫాంపైకి దూసుకెళ్లి ముగ్గురు అమాయకులు బలైన దుర్ఘటన మరువకముందే.. తాజాగా భీమవరం సమీపంలోని వీరవాసరంలో ఆర్టీసీ బస్సు అదుపు తప్పి కాజా శ్రీనివాసరావు (52) అనే ధాన్యం వ్యాపారిని ఢీ కొనడంతో మృతి చెందాడన్నారు. ప్రమాదానికి గురైన బస్సు బ్రేకుల్లో సమస్య ఉన్నట్లు డ్రైవర్లు ముందుగా చెప్పినా... స్పేర్ పార్టులకు డబ్బుల్లేవని మరమ్మతులతో సరిపెట్టిన దివాలాకోరు ప్రభుత్వమని దుయ్యబట్టారు. మెయింటెనెన్స్ లోపం కారణంగా ప్రమాదం సంభవించినట్లు స్పష్టమవుతున్నందున ఇది కచ్చితంగా సర్కారీ హత్యేనన్నారు. మృతుడి కుటుంబానికి సరైన పరిహారం అందజేసి, ఇకనైనా దున్నపోతు ప్రభుత్వం కళ్లుతెరచి ఆర్టీసీ గ్యారేజీల్లో మెయింటెనెన్స్‌కు నిధులు విడుదల చేయాలని ఒక ప్రకటనలో లోకేష్ డిమాండ్ చేశారు.

# ఆరుగురు సభ్యులతో టీడీపీ-జనసేన ఉమ్మడి మేనిఫెస్టో కమిటీ ఏర్పాటు

- టీడీపీ సభ్యులుగా యనమల, పట్టాభి, అశోక్ బాబు
- జనసేన తరపున వరప్రసాద్, శశిధర్, శరత్‌లకు కమిటీలో చోటు
- ఈ నెల 13న సమావేశం కానున్న కమిటీ

అమరావతి: ఏపీలో జగన్ రెడ్డి పాలనకు తెర దించడమే లక్ష్యంగా టీడీపీ, జనసేన పార్టీలు పొత్తు కుదుర్చుకోవడం తెలిసిందే. ఈ క్రమంలో ఇరు పార్టీలు ఒకే మేనిఫెస్టోతో ఎన్నికలకు వెళ్లాలని ఇటీవల నిర్ణయించాయి. ఈ మేరకు శనివారం ఆరుగురు సభ్యులతో టీడీపీ-జనసేన ఉమ్మడి మేనిఫెస్టో కమిటీ ఏర్పాటు చేశారు.

ఈ కమిటీలో టీడీపీ నుంచి యనమల రామకృష్ణుడు, పరుచూరి అశోక్ బాబు, కొమ్మారెడ్డి పట్టాభిరామ్... జనసేన పార్టీ తరపున వరప్రసాద్, ముత్తా శశిధర్, శరత్ సభ్యులుగా ఉంటారు. ఉమ్మడి మేనిఫెస్టో కమిటీ రూపకల్పనపై ఈ కమిటీ ఈ నెల 13న సమావేశం కానుంది. టీడీపీ ఇప్పటికే సూపర్ సిక్స్ పాయింట్ మేనిఫెస్టోతో ప్రజల్లోకి వెళ్లింది. పొత్తు అనంతరం జనసేనాని పవన్ కల్యాణ్ 'షణ్ముఖ వ్యూహం' పేరిట మరో 6 అంశాలు ప్రతిపాదించారు. ఉమ్మడి మేనిఫెస్టో కమిటీ పవన్ ప్రతిపాదనలను కూడా పరిగణనలోకి తీసుకుని తాజా మేనిఫెస్టోకు రూపకల్పన చేయనుంది.

# రెండు వర్గాల మధ్య వైషమ్యాలు పెంచేలా జూపూడి వ్యాఖ్యలు

## కేసు నమోదు చేసి అరెస్టు చేయాలన్న వర్ల

- ఊసరవెల్లి కూడా జూపూడిని చూసి సిగ్గుపడుతుంది: వర్ల
- ఏరోటి దగ్గర ఆ పాట, ఏ ఎండకు ఆ గొడుగు పట్టే రకం
- మరోసారి మోసపోయేందుకు దళితులు సిద్ధంగా లేరు



అమరావతి: వైసీపీ ప్రభుత్వ సలహాదారుడు జూపూడి ప్రభాకర్ ఏరోటి దగ్గర ఆ పాట పాడతారని, ఏ ఎండకు ఆ గొడుగు పట్టే రక మని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు. ఊసరవెల్లి కూడా జపూడిని చూసి సిగ్గుపడుతుందన్నారు. మంగళ గిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ జూపూడి భజన బాగా చేస్తాడన్నది అందరికీ తెలిసిన విషయమే. జగన్‌మోహన్‌రెడ్డి దళిత ద్రోహి అయితే.. రాజకీయాల్లో భజనకు బ్రాండ్ అంబాసిడర్ జూపూడి అని దుయ్యబట్టారు. నెల్లూరు జిల్లా కావలిలో వైసీపీ సామాజిక సాధికార బస్సు యాత్రలో దళితులను మభ్య పెట్టాలననే ఉద్దేశంతోనే బ్రాహ్మణ వర్గాన్ని కించపరిచేలా జూపూడి మాట్లాడారని విమర్శించారు. కాలి బూటుకొలత తీసుకున్నవాడు..అంటూ జూపూడి మాట్లాడటం చాలా తప్పు. జగన్‌కు భజన చేస్తూ జూపూడి రెండువర్గాల మధ్య,రెండు కులాల మధ్య వైషమ్యాలు రేకెత్తించడం క్షంతవ్యం కాదు. ఒక అగ్రకులాన్ని కించపరి చేలా జూపూడి మాట్లాడారు. కావలిలో సాధికార బస్ యాత్రలో జూపూడి మాట్లాడిన మాటలు జుగుప్సాకరంగా ఉన్నాయి. జూపూడి మాటలు రెండువర్గాల మధ్య వైషమ్యాలు పెంచేలా ఉన్నాయి. దళిత వర్గాన్ని మభ్యపెట్టేలా, వైసీపీ బస్ యాత్రలో అబద్ధాలు మాట్లాడారు. జగన్, జూపూడి చేతిలో దళితులు మరోసారి మోసపోవడానికి సిద్ధంగా లేరు. ఒక కులాన్ని కించపరుస్తుంటే జగన్ ఎలా ఊరుకుంటాడు? కావలిలో చేసిన వ్యాఖ్యలకు డీజీపీ కలుగజేసుకొని జూపూడిని అరెస్టు చేయాలి. 153ఏ, ఇతర సెక్షన్ల కింద కేసు రిజిష్టర్ చేసి జూపూడిని అరెస్టు చేయాలని వర్ల డిమాండ్ చేశారు.

### బహిరంగ చర్చకు రాగలరా?

చంద్రబాబు హయాంలో ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ గా రెండు దఫాలు పనిచేసిన జూపూడి.. జగన్, చంద్రబాబులో ఎవరి హయాంలో దళిత సంక్షేమం బాగా అమలయిందో బహిరంగ చర్చకు రాగలరా? ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ గా చంద్రబాబు హయాంలో జూపూడి ఎన్ని ఇన్నోవా కార్లు దళితులకు ఇచ్చారు.. జగన్ ముఖ్యమంత్రిగా ఎన్ని కార్లు ఇచ్చారో చెప్పాలి. చంద్రబాబు హయాంలో ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ గా ఎన్ని వేల ఎకరాల భూమిని దళితులకు పంపిణీ చేశారు.. జగన్ హయాంలో ఎన్ని వేల ఎకరాలిచ్చారో జూపూడి చెప్పాలి. జగన్ హయాంలో భూమి కొనుగోలు పథకం (ల్యాండ్ పర్చేజింగ్ స్కీమ్) ను రద్దు చేసిన విషయం జూపూడికి తెలుసా? దళిత వర్గానికి చెందిన డాక్టర్ సుధాకర్ మరణానికి కారణమైన జగన్ ప్రభుత్వంపై జూపూడి ఎందుకు నోరెత్తలేదు? ఇసుక అక్రమ దందాను ప్రశ్నించిన దళిత యువకుడు వరప్రసాద్ కు పోలీసు స్టేషన్ లో శిరోముండనం చేస్తే, దళిత డ్రైవర్ సుబ్రమణ్యంను వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు దారుణంగా హత్య చేసి డోర్ డెలివరి చేస్తే జూపూడి నోరెందుకు పెగల్లేదు? దళిత యువకుడు శ్యామ్ కుమార్ ను కొట్టి అతని నోట్లో మూత్ర విసర్జన చేస్తే జూపూడి నోరు ఎందుకు మూగబోయింది? దళిత యువకులు కిరణ్ కుమార్, ఓంప్రతాప్, వెటర్నరీ వైద్యులు డాక్టర్ అచ్చెన్న, దళిత మహిళ నాగమ్మ, యువతులు అనూష, రమ్య మరణాలపై జూపూడి జగన్‌ను ఎందుకు ప్రశ్నించలేదు? పోలీసులు సహక రించడంతో వైసీపీవారు దోమతోటి విక్రమ్ అనే యువకుడిని పొట్టన పెట్టుకున్నారు. అనంత పురం జిల్లా ధర్మవరానికి చెందిన జాతీయ స్థాయి జూనియర్ క్రీడాకారిణి స్నేహలతను వైసీపీ గూండాలు అత్యాచారం చేసి, హత్యకు పాల్పడినా చర్యలు లేవు. 33వేల కోట్ల రూపా యలు సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లిస్తే జూపూడి ఎందుకు నోరెత్తలేదని వర్ల ప్రశ్నించారు. సీఎం నివాసానికి కూతవేటు దూరంలో దళిత యువతిపై అత్యాచారం చేసిన ముఠా నాయకుడు వెంకటరెడ్డి ని ఇప్పటికీ అరెస్టు చేయలేదు. దళితుల ద్వేషిగా ఉన్న వైసీపీకి సలహాదారులుగా ఉన్న జూపూడిని ఏమనాలని ప్రశ్నించారు.

### పెద్ద భజనపరుడు జూపూడి

2016 ఏప్రిల్ 14న బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబును అపర అంబేద్కర్ అని పొగిడింది జూపూడి కాదా? ఇప్పుడెలా జగన్ మీకు అపర అంబేద్కర్ అయ్యారు? ఆనాడు వైఎస్సార్‌ను, తరువాత రోశయ్యను, కిరణ్ కుమార్ రెడ్డిని, చంద్రబాబును అపర అంబేద్కర్ అన్నది కూడా జూపూడే కదా? ఇప్పుడు జగన్ ను కూడా అపర అంబేద్కర్ గా పోలుస్తూ తాను పెద్ద భజనపరుడని దళితులకు జూపూడి చాటి చెప్పారు. బెస్ట్ అవలబుల్ స్కూల్స్ పెడితే చంద్రబాబుకు కూడా జూపూడి ఆ రోజుల్లో భజన చేశాడు. జూపూడి మాటలు విని జగన్ కు మద్దతు తెలపటానికి రాష్ట్రంలో దళితులెవరూ సిద్ధంగా లేరని గ్రహించాలి. రాజుల వద్ద చేసే భజన కంటే జూపూడి జగన్ కు చేసే భజనే ఎక్కువగా ఉంది. అంబేద్కర్ విదేశీ విద్య పేరు తీసి జగనన్న విదేశీ విద్య అని పెరు పెట్టారు, అంబేద్కర్ కన్నా జగన్ గొప్పవాడా.. జూపూడి సమాధానం చెప్పాలని వర్ల డిమాండ్ చేశారు.

దళిత, బీసీ వర్గాల్లో వ్యతిరేకత వెల్లుబికినప్పుడు మాత్రమే వైసీపీకి బస్ యాత్రలు గుర్తుకొస్తాయి. జగన్ ప్రభుత్వాన్ని దళిత వర్గాలు ఈసడించుకుంటున్నాయి. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు దళిత వర్గాలు సిద్ధంగా ఉన్నాయి. సజ్జల, జూపూడిలు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కూలదోసేవారో, సలహాలిచ్చేవారో తెలియడం లేదు. జూపూడి రెండు మూడు లక్షలు జీతం తీసుకుంటూ ఇలాంటి సలహాలా ప్రభుత్వానికి ఇచ్చేది? జూపూడి భజన చేసుకోవాలిగానీ బ్రాహ్మణ కులాన్ని కించపరిచే రీతిలో మాట్లాడడమేమిటి? ధైర్యముంటే జూపూడి సలహాదారు పదవికి రాజీనామా చేసి రావాలి.

పౌరుషముంటే దళితు లెవరూ జగన్మోహన్ రెడ్డితో ఉండకూడదని జూపూడి వైసీపీ నుండి బయటికి రావాలి. దళితుల అభ్యున్నతి కోరేది తెలుగుదేశం, చంద్రబాబు మాత్రమే అని గ్రహించాలి. దళితులకు మేనమామ అని చెప్పుకునే జగన్‌ను కనీసం ఒకసారి అయినా దళితులకు మేలు చేశావా జూపూడి ఎప్పుడూ అడగలేదని వర్ల అన్నారు.

# మైనార్టీ దినోత్సవం నిర్వహించే అర్హత జగన్‌రెడ్డికి లేదు

- చంద్రబాబు పాలనతోనే మైనార్టీల అభివృద్ధి, సంక్షేమమని స్పష్టం చేసిన టీడీపీ నేతలు
- టీడీపీ జాతీయ కార్యాలయంలో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

అమరావతి: మైనార్టీ ద్రోహి జగన్‌రెడ్డికి మైనార్టీ దినోత్సవం నిర్వహించే అర్హత లేదని టీడీపీ నేతలు అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నేతలు పూలమాళలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ... మైనార్టీ ఓట్లతో గద్దెనెక్కిన జగన్‌రెడ్డి వారిని అన్ని విధాల దగా చేస్తున్నారని మండిపడ్డారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సభలో జగన్‌రెడ్డి పచ్చి అబద్ధాలు చెప్పారు. అబద్ధం అనే పదానికి సీఎం జగన్‌రెడ్డి పర్యాయపదంగా మారారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో నవరత్నాల్లో అందరికీ ఇస్తున్న పథకాలను సైతం మైనారిటీ బడ్జెట్‌లో లెక్కించి తిమ్మిని బమ్మిని చేసి గత ప్రభుత్వ పథకాలను తుంగలో తొక్కి వంచిస్తున్నారు. 2019 జూన్ నుండి ఇప్పటి వరకు దాదాపు రూ.2వేల కోట్ల మైనారిటీ నిధులను దారి మళ్లించారు. స్వయం ఉపాధి యూనిట్లకు స్వస్తి పలికి.. ముస్లిం, క్రైస్తవ మైనారిటీ యువత స్వావలంబన పథకాలకు ముగింపు పలికారు. ఉన్నత విద్య, విదేశీ విద్య మైనారిటీ విద్యార్థులకు అందని ద్రాక్ష చేశారు. గత చంద్రబాబు ప్రభుత్వం దుకాన్-మకాన్ పథకాల కింద గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఏటా వెయ్యి మంది ముస్లిం యువతకు నివాసం, దుకాణం రెండూ నిర్మించుకునేందుకు ఆర్థికసాయం అందించింది. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటన్నింటిని అర్థాంతరంగా నిలిపేశారు. మైనార్టీల కోసం చంద్రబాబు నాయుడు ఉర్దూ యూనివర్సిటీ కోసం 120ఎకరాలు కేటాయించి దాదాపు 20 శాతం పనులు పూర్తి చేస్తే, జగన్‌రెడ్డి దాన్నిపూర్తిగా పక్కన పెట్టారు. టీడీపీ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాపంల్లిలో,నవ్యాంధ్రలో రూ.25కోట్ల వ్యయం తో కడపలో హజ్‌హౌస్ నిర్మాణాన్ని చేపట్టారు. రూ.80కోట్లతో విజయవాడలో హజ్ హౌస్ ఏర్పాటుకు చంద్రన్న ప్రభుత్వం పూనుకోగా జగన్‌రెడ్డి ప్రభుత్వం పక్కన పెట్టింది. వైసీపీ పాలనలో మైనార్టీలకు రక్షణ లేకుండా పోయింది. మైనార్టీలపై వేధింపులు, దాడులు నిత్యకృత్యమయ్యాయి. మైనార్టీలకు జరుగుతున్న అన్యాయంపై సీఎం జగన్‌ని వైసీపీ నేతలు ఎందుకు ప్రశ్నించటం లేదు? మీపదవుల కోసం బానిసలుగా మారి జాతి ప్రయోజనాలు తాకట్టు పెట్టొద్దని టీడీపీ నేతలు హితవు పలికారు.



తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహ్మద్, శాసనమండలి సభ్యులు పర్చూరు అశోక్ బాబు, పార్టీ ముఖ్య నేతలు

ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు,ఎమ్మెల్సీ అశోక్‌బాబు, నాలెడ్జ్ సెంటర్ కో ఆర్డినేటర్ గురజాల మాల్యాద్రి, మైనార్టీసెల్ అధ్యక్షుడు మౌలానాముస్తాఖ్ అహ్మద్, అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ, సంయుక్త కార్య దర్శి ఫతావుల్లా, ఉపాధ్యక్షులు అమానుల్లా, నరస రావుపేట నాయకులు అమీర్‌అలీ,గుంటూరు పార్ల మెంట్ జనరల్ సెక్రటరి రుస్తుమ్, మైనార్టీ నాయ కులు ఎండీ ఫిరోజ్,కరీముల్లా, రఫీ, బాజీ మాస్టర్, సైదావలి, షేక్ ఖలీల్, సలాం, మహమ్మద్ నూర్, మోసిద్ మహ్మద్, దేవినేని శంకర్‌నాయుడు, పార్టీ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నిరుద్యోగం విలయతాండవం ఉసురు తీసుకుంటున్న యువతరం

## ఎన్నికలకు ముందు మాయమాటలతో నిండా ముంచిన జగన్‌రెడ్డి

అమరావతి, చైతన్యరథం: తాను అధికారంలోకి వస్తే యువతకు వెల్లువలా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని మాయమాటలు చెప్పి వారిఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి తన అసమర్థ,అవినీతిపాలనతో యువకుల ఉసురు తీసుకుంటున్నారు. ప్రతిఏటా జనవరి మాసంలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని, ప్రతిఏటా డీఎస్సీ నిర్వహిస్తానని, కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హెూదా సాధించి ఉద్యోగాల విప్లవం సృష్టిస్తా నని ఎన్నో కల్లబొల్లి మాటలు చెప్పిన జగన్‌రెడ్డి ఈ నాలున్నరేళ్లలో యువతను నిలువునా ముంచారు. రాష్ట్రంలో ఉపాధి దొరకక, ఉద్యోగం లేక దాదాపు 471మంది యువకులు ఆత్మహత్యలు చేసుకున్నారు. తాజాగా అనంతపురం జిల్లా కుందుర్పికి చెందిన శ్రీకాంత్ అనే నిరుద్యోగి ఉద్యోగం దొరకలేదనే మనస్థాపంలో ప్రాణం తీసుకున్నాడు. టీటీసీ చదివి పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న శ్రీకాంత్ ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్ రాకపోవడంతో మదనపడుతూ ఉండేవాడు. ఈ బాధతోనే శుక్రవారం ఉరేసుకొని చనిపోయాడు. కేంద్ర ప్రభుత్వ గణంకాల ప్రకారం రాష్ట్రంలో 2022 నాటికి 9.1శాతం నిరుద్యోగిత ఉంది.గత టీడీపీ ప్రభుత్వహయంలో అటు ప్రభుత్వ ఉద్యోగాల రిక్రూట్‌మెంట్ కొనసాగుతూనే ఇటు ప్రయివేట్ రంగంలోనూ పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఉద్యోగ కల్పన, నైపుణ్యాభివృద్ధిలో ఏపీ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉంది. అలాంటి రాష్ట్రాన్ని జగన్‌రెడ్డి తన అసమర్థ, అవినీతి పాలనతో యువకులు ఆత్మహత్యలు చేసుకునే స్థితికి తీసుకువచ్చారు.

### జాబ్ క్యాలెండర్ ఎక్కడ..?

ప్రతి ఏడాది జనవరిలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తా నని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న రెండున్నర లక్షల పోస్టులను భర్తీచేస్తానని ఊరురూ తిరుగుతూ కనబడిన ప్రతి యువకుడికి హామీనిచ్చారు జగన్‌రెడ్డి. కానీ తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ అనే విషయాన్నే మర్చిపోయారు.ఈ నాలుగేళ్లకాలంలో ఒక్క ఏడాదిలో మాత్రం పదివేల పోస్టులకు జాబ్ క్యాలెండర్ ప్రకటించారు. కానీ ఒక్కపోస్టు కూడా భర్తీ చేయలేదు. ఇప్పటికీ రెండున్నర లక్షల పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. లక్షకు పైగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేస్తానని ఇచ్చిన హామీని కూడా తుంగలో తొక్కారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఖాళీలను వెంటనే గుర్తించి భర్తీ చేశారు. ఎపిపిఎస్‌సి ద్వారా నాలుగు వేలకుపైగా పోస్టులను భర్తీచేశారు. పోలీస్ శాఖలో ఆరువేల మందిని నియమించారు. కానీ ప్రస్తుతం పోలీస్‌శాఖలో 20వేల పోస్టులు ఖాళీగా ఉన్నా జగన్‌రెడ్డి ప్రభుత్వం ఒక్క పొస్టు కూడా భర్తీ చేయలేదు.

### ప్రతి ఏటా డీఎస్సీ ఏది?

ప్రతిపక్ష నేతగా జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతిఏటా డీఎస్సీ నిర్వహిస్తామని హామీనిచ్చా రు. కానీ ఈ నాలుగేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా తీయ లేదు.ఒక్క టీచర్ పోస్టునూ భర్తీ చేయలేదు. కేంద్ర ప్రభు త్వం రాష్ట్రంలో 50వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నా యని చెబుతుంటే జగన్‌రెడ్డి ప్రభుత్వం మాత్రం 8 వేల పోస్టులు మాత్రమే ఖాళీగా ఉన్నాయని అంటోంది.వాటి భర్తీకి కూడా ఇంత వరకు నోటిఫికేషన్ ఇవ్వలేదు. మరోవైపు టీడీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల కాలంలో రెండు డీఎస్సీలు నిర్వహించి 17,591 పోస్టులను భర్తీ చేసింది.

### ఉన్న ఉపాధీ పోయింది... కొత్త ఉపాధి లేదు

గత చంద్రబాబు ప్రభుత్వ హయాంలో పరిశ్రమల ను ఆకర్షించి ఆరున్నర లక్షల మందికి కొత్తగా ఉద్యోగ అవకాశాలను కల్పించారు.అలాగే ఐటి రంగంలో నెల కొల్పిన పరిశ్రమల కారణంగా కొత్తగా 34వేల మందికి ఐటి ఉద్యోగాలు వచ్చాయి. నైపుణ్యాభివృద్ధి ద్వారా 64 వేల మందికి ఉపాధి కల్గింది. కానీ జగన్‌రెడ్డి ప్రభుత్వం తన కమీషన్ల కక్కుర్తి కోసం ఉన్న కంపెనీలనే రాష్ట్రం నుంచి సాగనంపింది. లూలూ గ్రూపు, ఫ్రాంక్లిన్ టెంపు ల్టన్, అమర్‌రాజా బ్యాటరీస్ ఇంకా ఎన్నో కంపెనీలు ఈ జాబితాలో ఉన్నాయి. ఈ పరిశ్రమలు వేరే రాష్ట్రాల కు తరలివెళ్లిపోయాయి.దీంతో స్థానిక యువతకు ఉన్న ఉపాధి పోయింది. ఈ నాలుగున్నరేళ్లలో ఒక్క కొత్త పరి శ్రమ కూడా రాలేదు. దీంతో కొత్త ఉపాధి కూడా రాలేదు. బిటెక్‌లు, డిగ్రీలు చేసిన విద్యార్థులుకు ఉపాధి దొరక్క హమాలీ, వ్యవసాయ పనులు చేసుకునే స్థితికి వెళ్లిపోయారు.తాను అధికారంలోకి వస్తే కేంద్రం మెడ లు వంచి ప్రత్యేక హెూదా సాధిస్తానని, తద్వారా ఉద్యో గ విప్లవం సృష్టిస్తామని కల్లబొల్లి హామీలు నిచ్చారు. కానీ నాలుగున్నరేళ్లలో కేంద్ర పెద్దల పాదాలకు మొక్క డం తప్ప ఒక్కసారి కూడా అధికార పార్టీ ఎంపీలు ప్రత్యేక హెూదాపై నిలదీయలేదు.

### స్వయం ఉపాధి పథకాలకు గండి - నిరుద్యోగ భృతి రద్దు

టీడీపీ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగులుగా ఉన్న యువకులకు నెలకు రెండు వేల రూపాయలు భృతి కింద దాదాపు ఆరు లక్షల మందికి ఇచ్చారు. కానీ జగన్‌రెడ్డి ప్రభుత్వం దాన్ని రద్దు చేసి నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టింది. టీడీపీ ప్రభుత్వ కాలంలో బీసీ,ఎస్‌సీ,ఎస్‌సీ,మైనార్టీ, బ్రహ్మణలకు స్వయం ఉపాధి పథకాల ద్వారా ఆదాయాలను కల్పించింది. దాదాపు రెండు లక్షల 28వేల మందికి ఉపాధిని కల్పించింది. ఈ పథకాలకు కూడా జగన్‌రెడ్డి గండికొట్టాడు.

### టీడీపీ-జనసేన ప్రభుత్వంతోనే యువతకు భవిత

చంద్రబాబు హయాంలో యువతకు ఎన్నో ఉపాధి మార్గాలను చూపించిన టీడీపీ రానున్న ఎన్నికల్లో జన సేనతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి యువతకు భవితను అందిస్తామని భరోసానిస్తోంది. 20లక్షల మం ది యువతకు ఉపాధి కల్పించడాన్ని లక్ష్యంగా పెట్టు కుంది.యువగళం పేరుతో నిరుద్యోగ యువతకు ఏడా దికి మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతిని అం దించనుంది. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి ప్రభుత్వశాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయనుంది.

# జగన్ ఆలోచనల మేరకే.. రాజేష్‌ను వెంబడించిన పోలీసులు: ధూళిపాళ్ల



### జగన్‌రెడ్డి మెప్పుకోసం సీఐడీ, కౌంటర్ ఇంటిలిజెన్స్ పరిధిదాటి చట్టవిరుద్ధంగా పనిచేస్తున్నాయి

అమరావతి: అధికారం తెచ్చిన అహంకారంతో జగన్‌రెడ్డి పోలీసుల్ని ప్రైవేట్ సైన్యంగా మార్చాడని టీడీపీ సీనియర్ నేత, మాజీ శాసన సభ్యుడు ధూళిపాళ్ల నరేంద్రకుమార్ విమర్శించారు. ఆ సైన్యం సాయంతోనే టీడీపీ అధినేత చంద్రబాబు, ఇతర టీడీపీ నేతలపై తప్పుడు కేసులుపెట్టి, అన్యాయంగా జైలుకు పంపారన్నారు. ఇప్పుడు అదే కోవలో టీడీపీ నేత కిలారు రాజేశ్ ను జగన్ సర్కార్ టార్గెట్ చేసిందన్నారు. హైకోర్టులో చాలా స్పష్టంగా రాజేశ్ నిందితుడు కాడు.. కేవలం సాక్షి మాత్రమే అని ప్రభుత్వ న్యాయవాది చెప్పినా, ఏపీ సీఐడీ తన వెబ్ సైట్లో రాజేశ్‌ని మోస్ట్ వాంటెడ్ పర్సన్‌గా పేర్కొని లుక్ ఔట్ నోటీసులు ఇవ్వడాన్ని ఏమనాలని ప్రశ్నించారు? మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అక్టోబర్ 10వ తేదీన రాజేశ్ కేవలం సాక్షి మాత్రమేనని, అదే నెల 16వ తేదీన విచారణకు రావాలని సెక్షన్ 160 కింద నోటీసులు ఇచ్చి, నోటీసులకు భిన్నంగా అదే తేదీన రాజేశ్ ను మోస్ట్ వాంటెడ్ పర్సన్ గా సీఐడీ తన అధికారిక వెబ్ సైట్లో పేర్కొనడం చట్టవిరుద్ధం కాదా అని నరేంద్ర ప్రశ్నించారు. రాజేశ్ ను విచారించే విషయంలో కోర్టు ఆదేశాల ప్రకారమే నడుచుకుంటామని చెప్పిన సీఐడీ.. మరలా రాజేశ్ పై లుక్ ఔట్ నోటీసు ఇవ్వడం ముమ్మాటికీ కక్షసాధింపులో భాగమే. సీఐడీని గౌరవించి.. వారిచ్చిన నోటీసుకు స్పందించి టీడీపీనేత రాజేశ్ వెళ్తే.. ఆయన్ని రాష్ట్ర ఇంటిలిజెన్స్ డీజీ పీఎస్‌ఆర్ ఆంజనేయులు, సీఐడీ డీజీ రఘురామిరెడ్డిలు తాము చెప్పినట్టు చేయాలని బెదిరించడాన్ని ఏమనాలి? తాము చెప్పినట్టు చెప్పకపోతే ఇబ్బందులు ఎదుర్కొంటావని రాజేశ్‌ను వారు భయపెట్టడం... హైదరాబాద్‌లో రాజేశ్‌ను కొందరు అగంతకులు బైక్ పై వెంబడించడం.. వారిలో ఒకతను మరలా రాజేశ్‌ను బెదిరించడం జగన్‌రెడ్డి అరాచకపాలనకు, అతనికి దాసోహమైన పోలీస్ వ్యవస్థ అసమర్థతకు నిదర్శనం కాదా అని నరేంద్ర ప్రశ్నించారు.

తనకు.. తనకుటుంబానికి ఏమైనా జరుగుతుందేమోనన్న భయంతో రాజేశ్ తనను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు వెంబడించిన ఘటనపై జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అక్కడ పోలీసుల విచారణలో రాజేశ్‌ను హైదరాబాద్‌లో వెంబడించిన వారిలో ఒకరైన ఆంజనేయులు కౌంటర్ ఇంటిలిజెన్స్ లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడని నిర్ధారించింది వాస్తవం కాదా? సదరు హెడ్‌కానిస్టేబుల్ ఆంజనేయులు.. డీజీ ఆంజనేయులు, డీఐజీ రఘురామిరెడ్డి ఆదేశాలతోనే రాజేశ్‌ను వెంబడించాడు. కౌంటర్ ఇంటిలిజెన్స్ విభాగం టెర్రరిస్టుల కదలికలపై నిఘా పెట్టాలి. కానీ జగన్‌రెడ్డి ప్రభుత్వం కౌంటర్ ఇంటిలిజెన్స్ సిబ్బందితో రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష నేతల్ని వెంటాడుతోంది. సీఐడీ.. ఇతర విభాగాల పొలిటికల్ బాస్ అయిన జగన్‌రెడ్డి కళ్లల్లో ఆనందం చూడటానికే పీఎస్‌ఆర్ ఆంజనేయులు, రఘురామిరెడ్డి తాము తప్పులు చేయడమే కాకుండా తమకింది సిబ్బందితో చట్టవిరుద్ధమైన పనులు చేయిస్తున్నారు. రాష్ట్రం.. ప్రజల రక్షణ కోసం పని చేయాల్సిన వ్యవస్థల్ని, జగన్‌రెడ్డి తన రాజకీయ కక్షసాధింపులకు వాడటం ముమ్మాటికీ చట్ట విరుద్ధమేనని నరేంద్ర అన్నారు.

రాజ్యాంగం అనేది ఎవరికైనా ఒకటే. మనిషిని.. హెూదాని బట్టి అది మారదు. రాజ్యాంగ పరిధిలో పనిచేయాల్సిన అధికారులు.. వ్యవస్థలు పొలిటికల్ బాస్ అయిన జగన్మోహ న్ రెడ్డి ప్రాపకం కోసం పనిచేయడం ఎంతమాత్రం సమర్థనీయం కాదు. వీధిరౌడీల కంటే ఘోరంగా రాష్ట్ర పోలీస్ శాఖలోని కొందరు అధికారులు పనిచేస్తున్నారని అనక తప్పటం లేదు. హెడ్ కానిస్టేబుల్ లాంటి కొందరు కిందిస్థాయి సిబ్బందిని.. ఇతర ఉన్నతాధికారుల్ని జగన్ సర్కార్ గిట్టనివారిని వేధించడానికి.. భయపెట్టడానికి వినియోగిస్తోంది. చట్టపరిధి దాటి వ్యక్తులకోసం పనిచేస్తున్న రఘురామిరెడ్డి, పీఎస్‌ఆర్ ఆంజనేయులు లాంటి అధికారులు కచ్చితంగా మూల్యం చెల్లించు కుంటారని నరేంద్ర హెచ్చరించారు.

# ముస్లింల ద్రోహి జగన్‌రెడ్డి

- నాలుగున్నరేళ్లలో మైనారిటీల రక్షణ, సంక్షేమాన్ని గాలికి వదిలేశారు
- జగన్ పాలనలో ముస్లింలకు కష్టాలు.. నష్టాలు.. బాధలే మిగిలాయి
- మౌలానా అబుల్ కలామ్ జయంతి నాడు, మైనారిటీలను ఉద్ధరించానని జగన్‌రెడ్డి నిస్సిగ్గుగా అబద్ధాలు చెప్పడం ఆ మహానీయుడిని అవమానించడమే
- ధ్వజమెత్తిన టీడీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహ్మద్, అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ



అమరావతి: హజరత్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి, మైనారిటీ సంక్షేమ దినోత్సవం నాడు ముస్లిం మైనారిటీలను ఉద్ధరించినట్టు ముఖ్యమంత్రి గొప్పలు చెప్పాడని, వాస్తవంలో మాత్రం మైనారిటీలను దారుణంగా మోసగించాడని టీడీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహ్మద్ విమర్శించారు. నాలుగున్నరేళ్లలో వారిపై దాడులు.. హత్యలు.. వేధింపుల వంటి దురాగతాలకు పాల్పడ్డాడని, మైనారిటీల సంక్షేమానికి వినియోగించాల్సిన రూ.5,400కోట్లను జగన్‌రెడ్డి మింగేశాడని ఆరోపించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్‌రఫీతో కలిసి ముస్తాక్ అహ్మద్ విలేకరులతో మాట్లాడుతూ 2019 ఎన్నికల సమయంలో మైనారిటీలను మాయమాటలతో మోసగించిన జగన్‌రెడ్డి, వారిఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చాక బీజేపీకి వంతపాడటం మొదలెట్టాడని దుయ్యబట్టారు. బీజేపీ తీసుకొచ్చే అన్ని చట్టాలకు తన పార్టీ ఎంపీలతో జగన్ రెడ్డి మద్ధతు తెలిపాడు. మైనారిటీలు రాష్ట్రంలో ఉండటమే జగన్‌రెడ్డికి ఇష్టంలేదు. సీఏఏ, ఎన్ఆర్‌సీ చట్టాలకు వైసీపీ ఎంపీలు మద్ధతు ప్రకటించకపోతే, అసలు ఆ చట్టాలే పార్లమెంట్‌లో గట్టెక్కేవికావు. మైనారిటీల ఉనికినే ప్రశ్నార్థకంగా మార్చే ఆ చట్టాలకు జగన్ ఎందుకు మద్ధతు పలికాడో.. తన పార్టీ ఎంపీలతో పార్లమెంట్ ఉభయసభల్లో బీజేపీ నిర్ణయాలకు ఎందుకు జేజేలు కొట్టించాడో ముందు రాష్ట్రంలోని మైనారిటీలకు సమాధానం చెప్పాలి. ముస్లిం మైనారిటీలు వ్యతిరేకిస్తున్న అనేక నల్లచట్టాలకు, కాశ్మీర్లో ఆర్టికల్ 370 రద్దుకి జగన్ మద్ధతు పలకడం మైనారిటీలకు ద్రోహం చేయడం కాదా? చేయాల్సిన దారుణాలన్నీ చేసి...మైనారిటీల రక్షణ..అభివృద్ధి..సంక్షేమాన్ని తుంగలో తొక్కి, నేడు ముస్లింలను ఉద్ధరించానని.. ముస్లిం సమాజానికి న్యాయం చేశానని జగన్ చెప్పడం అతని దిగజారుడుతనానికి నిదర్శనమని ముస్తాక్ అహ్మద్ మండిపడ్డారు.

## నిస్సిగ్గుగా అబద్ధాలు చెప్పడం మైనారిటీలను అవమానించడమే

రాష్ట్రంలో దాదాపు 60లక్షలకు పైగా ఉన్న ముస్లింల సంక్షేమ పథకాలను రద్దుచేసిన జగన్‌రెడ్డి వారి నోట్లో మట్టికొట్టాడు. చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా ముస్లింల కోసం అమలుచేసిన రంజాన్ తోఫా, దుకాన్-మకాన్, దుల్హన్, వంటి అనేక పథకాల్ని జగన్ అధికారంలోకి వచ్చాక రద్దుచేశాడు. చంద్రబాబు ప్రభుత్వం కర్నూల్లో అబ్దుల్‌హక్ విశ్వవిద్యాలయం నిర్మాణం మొదలుపెడితే, జగన్ అధికారంలోకి రాగానే దాన్ని నిలిపివేశాడు. మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ కు విద్య అంటే చాలాఇష్టం.ఆ మహానుభావుడు దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. విద్యతోనే మైనారిటీల జీవితాల్లో గొప్ప మార్పులు వస్తాయని ఆయన బలంగా విశ్వసించారు. అలాంటి వ్యక్తి జయంతి నాడు కూడా జగన్‌రెడ్డి నిస్సిగ్గుగా అబద్ధాలు చెప్పడం, ఆ మహానీయుడిని, మైనారిటీలను అవమానించడమేనని ముస్తాక్ అహ్మద్ అన్నారు.

## చంద్రబాబునాయుడి న్యాయపోరాటం వల్లే రిజర్వే షన్ ఫలాలు ముస్లింలకు దక్కాయి

టీడీపీ అధినేత చంద్రబాబు ముస్లింల రిజర్వేషన్లపై న్యాయపోరాటం చేసి, ఆ ఫలాలు వారికి దక్కేలా చేశారు. ఆయన న్యాయస్థానాల్లో పోరాటం చేయకుంటే.. గతపాలకులు తూతూమంత్రంగా ఓట్లకోసం తీసుకొచ్చిన రిజర్వేషన్లు ఎప్పుడో మురిగిపోయేవి. ఈ వాస్తవాన్ని మైనారిటీ సమాజం గ్రహించాలి. మైనారిటీల రక్షణ కోసం చంద్రబాబు నాయుడు ఎన్నో చర్యలు తీసుకున్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉండగా దాచేపల్లిలో ఒక ఘటన జరిగితే 24గంటల లోపునే చంద్రబాబు స్పందించారు. అదీ ఆయన మైనారిటీలకు ఇచ్చిన భరోసా. జగన్ రెడ్డి హయాంలో ఎన్ని మైనారిటీ కుటుంబాలు రోడ్డున పడ్డాయో లెక్కేలేదు.

సొంతపార్టీకి చెందిన నాయకుడు మిస్బా అనే బాలిక మరణానికి కారణమైతే, అతనిపై జగన్‌రెడ్డి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అబ్దుల్ సలాం.. అబ్దుల్ సత్తార్ కుటుంబాలు వైసీపీ నేతల వేధింపులు.. బెదిరింపులకు బలైపోతే అందుకు కారకులైన తన పార్టీ నేతల్ని జగన్‌రెడ్డి మాటమాత్రంగా కూడా దండించలేదు. తాము కాజేయాలనుకుంటున్న వక్ఫ్ ఆస్తులకు అడ్డుగా ఉన్నాడన్న అక్కసుతో షేక్ ఇబ్రహీంను వైసీపీ నేతలు దారుణంగా నడిరోడ్డుపై చంపితే జగన్‌రెడ్డిలో చలనం లేదు. జగన్ పాలనలో మైనారిటీలకు రక్షణ లేనేలేదు అనడానికి ఇలాంటి అనేక ఘటనలే నిదర్శనం. ముస్లిం ద్రోహి జగన్‌రెడ్డి. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసి.. మైనారిటీల సంక్షేమానికి వినియోగించాల్సిన సొమ్ముని దిగమింగిన పెద్ద దొంగ జగన్‌రెడ్డి. షాదీఖానాలు...మసీదులు, ఖబరిస్తాన్‌ల నిర్మాణానికి టీడీపీ ప్రభుత్వం నిధులిస్తే..జగన్ వచ్చాక రూపాయి ఇవ్వలేదు. అన్యాక్రాంతమైన 300 ఎకరాల వక్ఫ్ భూముల్ని టీడీపీ ప్రభుత్వం కబ్జాదారుల చెర నుంచి విడిపిస్తే.. జగన్‌రెడ్డి హయాంలో వక్ఫ్ భూములను, ఆస్తులను వైసీపీ నేతలే కబళిస్తున్నారని ముస్తాక్ అహ్మద్ విమర్శించారు.

## పేరుకే అంజాద్ బాషా డిప్యూటీ సీఎం.. అతనొక పవర్ లెస్ మంత్రి

డిప్యూటీ సీఎం అంజాద్ బాషా పేరుకే మైనారిటీ శాఖా మంత్రి.అతనొక పవర్ లెస్ మంత్రి. పవర్ జగన్ చేతికిచ్చి..తన ఆస్తులు పెంచుకుంటున్నాడు. అతనివల్ల మైనారిటీ సమాజానికి, వక్ఫ్ భూములు.. ఆస్తుల రక్షణకు ఒరిగిందేమీ లేదు. వక్ఫ్ భూముల్ని తానే కాజేస్తూ.. మైనారిటీల ప్రతినిధినని చెప్పుకోవడం అంజాద్ బాషాకే చెల్లింది.

టీడీపీ ప్రభుత్వం వక్ఫ్ భూములు.. ఆస్తుల రక్షణకోసం తీసుకొచ్చిన జీవోనెం-18ను జగన్‌రెడ్డి నిర్వీర్యం చేశాడు. వక్ఫ్ బోర్డు భూములు..ఆస్తుల్ని మింగేయడానికే జగన్‌రెడ్డి.. ఆ బోర్డులో ప్రభుత్వాధికారుల్ని కాదని,సొంత పార్టీ నేతల్ని నియమించాడు. మైనారిటీల సంక్షేమం.. అభివృద్ధి...రక్షణ చంద్రబాబునాయుడితోనే సాధ్యం. 2024లో ఆయన ముఖ్యమంత్రి కావడం ఖాయం.. మైనారిటీల జీవితాలు మారడం ఖాయమని ముస్తాక్ అహ్మద్ తేల్చిచెప్పారు.

## జగన్ ముఖ్యమంత్రి అయ్యాక మైనారిటీలకు కష్టాలు, నష్టాలు, బాధలే మిగిలాయి: సయ్యద్ రఫీ

భారత తొలి విద్యాశాఖ మంత్రి, మహనీయుడు, మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 135వ జయంతి నాడు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి హోదాలో జగన్‌రెడ్డి నిస్సిగ్గుగా పచ్చిఅబద్దాలు చెప్పాడని టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ విమర్శించారు.

నాలుగేళ్లలో రూ.23వేల కోట్లు అచ్చంగా మైనారిటీల సంక్షేమం కోసమే వెచ్చించినట్టు జగన్‌రెడ్డి చెప్పడం ముమ్మాటికీ పచ్చి అబద్ధమే. నవరత్నాలనే రంగురాళ్లు ఎన్ని మైనారిటీ కుటుంబాలకు అందాయో లెక్కలేసుకొని.. వాటికోసం ఖర్చుపెట్టిన సొమ్ముని ప్రత్యేకంగా మైనారిటీల కోసమే వెచ్చించానని జగన్‌రెడ్డి చెప్పడం నిజంగా సిగ్గుచేటు.

నాలుగున్నరేళ్ల పాలనలో ప్రత్యేకంగా మైనారిటీల కోసం జగన్‌రెడ్డి ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదు. పైగా బడ్జెట్లో మైనారిటీల సంక్షేమానికి కేటాయించిన రూ.5,400 కోట్లు కాజేశాడు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక మైనారిటీలు కష్టాలు.. నష్టాలు.. బాధలే మిగిలాయని రఫీ అన్నారు.

## అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్యపై సీబీఐ విచారణ ఎందుకు జరిపించలేదో జగన్ చెప్పాలి

నంద్యాలలో అబ్దుల్‌సలాం కుటుంబం మొత్తం రైలు కింద పడిచనిపోవడానికి స్థానిక వైసీపీ ఎమ్మెల్యే, అక్కడి పోలీసులు కారణం కాదా? కాదని జగన్‌రెడ్డి చెప్పగలడా? ఇంత దారుణమైన సంఘటన దేశంలో ఎక్కడా జరగలేదు. కానీ దానిపై జగన్‌రెడ్డిలో ఎలాంటి స్పందనాలేదు.అబ్దుల్‌సలాం కుటుంబం బలికావడంపై సీబీఐ విచారణ జరిపించి దోషుల్ని కఠినంగా శిక్షిస్తానన్న జగన్‌రెడ్డి ఎందుకు ఆపనిచేయలేదు? చనిపోయిన సలాం కుటుంబానికి సంతాపంతెలపడం కానీ, అతని బంధువుల్ని పరామర్శించి ధైర్యంచెప్పడం కానీ చేయకుండా.. జగన్‌రెడ్డివారినే తనవద్దకు పిలిపించుకొని మొక్కుబడిగా కన్నీళ్లు తుడిచి పంపించేశాడు. ఈ ఒక్క ఘటన చాలు..జగన్‌రెడ్డికి ముస్లింలపై ఎంత అభి మానముందో చెప్పడానికని సయ్యద్ రఫీ విమర్శించారు.

## హాఫీజ్ ఖాన్ లాంటి వైసీపీ ఎమ్మెల్యేలు వక్ఫ్ ఆస్తులు కాజేస్తుంటే జగన్‌రెడ్డి ఎందుకు శిక్షించడు?

వక్ఫ్ బోర్డు చట్టాలకు తూట్లు పొడుస్తూ.. వైసీపీ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ లాంటి వారు వక్ఫ్ భూములు.. ఆస్తులు కాజేస్తుంటే జగన్‌రెడ్డి వారిని ఎందుకు శిక్షించడంలేదు? వక్ఫ్ ఆస్తుల్ని కాపాడే చర్యలు ఎందుకు తీసుకోవడంలేదు? ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తానన్న హామీ ఏమైందో జగన్‌చెప్పాలి.95శాతం హామీలు అమలు చేశానని ప్రగల్భాలు పలుకుతున్న జగన్‌రెడ్డి.. పెళ్లికాని ముస్లిం యువతుల్లో ఎంతమందికి లక్షరూపాయలు ఇచ్చాడో చెప్పాలి. పదోతరగతి చదివితేనే దుల్హన్ పథకం కింద లక్షరూపాయల ఆర్థికసాయం అందిస్తాననడం ఈముఖ్యమంత్రి ఇంగితంలేని తనానికి నిదర్శనం. చంద్రబాబునాయుడి హయాంలో పెళ్లి రోజు నే ముస్లిం యువతులకు ప్రభుత్వం నుంచి రూ.50 వేలు అందేవి.

మైనారిటీ యువత విదేశాలకు వెళ్లి చదువుకోవడానికి చంద్రబాబు విదేశీవిద్య పథకం అమలు చేశారు.ముస్లిం యువత ప్రభుత్వ ఉద్యోగాలు.. ఇతర పోటీ పరీక్షల్లో విజయం సాధించడంకోసం చంద్రబాబు నాయుడు వారికి ఉచితంగా ప్రభుత్వ సొమ్ముతో శిక్షణ ఇప్పించాడు. ముస్లిం మైనారిటీల సంక్షేమం.. సంతోషం.. అభివృద్ధి కోసం చంద్రబాబు తీసుకొచ్చిన ప్రతి పథకాన్ని రద్దుచేసిన రద్దుల ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి. రెక్కాడితే గానీ డొక్కాడని ముస్లింవర్గ కార్మికులు.. చేతి వృత్తుల వారి పొట్టకొట్టిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి. ఇసుక మాఫియా కోసం నిర్మాణరంగాన్ని దెబ్బతీసిన జగన్ రెడ్డి... ప్రధానంగా ముస్లిం కుటుంబాలనే రోడ్డున పడేశాడు. అక్రమార్జన కోసం ఇసుక పాలసీ పేరుతో పిచ్చి పిచ్చి నిబంధనలు పెట్టి, ముస్లింల నోటివద్ద కూడు లాగేశాడు. నిరుద్యోగ ముస్లిం యువతకు చంద్రబాబు ఇచ్చిన నిరుద్యోగ భృతిని కూడా జగన్ లేకుండా చేశాడు. పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్లు మూసేసిన జగన్‌రెడ్డికి సంక్షేమం పేరెత్తే అర్హతలేదు. చంద్రబాబు నాయుడు ఎప్పుడు ముఖ్యమంత్రి అవుతాడా.. తమ కష్టాలు ఎప్పుడు తీరు తాయా అని ముస్లిం సమాజం ఆత్రుతగా ఎదురు చూస్తోంది.మైనారిటీల కోసం టీడీపీ ప్రభుత్వం ప్రత్యే కంగా అమలుచేసిన 11 పథకాలు రద్దు చేసిన జగన్ రెడ్డి నిర్వాకంతో రాష్ట్రంలోని వేలాది ముస్లిం కుటుంబాలు పూట గడవడం కష్టమై వలస పోతున్నాయి. ఇదీ నాలుగున్నరేళ్లలో జగన్ ముస్లింలకు చేసిన మేలు అని రఫీ మండిపడ్డారు.

# ఇంకెంతమంది యువకులను పొట్టనబెట్టుకుంటావు జగన్: మంతెన

**-నోటిఫికేషన్లు ఇవ్వకుండా ఇంకెన్ని రోజులు నిరుద్యోగుల ఉసురు పోసుకుంటావు?**

**-నిరుద్యోగుల ఆత్మహత్యలకు జగన్ రెడ్డే బాధ్యత వహించాలి**

అమరావతి: ఉద్యోగ నోటిఫికేషన్లు జగన్‌రెడ్డి నిరుద్యోగుల ఉసురు పోసుకుంటున్నారని టీడీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు విమర్శించారు. ఉద్యోగం రాలేదన్న మనస్తాపంతో అనంతపురం జిల్లా, కుందుర్పికి చెందిన శ్రీకాంత్ అనే నిరుద్యోగి ఆత్మహత్య చేసున్నాడన్న విషయం కలచివేసిందని శనివారం ఒక ప్రకటనలో మంతెన ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాంత్ తల్లిదండ్రులకు ఈ ముఖ్యమంత్రి ఏం సమాధానం చెప్తారు? జగన్ రెడ్డి వచ్చాక యువత నిరాశ, నిస్పృహలో ఉన్నారు. నిరుద్యోగుల ఆత్మహత్యలకు జగన్ రెడ్డే బాధ్యత వహించాలి. నాలుగున్నరేళ్లుగా ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా జగన్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసానికి గురి చేసింది. యేటా జనవరిలో జాబ్ కేలండర్ విడుదల చేస్తానన్నాడు. ఒక్క జాబ్ కేలండర్ అయినా విడుదల చేశారా? తన పత్రికకు ప్రకటనలు, తన విలాసాలకు మాత్రమే జగన్ రెడ్డి కేలండర్ రూపొందించుకున్నారు. సలహాదారులపై ఉన్న శ్రద్ధ నిరుద్యోగులపై లేదు. ఇది యువత వ్యతిరేక ప్రభుత్వం. జగన్ అధికారంలోకి వచ్చాక వైసీపీలోని రాజకీయ నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయి



తప్ప..జగన్ మాటలు నమ్మి ఓట్లేసిన యువతకు ఒక్క ఉద్యోగం కూడా రాలేదు. తాను తప్ప మరొకరు ఎదగకూడదన్నది ఫ్యాక్షనిస్టుల కుటిల బుద్ధి. అందుకే యువత తమ సొంతకాళ్లపై నిలబడకుండా చేయాలన్న లక్ష్యంతో జగన్ వ్యవహరిస్తున్నారు. నోటిఫికేషన్లు ఇవ్వకుండా నాలుగున్నరేళ్లలో 471 మంది చావుకు కారణమయ్యాడు. నిరుద్యోగులు ఎవరూ ఆత్మహత్యలకు పాల్పడవద్దు. యువతకు టీడీపీ బలమైన హామీ ఇస్తోంది...వచ్చే ఎన్నికల్లో జగన్ చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయం. టీడీపీ-జనసేన ప్రభుత్వం వస్తుంది.. యేటా ప్రతి జనవరిలో జాబ్ కేలండర్ విడుదల చేస్తాం. 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా టీడీపీ-జనసేన ప్రభుత్వం పనిచేస్తుంది. ఉద్యోగాలు వచ్చేదాకా నిరుద్యోగ యువతకు భృతిగా నెలకు రూ.3 వేలు అందిస్తాం. సైకో ప్రభుత్వానికి రాంరాం చెప్పేందుకు యువత సిద్ధంగా ఉందని మంతెన స్పష్టం చేశారు.

# చుక్కల చెంతకు సినీచంద్రుడు!

## సీనియర్ నటుడు చంద్రమోహన్ కన్నుమూత ◆ రేపు హైదరాబాద్‌లో అంత్యక్రియలు

తెలుగు చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. సీనియర్ నటుడు చంద్రమోహన్ (82) శనివారం తుదిశ్వాస విడిచారు. దీంతో తెలుగు చిత్రసీమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తంచేశారు. చంద్రమోహన్‌కు భార్య జలంధర, ఇద్దరుకుమార్తెలున్నారు.



**సోమవారం అంత్యక్రియలు...**

హైదరాబాద్‌లోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన చంద్రమోహన్ పార్థివ దేహాన్ని ఫిల్మ్‌నగర్‌లోని ఆయన నివాసానికి తరలించారు. అమెరికాలో ఉన్న చిన్న కుమార్తె మధుర మీనాక్షి వచ్చాక సోమవారం మధ్యాహ్నం తర్వాత చంద్రమోహన్ అంత్యక్రియలు నిర్వహించ నున్నట్లు ఆయన మేనల్లుడు కృష్ణప్రసాద్ తెలిపారు. నాలుగేళ్ల నుంచి చంద్రమోహన్ హృద్రోగ సమస్యతో బాధపడుతున్నారు. చికిత్స తీసుకుంటుండగా కిడ్నీల పై కూడా ప్రభావం పడింది. శనివారం ఉదయం 8 గంటలకు అపోలో ఆస్పత్రికి తరలించాం. ఉదయం 8.45 గంటలకు చంద్రమోహన్ మృతి చెందారు అని కృష్ణప్రసాద్ తెలిపారు.

**హీరోయిన్ల లక్కీ హీరో**

హీరోగా, హాస్య నటుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా అనేక పాత్రల్లో చంద్రమోహన్ వెండితెరపై వెలిగారు. తెలుగులో ఒకప్పుడు గొప్ప హీరోయిన్లు గా వెలిగిన వారంతా తొలుత చంద్రమోహన్ సరసన నటించిన వారే. తొలి సినిమాలో ఆయన పక్కన హీరోయిన్‌గా నటిస్తే తిరుగు ఉండదనే భావన చాలా మంది హీరోయిన్లలో ఉండేది. అది నిజం కూడా. జయసుధ, జయప్రద, శ్రీదేవి మొదలు సుహాసిని వరకు అందరూ తొలినాళ్లలో ఆయన పక్కన నటించినవారే. చంద్రమోహన్ స్వగ్రామం కృష్ణాజిల్లా పమిడిముక్కల. 1942 మే 23న వీరభద్ర శాస్త్రి, శాంభవమ్మ దంపతులకు 7వ సంతానంగా జన్మించిన చంద్రమోహన్ పమిడిముక్కల మండలం మేదూరు హైస్కూల్లో ఎస్ఎస్సీ పూర్తి చేశారు. బాపట్లలో అగ్రికల్చర్ బీఎస్సీ పూర్తి చేసి వ్యవసాయ శాఖలో మూడేళ్లు ఉద్యోగం చేశారు. దివంగత దర్శకుడు కె.విశ్వనాథ్‌కు చంద్రమోహన్ సమీప బంధువు.

**రంగులరాట్నం చిత్రంతో సినీరంగ ప్రవేశం**

932 సినిమాల్లో నటించిన చంద్రమోహన్.. 1966లో రంగులరాట్నం చిత్రంతో సినీరంగ ప్రవేశం చేశారు. మొదటి సినిమానే గొప్ప పేరు తీసుకురావడంతో వెనుదిరిగి చూడాల్సిన అవసరం రాలేదు. ఎన్నో విలక్షణమైన పాత్రలతో తెలుగు ప్రజల మనసులో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆయన తొలి సినిమా రంగులరాట్నం కాగా.. ఇష్టమైన సినిమా బంగారు పిచ్చుక. హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా తెలుగు చిత్రసీమలో మొన్నటి తరం నుంచి ఇప్పటి జనరేషన్ దాకా అందరి హీరోల సినిమాల్లో నటించిన అరుదైన ఖ్యాతిని సంపాదించుకున్నారు.

**ఎన్నో గొప్ప సినిమాలు**

కెరీర్ తొలినాళ్ళలోనే బీఎన్ రెడ్డి, కే విశ్వనాథ్, డీ మధుసూదనరావు, ఎస్వీ రంగారావు లాంటి అభిరుచి కలిగిన దర్శకులతో పనిచేసే అదృష్టం దక్కడంతో చంద్రమోహన్‌కు చిరస్మరణీయ విజయాలు దక్కాయి. సూపర్ స్టార్ కృష్ణ, శోభన్ బాబుతో గాఢమైన స్నేహం కలిగిన ఈ అభినయ శిఖరం వాళ్ళతో కలిసి ఎన్నో సూపర్‌హిట్ సినిమాల్లో నటించారు. 80వ దశకంలో హాస్య నటుడిగా రాజేంద్ర ప్రసాద్‌తో కలిసి నటించిన ఎన్నో ఆణిముత్యాలు ఇప్పటికీ ఎవర్ గ్రీన్ క్లాసిక్స్ గా నిలిచిపోయాయి.

బంగారు పిచ్చుక, ఆత్మీయులు, జీవన తరంగాలు, తల్లిదండ్రులు, బొమ్మబొరుసా, గంగ-మంగ, అల్లూరి సీతారామరాజు, సీతామా లక్ష్మి, శంకరాభరణం, తాయారమ్మ బంగారయ్య, ఇంటింటి రామాయణం, కోరికలే గుర్రాలైతే, మంగళ తోరణాలు, కొత్తనీరు, సంతోషిమాత వ్రతం, మూడు ముళ్లు, రాధాకల్యాణం, పక్కింటి అమ్మాయి, కలికాలం, చంటబ్బాయ్, శ్రీ షిరిడీ సాయిబాబా మహాత్యం, వివాహ భోజనంబు, త్రినేత్రుడు, యోగి వేమన, ఆదిత్య 369, అల్లుడు గారు, పెద్దరికం, గులాబీ, రాముడొచ్చాడు, నిన్నే పెళ్లాడతా, ప్రేమించుకుందాం రా, చంద్రలేఖ, 7జీ బృందావన్ కాలనీ, ఢీ, కింగ్, లౌక్యం లాంటి సినిమాల్లో నటించారు. తన కెరీర్‌లో ఆయన రెండు ఫిలింఫేర్, ఆరు నంది అవార్డులు అందుకున్నారు. పదహారేళ్ల వయసు, సిరి సిరి మువ్వ సినిమాల్లో ఆయన నటనకుగాను ఉత్తమ నటుడిగా ఫిలింఫేర్ అవార్డులు దక్కాయి. పదహారేళ్ల వయసు, సిరి సిరి మువ్వ సినిమాల్లో ఆయన నటనకు ఉత్తమ నటుడిగా ఫిలింఫేర్ అవార్డులు దక్కాయి. 2005లో అతనొక్కడే సినిమాకు ఉత్తమ సహాయ నటుడిగా నంది అవార్డు అందుకున్నారు. 1987లో చందమామ రావే సినిమాకు ఉత్తమ హాస్యనటుడిగా నంది అవార్డు అందుకున్నారు.

2017 లో గోపీచంద్ హీరోగా వచ్చిన ఆక్సిజన్ సినిమాలో నటించిన తరువాత అనారోగ్యం దృష్ట్యా నటనకు విరామం ఇచ్చినప్పటికీ తంచూ ఇంటర్వ్యూలు ఇస్తూ పాత కబుర్లు పంచుకున్న చంద్రమోహన్ ఇలా కన్ను మూయడం యావత్ పరిశ్రమకే కాదు ప్రేక్షక లోకానికీ తీరని లోటు. నటించే నిఘంటువుగా ఇప్పటి తరం వాళ్ళు ఆయన వృత్తి జీవితం నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలు ఎన్నో ఉన్నాయి.

అలుపెరుగని నట ప్రయాణానికి స్వస్తి చెబుతూ శాశ్వత సెలవు తీసుకున్న చంద్రమోహన్ జ్ఞాపకాలతో ఆయన సహచరులే కాదు ఇప్పటి హీరోలు కూడా తీరని లోటుని ఆవేదన రూపంలో పంచుకుంటున్నారు. ముఖ్యంగా ఆయన చేసిన కొన్ని పాత్రలు టాలీవుడ్ లో తండ్రి, అన్న, బావ, తదితర క్యారెక్టర్ పాత్రలకు కొత్త రూపు ఇచ్చాయి. వెంకటేష్ 'నువ్వు నాకు నచ్చావ్'లో కొడుకుని గారాబంతో చెడగొట్టిన వాడిగా నవ్వులు పంచుతూనే స్నేహితుడు ప్రకాష్ రాజ్ కుటుంబంతో ఉన్న భావోద్వేగాన్ని గొప్పగా పండించారు.

దర్శకుడిగా త్రివిక్రమ్ తొలి సినిమా 'నువ్వే నువ్వే'లో హాస్యం పాలు గురించి మళ్ళీ చెప్ప నక్కర్లేదు. రవితేజ కృష్ణ సినిమాలో చేసిన పాత్ర, తరుణ్ నువ్వు లేక నేను నేను. మహేష్ బాబు ఒక్కడులో భూమిక తండ్రిగా, ప్రేమించుకుందాం రాలో వెంకటేష్ బావగా ఒకటా రెండా చెప్పుకుంటూ పోతే లెక్కలేనన్ని కనిపిస్తాయి. ఇంకా మంచి ఉదాహరణ కావాలంటే '7జి బృందావన్ కాలనీ'లో రవికృష్ణ తండ్రిగా ఒకపక్క కోపం ఇంకో పక్క అంతులేని బాధ రెండూ వ్యక్త పరిచిన వైనం వర్ణించలేనిది. తమిళ వెర్షన్‌లో వేరే నటుడితో ఇదే పాత్ర చేయిస్తే తేలిపోయింది. దీన్ని బట్టే చంద్రమోహన్ తనకిచ్చే పాత్రలకు ఎలా జీవం పోసేవారో అర్ధమవుతుంది.

2000 సంవత్సరం తర్వాత చంద్రమోహన్ ఈ తరహా క్యారెక్టర్లకు కేరాఫ్ అడ్రెస్‌గా మారిపోయారు. నాగార్జున 'మన్మథుడు'లో కనిపించే కాసేపు సీరియస్ గానే ఉన్నా ఉనికిని చాటుకోవడం ఆయనకే చెల్లింది. డీజేలో వంటవాడిగా పండించిన ఎమోషన్ గురించి అల్లు అర్జున్ ఓ ఇంటర్వ్యూలో ప్రత్యేకంగా చెప్పాడు. వసంతంలో సోఫాలో కూర్చుని నవ్వుతూనే చనిపోయే సీన్ ని ఇప్పటికీ మీమ్స్ గా వాడుతూనే ఉంటారు. ఇంకా వెనక్కు వెళ్లి బ్లాక్ అండ్ వైట్ సినిమాలు, కలర్ క్లాసిక్స్ గురించి చెప్పుకుంటూ పోతే అదో పుస్తకమే అవుతుంది. టాలీవుడ్ ఫాదర్ గా 5జి జనరేషన్ చంద్రమోహన్ అనే పేరు ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

**స్వగ్రామంలో విషాదఛాయలు**

సినీ నటుడు చంద్రమోహన్ మరణంతో స్వగ్రామం పమిడిముక్కలలో విషాద ఛాయలు అలముకున్నాయి. చంద్రమోహన్ మరణ వార్త తెలిసిన వెంటనే సోదరుడు, ఇతర కుటుంబ సభ్యులు పమిడిముక్కల నుంచి హైదరాబాద్ బయలుదేరారు. చంద్రమోహన్ మృతి తమను కలిచివేసిందని సోదరుడు మల్లంపల్లి దుర్గాప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంక్రాంతికి స్వగ్రామం వచ్చి బంధువులు, గ్రామస్తులతో చంద్రమోహన్ ఆప్యాయంగా గడిపేవారని ఆయన గుర్తుచేశారు. చదువుకున్న పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. చంద్రమోహన్ మరణం తమను షాక్‌కు గురిచేసిందని పమిడిముక్కల గ్రామస్తులు అన్నారు.

## చంద్రమోహన్ మృతి చలనచిత్ర పరిశ్రమకు తీరని లోటు: లోకేశ్

**విభిన్న పాత్రలు అలవోకగా పోషించి, మెప్పించారని ప్రశంస**

**చంద్రమోహన్ కుటుంబసభ్యులకు సంతాపం**



అమరావతి: ప్రముఖ సినీ నటుడు చంద్రమోహన్ మృతిపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సంతాపం తెలి యజేశారు. ఆయన మరణం చలనచిత్ర పరిశ్రమకు తీరని లోటని వ్యాఖ్యానించారు. హీరోగా, కమెడియన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా విభిన్న పాత్రలు అలవోకగా పోషించిన నటుడు చంద్రమోహన్ అని ప్రశంసించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరా లని ఆశిస్తున్నట్టు తెలిపారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## సినీరంగంపై చంద్రమోహన్ చెరగని ముద్ర: అచ్చెన్నాయుడు



అమరావతి: ప్రముఖ సినీనటుడు చంద్రమోహన్ మృతిపట్ల తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు తీవ్ర దిగ్భ్రాం తి వ్యక్తం చేశారు. సినీరంగంలో తనదైన ముద్రవేసిన ఆయన 932 చిత్రాల్లో నటించారు. కృష్ణా జిల్లా పమిడిముక్కలలో జన్మించిన చంద్రమోహన్ స్వయంకృషితో అంచెలంచెలుగా ఎదిగారన్నారు.

సినీరంగంలో తన నటనతో తెలుగువారిని అలరించారన్నారు. తొలి సినిమాకే నంది అవార్డు అందుకున్నారు. ఆయన మృతి తెలుగుచిత్ర పరిశ్రమకు తీరనిలోటని అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## సినీనటుడు చంద్రమోహన్ మృతి బాధాకరం

**- నందమూరి బాలకృష్ణ**



సినీనటుడు చంద్రమోహన్ మృతి పట్ల టీడీపీ ఎమ్మెల్యే, సినీ హీరో నందమూరి బాలకృష్ణ సంతాపాన్ని వ్యక్తం చేశారు. పౌరా నిక చిత్రాలు, కుటుంబ కథా చిత్రాలు, తన హాస్యానటనతో తెలుగు ప్రేక్షకులను చంద్రమోహన్ ఆకట్టుకున్నారని గుర్తు చేసు కున్నారు. చంద్రమోహన్‌తో పాటు పలు చిత్రాల్లో నటించానని, ఆయన మృతి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు లోటు అన్నారు. చంద్రమోహన్ ఆత్మకు శాంతికలగాలని భగవంతున్ని ప్రార్థించా రు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని బాలకృష్ణ తెలిపారు.

## తెలుగు సినిమాకు తీరని లోటు: ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: సీనియర్ నటుడు చంద్రమోహన్ మృతికి ప్రధాని నరేంద్రమోదీ సంతాపం తెలియజేశారు. ఈ మేరకు ప్రధాని సోషల్ మీడియాలో ఒక ప్రకటన చేశారు. చంద్రమోహన్ మరణవార్త తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆ ప్రకటనలో వెల్లడించారు. చంద్రమోహన్ నటనా వైభవం కొన్ని తరాలపాటు సినీ ప్రేక్షకులను గుర్తుంటుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆయన మరణం సినీ లోకాన్ని శూన్యంలోకి నెట్టేసిందని, చంద్రమోహన్ లేని లోటును పూడ్చటం చాలా కష్టమన్నారు. చంద్రమోహన్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చివరగా 'ఓం శాంతి' అంటూ తన సందేశాన్ని ముగించారు.

## అన్ని తరాలవారికీ చేరువైన నటుడు: పవన్



హైదరాబాద్: ప్రముఖ నటుడు చంద్రమోహన్ కన్నుమూశారని తెలిసి ఆవేదన చెందినట్లు జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. చంద్రమోహన్ ఆత్మకు శాంతిని ప్రసాదించమని ఆ పరమేశ్వరుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. చంద్రమోహన్ తమ కుటుంబ స్నేహితుడని చెప్పారు. తన అన్నయ్య చిరంజీవితో కలిసి చంటబ్బాయ్, ఇంటిగుట్టు లాంటి సినిమాల్లో నటించారని గుర్తుచేశారు. తన తొలి సినిమా అక్కడ అమ్మాయి, ఇక్కడ అబ్బాయి తో పాటు 'తమ్ముడు' సినిమాలో కలిసి నటించినట్లు తెలిపారు. తెరపై చంద్రమోహన్ ను చూడగానే ఎంతగానో పరిచయం ఉన్న వ్యక్తిగా, దగ్గరి బంధువును చూసినట్లుగా అనిపిస్తుందని పవన్ కల్యాణ్ చెప్పారు. హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఆయన తనదైన నటనను చూపించారని తెలిపారు. ఎన్నో పాత్రలలో ఆయన ఒదిగిపోయారని, 900 లకు పైగా చిత్రాల్లో నటించి తెలుగు ప్రేక్షకులలో అన్ని తరాలవారికీ చేరువయ్యారన్నారు. చంద్రమోహన్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పవన్ పేర్కొన్నారు.

# ఎగతాళిగా రైతు సంక్షేమం

వ్యవసాయం దండుగ అనే గత పరిస్థితులను సమూలంగా మార్చి వ్యవసాయాన్ని పండుగ చేస్తూ రైతన్నలకు అడుగడుగునా వెన్ను దన్నుగా నిలుస్తున్నామని, 53నెలల్లో జగనన్న ప్రభుత్వం రూ.1,75,007 కోట్లు రైతన్నలకు సాయం అందించిందని వైఎస్ఆర్ రైతు భరోసా-పిఎం కిసాన్ సాయాన్ని పుట్టపర్తిలో ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి బటన్ నొక్కి విడుదల చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని దిన పత్రికలలో ఇచ్చిన ప్రకటన నిజానికి రైతు బిడ్డల అసహాయతను ఎద్దేవా చేస్తున్నట్లుంది. ప్రభుత్వ ప్రకటన అంటే దానికి గణాంక ఆధారాలు ఉండాలి. కానీ బాధ్యత లేకుండా ప్రజలను తప్పు దారి పట్టించే విధంగా అర్ధ సత్యాలతో ప్రకటనలు ఇస్తూ ప్రజాధనాన్ని దారుణంగా దుర్వినియోగం చేస్తోంది ప్రభుత్వం. నిజానికి రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఇప్పుడు మెరుగయ్యిందా? వ్యవసాయం దండుగ అనే పరిస్థితి నుండి పండుగగా మారిందా?

రైతన్నలు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం, ఇతర పంటలను కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బుతో కొనుగోలు చేసి దానిని తాను రైతులకు చేసిన ఆర్థిక సాయం క్రింద చూపడానికి కనీసం సంకోచించని పాలకులను ఏమనాలో అర్థంకావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులను కొని చెల్లించిన కేంద్ర ప్రభుత్వ నిధులు రూ.67,566 కోట్లు రైతులకు సాయంగా ప్రభుత్వం పేర్కొన్నదంటే నవ్వాలో ఏడవాలో కూడా తెలియని పరిస్థితి. రాష్ట్రంలో మొత్తం 79 లక్షల 50వేల 844 రైతు ఖాతాలు ఉండగా, ఎన్నికల ముందు 64.06 లక్షల మందికి రైతులకు, 16 లక్షల మంది కౌలు రైతులకు రైతు భరోసా వర్తింపచేస్తానని హామీ ఇచ్చిన వైఎస్ జగన్ సగటున 52 లక్షల మంది రైతులకు, 1,58,123 మంది కౌలు రైతులకు రైతు భరోసా వర్తింప చేశారు. కాని 20-21లో కౌలు రైతులను 1,40,000 లకు కుదించడం (ఆర్‌టిఐ సమాచారం) ఏవిధమైన నిబద్ధతో ఆయనే సెలవీయాలి. ఎన్నికల సమయంలో కౌలు రైతులందరిని ఆదుకుంటానని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి అధికారం చేపట్టాక కౌలు రైతులలో కులాలు ఎంచి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, ఆర్వోఎఫ్ఆర్ రైతులకే భరోసా పరిమితం చేసి, వారిలో కూడా కౌలు కార్డులు లేవంటూ 80 శాతం మందికి మొండిచేయి చూపిస్తున్నారు. ఇక "రైతు భరోసా-పియం కిసాన్ పథకం" క్రింద బటన్ నొక్కి 53 నెలల్లో 53లక్షల 53వేల మంది రైతన్నలకు బదిలీ చేసామంటున్న మొత్తం రూ.33,210/- కోట్లలో షుమారు రూ.18 వేల కోట్లు మాత్రమే (అందులో దాదాపు రూ.5 వేల కోట్లు ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నుంచి ఖర్చు) రాష్ట్ర నిధులు. కనీస విశ్వసనీయత, విలువలు లేకుండా కేంద్రం నేరుగా రైతు ఖాతాలలో జమ చేసిన రూ.15 వేల కోట్లు (42%) పీఎం కిసాన్ నిధులను కూడా వెరపు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం తన ఖాతాలో వేసుకుంది. గత చంద్రబాబు హయాంలో రైతు రుణ ఉపశమనం క్రింద రూ.15,700 కోట్లు, చివరి ఏడాదిలో అన్నదాతా సుఖీభవ పథకం ద్వారా ఇచ్చిన రూ.5వేల కోట్లతో కలిపి మొత్తం రూ.21 వేల కోట్లు ప్రభుత్వం రైతులకు సాయం అందించింది. కానీ 2019లో జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు ఇవ్వవలసిన 4-5 విడతల ఋణమాఫీ పథకాన్ని రద్దు చేసి రైతాంగానికి తీరని ద్రోహం చేశారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో పంట నష్టపోయిన రైతులకు హెక్టారుకు రూ.20 వేల ఇన్ పుట్ సబ్సిడీ చెల్లించగా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రూ.30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేసిన జగన్ రెడ్డి, తన ప్రభుత్వంలో దానిని రూ.15 వేలకు తగ్గించారు. మొత్తం పంటల కొనుగోలు, పిఎం కిసాన్ సంబంధించిన రూ.82,566 కోట్లలో రాష్ట్ర ప్రభుత్వానికి ఏవిధమైన సంబంధం లేదనేది సుస్పష్టం.


లింగమనేని శివరామ ప్రసాద్

తన హయాంలో వ్యవసాయం పండుగగా మారిందని చెప్పుకుంటున్న జగన్మోహన రెడ్డి మరి తన పాలనలో ప్రస్తుత ఖరీఫ్‌లో 85.97 లక్షల ఎకరాల్లో పంట వేయాల్సి ఉంటే 60.22 లక్షల ఎకరాలకు మాత్రమే పరిమితం కావడానికి కారణం చెప్పగలరా? 25.75 లక్షల ఎకరాల్లో (30 శాతం మేర) పంట వేయకపోవడానికి కారణం ఏమిటి? పంటసాగు ఇంత భారీ స్థాయిలో తగ్గడం వలన పంట ఉత్పత్తి,రైతు ఆదాయం తగ్గడమే కాక, రైతు కూలీలకు కోట్ల పని దినాలు తగ్గిపోతాయి. ఆంధ్రప్రదేశ్ లో సాగుభూమి 2 కోట్ల 10 వేల ఎకరాలుంటే తెలంగాణలో కోటీ 49 లక్షల 39 వేల ఎకరాలు మాత్రమే. కానీ 2019-20 లో 1.78 కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తి చేసిన తెలంగాణా రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి ఇప్పుడు 2.71 కోట్ల టన్నులకు పెరిగితే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాగు విస్తీర్ణం తగ్గుతున్న పరిస్థితికి కారణం ఏమిటనేది అంచనా వేయకుండా ప్రభుత్వం స్వోత్కర్ష చేసుకుంటే ప్రయోజనం శూన్యం. ఇక ఏపీలో రైతు భరోసా కేంద్రాల పనితీరు గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. గతేడాది తెలంగాణలో 1.31 కోట్ల టన్నుల ధాన్యం సేకరించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉత్పత్తి అయిన 1.29కోట్ల టన్నులలో 49.54లక్షల టన్నుల (39%)ధాన్యం మాత్రమే సేకరించింది. మిగిలిన 79.46 లక్షల టన్నుల ధాన్యాన్ని రైతులు అయినకాడికి మిల్లర్లకు అమ్ముకోవాల్సిన పరిస్థితి. ధాన్యం ఉత్పత్తి, సేకరణలో నాలుగేళ్ల క్రితం వరకు ముందంజలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు వెనుకబడి పోవడానికి ప్రస్తుత ప్రభుత్వ విధానాలే కారణం. కేంద్ర ప్రభుత్వ ధరల నిర్ణాయక కమిటీ (సి ఏ సి పి) ఆంధ్రప్రదేశ్ లో రైతులు ఒక మెట్రిక్ టన్నుపై ఎం ఎస్ పి రూ. 2,183 కన్నా రూ. 230 తక్కువకు అమ్ముకున్నారని తెలిపింది. ఖరీఫ్, రబీలో కలపి మద్దతు ధర లేక బస్తాకు రూ.230 తక్కువకు అమ్ముకున్న రైతుకు ఎకరాకు రూ.16 వేలు నష్టం వాటిల్లుతోంది. రెండు ఎకరాలున్న సన్న చిన్నకారు రైతుకు ఏడాదికి రూ.32 వేలు, జగన్ హయాం ఐదేళ్ళలో రూ.1,60,000/- నష్టం. ప్రభుత్వ ప్రకటనలోనే పేర్కొన్న విధంగా రైతు భరోసా - పీఎం కిసాన్ ద్వారా రూ.65.500 లబ్ది జరిగినా,అది పోను రెండెకరాలున్న సన్నకారు రైతుకు జగన్ ప్రభుత్వంలో వాటిల్లిన నష్టం రూ.94.500. ఆంధ్రప్రదేశ్ లో 93.2 శాతం రైతు కుటుంబాలు అప్పుల్లో కూరుకు పోయాయని, ఒక్కో కుటుంబంపై సరాసరి రూ.2,45,554 అప్పు ఉందని జాతీయ గణాంకాలు వెల్లడించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. రాష్ట్రంలో సాగు విస్తీర్ణం ఎందుకు తగ్గిందో, కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలో రెండవ స్థానం, రైతు ఆత్మహత్యల్లో మూడవ స్థానంలో ఎందుకున్నాం అనే ఆత్మవిమర్శ పాలకులు చేసుకుంటున్నారా? విత్తు నుండి విక్రయం వరకు ఏపిలో రైతన్నలు నష్టపోతున్నారు.

ఇక ప్రభుత్వం చెబుతున్నట్లు 9గం.లు విద్యుత్ సరఫరా ఉంటే రైతులు సబ్ స్టేషన్లను ఎందుకు ముట్టడిస్తున్నారు? అప్పులతో సతమత మౌతున్న రైతుల వెన్ను విరిచేలా, కేంద్రం ఇచ్చే అప్పుల్లో రెండు శాతం అదనం కోసం, వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు బిగించి ఉచిత విద్యుత్తును ఎత్తి వేసేందుకు జిఓ నెం.22 తెచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్. పంటలకు గిట్టుబాటు ధర, ఇన్ పుట్ సబ్సిడీ, పంటల బీమా, వ్యవసాయ యాంత్రీకరణ, సున్నా వడ్డీ రుణాలు, డ్రిప్ ఇరిగేషన్ వంటి పథకాల అమలులో చిత్తశుద్ధి లేకపోవడం, ఈ - క్రాప్ నమోదులో నిర్లక్ష్యం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతులు దాదాపు రూ.31 వేల కోట్లు, అంటే ఒక్కొక్క రైతు రూ. 2.53 లక్షలు నష్టపోయారు. గత టీడీపీ ప్రభుత్వం చంద్రబాబు గారి నేతృత్వంలో దాదాపు రూ.72 వేల కోట్ల ఖర్చుతో 23 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి 4.34 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు, 27.67 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరిగితే, ప్రస్తుతం జగన్మోహన రెడ్డి నేతృత్వంలో రివర్స్ టెండరింగ్ వల్ల ఆంధ్రుల జీవనాడి పోలవరం పడకేసింది, ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్ట్ కూడా పూర్తి కాలేదు. ముందు చూపుతో తెలుగుదేశం హయాంలో నిర్మించిన పట్టిసీమ ప్రాజెక్ట్ ప్రస్తుత వర్షాభావ పరిస్థితిలో కృష్ణా డెల్టాకు వరంగా మారింది. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వ ఉదాసీన వైఖరి రైతాంగానికి శాపంలా పరిణమించి రైతులు, ఆక్వా రైతులు క్రాప్ హాలిడే దిశగా పయనిస్తున్నారు.

సాగు వ్యయం ఏడాదికేడాది పెరిగి పోవడం, ప్రభుత్వ విధానాల వల్ల గిట్టుబాటు ధర లభించక పోవడంతో అంచనాలకు మించి పంట దిగుబడులు వచ్చినప్పటికీ నికరంగా రైతుకు నష్టాలే మిగులుతున్నాయి. ఇప్పటికైనా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇచ్చి, రైతు సంక్షేమం కోసం ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానం ప్రకారం ధరల స్థిరీకరణ నిధి కోసం రూ.3000 కోట్లు, ప్రకృతి విపత్తుల సహాయ నిధి కోసం రూ.4000 కోట్లు కేటాయించాలి, గత చంద్రన్న ప్రభుత్వం అమలు చేసిన వ్యవసాయ యాంత్రీకరణ, డ్రిప్ ఇరిగేషన్, సూక్ష్మ పోషకాలు, మైక్రో న్యూట్రియంట్స్ ఎరువుల పంపిణీ వంటి పథకాలను కొనసాగించాలి. రాష్ట్రంలో రబీలో కూడా వర్షాభావ పరిస్థితి వల్ల కరువు పరిస్థితి దాపురించి రాష్ట్రంలోని 685 మండలాలకు గాను 487 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాల్సిన దుస్థితిలో వ్యవసాయం పండుగగా మారిందంటూ మోసపూరిత ప్రకటనలతో ప్రజలను మభ్య పెట్టడం దారుణం. ఇకనైనా జగన్ రెడ్డి అసత్యాల గోబెల్స్ ప్రచారం మాని నిజమైన రైతు భరోసా కోసం కృషి చేయాలి.

## వైసీపీ పాలనకు త్వరలో ముగింపు పలుకుదాం

**- రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ**



గోకవరం (చైతన్యరథం): గోకవరం మండలం అచ్చుతాపురం గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ -ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జగ్గంపేట మాజీ శాసనసభలు జ్యోతుల ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఒక్కరికి తెలుగుదేశం ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో ప్రజలకు వివరించి భవిష్యత్తు గ్యారెంటీ ఇది బాబు గ్యారెంటీ హామీ పత్రాన్ని ప్రజలకు అందించి తదుపరి గ్రామ ప్రజలతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ వైసీపీ పాలనలో దోపిడీ, దౌర్జన్యాలు పెట్రేగిపోయాయని, ప్రజాస్వామ్యాన్ని వైసిపి కాల రాసిందని ముఖ్యంగా సామాన్యుడు జీవన విధానం నరకంగా మారిందని ఇటువంటి రాక్షస పాలన నుండి రాష్ట్రాన్ని విముక్తి చేయాలని ప్రజలకు జ్యోతుల నెహ్రూ ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో..జగ్గంపేట మండల కన్వీనర్ మారిశెట్టి భద్రం,క్లస్టర్ ఇంచార్జ్ ఉంగరాల రాము, మాజీ జడ్పిటిసి పాలూరి బోసిబాబు,సాలపు నలమహారాజు,బత్తుల సత్తిబాబు,రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు ఈది అశోక్, ఎస్సీ సెల్ సెక్రటరీ గునిపే భరత్,టౌన్ కన్వీనర్ పోసిన ప్రసాద్, నియోజవర్గ యువత కార్యదర్శి మండిగ గంగాధర్,నియోజకవర్గంయువత అధికార ప్రతినిధి గళ్ళ రాము,నున్నం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీకి జగన్ ఎందుకు కావాలో ఒక్క కారణం చెప్పండి

**మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ మండిపాటు**



గుంటూరు (చైతన్యరథం): అధికారం ఉంటే రాష్ట్రాన్ని ఎలా దోచేయవచ్చొ జగన్ నిరూపించారని మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ విమర్శలు గుప్పించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. 16 నెలల పాటు జైల్లో ఉండి ఎలా దోచుకోవచ్చో రీసెర్చి చేశారన్నారు. ఏపీని జగన్ సర్వనాశనం చేశారని మండిపడ్డారు. ఏపీకి జగన్ ఎందుకు అవసరం లేదో వంద కారణాలు చెబుతామని.. వంద కారణాలతో పుస్తకం వేస్తామని తెలిపారు. పోలవరం కట్టలేదని, రాజధాని లేకుండా చేశారని విరుచుకుపడ్డారు. ఒకసారి అవకాశం ఇస్తే ఏపీని తెలంగాణకు తాకట్టు పెట్టారని ఆరోపించారు. మరోసారి అవకాశం ఇస్తే బ్రిటీష్ వాడికి అమ్మేస్తారని ఆయన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసినందుకా జగన్కు మళ్లీ సీఎం కావాలంటున్నా రని ప్రశ్నించారు. 2019 నాటికి పోలవరం నిర్మాణం 75 శాతం పూర్తిచేసి చంద్రబాబు ఇచ్చారని.. మిగిలిన 25 శాతం పోలవరం పూర్తిచేయకుండా పూర్తిగా నాశనం చేశారని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు తాకట్టుపెట్టినందుకు జగన్ మళ్లీ సీఎం కావాలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నవరత్నాల పేరుతో ఇస్తున్న సొమ్మును నాన్న బుడ్డి పేరుతో కొట్టేస్తున్నందుకు మళ్లీ ముఖ్యమంత్రి కావాలా అని ప్రశ్నించారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది పేర్కొన్న ఫోన్‌నెంబర్‌కు వాట్స్‌యాప్, లేదా ఈ-మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఫోన్ నెంబర్ +91 9618727040, ఈ మెయిల్ ఐడి crnews.tdp@gmail.com

# 'సుప్రీం' ఆదేశాలతో అయినా జగన్ కేసుల్లో కదలిక వచ్చేనా?

హత్యలు, అత్యాచారాలు, దొమ్మీలు,ఆర్ధికనేరాలు, మనీ లాండ్రరింగ్ వంటి హేయనేరాలకు సంబంధించి తీవ్ర అభియోగాలు ఎదుర్కొంటున్నవారిపై రోజువారీ విచారణ చేపట్టి ఏడాది లోగా కేసుల్ని ఒక కొలిక్కి తేవాలన్న 'సుప్రీం' ఆదేశాలు కొన్నేళ్లుగా నీరోడుతు న్నాయి. భ్రష్ట రాజకీయాల్ని పరిమార్చాలంటూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని విచారిస్తూ సర్వోన్నత న్యాయస్థానం ఎప్పటి కప్పుడు ఆదేశాలు ఇస్తూనే వుంది. కొన్నేళ్లుగా సుప్రీం' ఆదేశాలను నీరుగార్చే దుస్తంత్రం యథేచ్ఛగా సాగిపోయింది. నేరగ్రస్త రాజకీయాలను ప్రక్షాళించాల్సిన ఆవశ్యకతను కొన్నేళ్లుగా గుర్తు చేస్తున్న సుప్రీం కోర్టు తాజాగా కీలక తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు అయినా ఆచరణలో అమలు కావాలని, ప్రజాస్వామ్య వాదులందరూ బలంగా కోరుకొంటున్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు నిందితులైన కేసుల్లో విచారణలను వేగవంతం చేసేందుకు హైకోర్టులో ప్రత్యేక ధర్మాసనాలు ఏర్పాటుకు సుప్రీంకోర్టు ఆదేశించింది. సర్వోన్నత న్యాయస్థానం నిర్దేశం ప్రకారం సంబంధిత కేసుల్లో మరణ,యావజ్జీవ శిక్షలు పడే అవకాశం వున్న వాటికి ట్రయల్ కోర్టులు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి విచారించాలని, ఐదేళ్ల అంతకు మించి శిక్షార్హమైన వాటిని ద్వితీయ ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాలని, కేసుల వివరాల్ని పద్ధతిగా బహిరంగ పరిచే విధంగా వెబ్‌సైట్‌లో పెట్టాలని సర్వో న్నత న్యాయవ్యవస్థ తీర్పు ఇచ్చింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులు స్వాగదించ దగినవే. కానీ విచారణల ముగింపునకు సహేతుక గడువు విధించి ఉంటే సుప్రీంకోర్టు ఆదేశాలు మరింత వేగంగా కార్యరూపం దాల్చేవి. ప్రజా ప్రయోజనాలు ఇమిడి వున్న ప్రజాప్రతినిధులకు సంభందించిన కేసుల్లో అనవసరమైన వాయిదాలు వేయవద్దని కింది స్థాయి కోర్టులకు మూడేళ్ళక్రితమే సుప్రీం కోర్టు దిశా, నిర్ధేశం చేసింది. ఆవేశకావేశాల కారణంగా ఒక హత్య జరగ వచ్చు. కానీ ఆర్థికనేరాలు అలాంటివి కావు. వ్యక్తిగత లాభం కోసం ఉద్దేశ పూర్వకంగా పక్కా ప్రణాళికతో చేసేవి. కావునా ఆర్థిక నేరగాళ్ళను కఠినంగా శిక్షించక పోతే మొత్తం సమాజమే అన్యాయమైపోతుందని గతంలోనే సాక్షాత్తు సుప్రీం కోర్టే స్పష్టం చేసింది. లోతైన కుట్రలతో కూడిన ఆర్థిక నేరాలు, దేశార్థిక రంగానికి చాలా ప్రమాదకరమైనవి అని, వాటిని తీవ్రంగా పరిగణించాలని జగన్ రెడ్డి అవినీతి కేసులలోనే సుప్రీం కోర్టు పదేళ్ల క్రితమే వ్యాఖ్యానించింది. చట్టసభలను రక్షించడానికి న్యాయ వ్యవస్థ ప్రగతిశీల తీర్పు ఇవ్వడం అభినందనీయం.తొంభై కోట్లకు పైగా ఓటర్ల సంఖ్యతో రాశిపరంగా చూస్తే సమస్త భూమండలంలో సాటి, పోటీ కానరాని భారత ప్రజాస్వామ్య వ్యవస్థ– కానీ వాసిరీత్యా చూస్తే మేడిపండును తలపించడం సిగ్గుచేటు. తీవ్ర నేరాభియోగాలు ఎదుర్కొంటున్న వాళ్లూ దర్జాగా చట్టసభల్లో అడుగిడి శాసన నిర్మాతలుగా వెలిగిపోవడం జనతంత్ర స్ఫూర్తికే నగుబాటు కాదా? చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారని కేసుల మీద కేసులు అక్రమ కేసులు పెడుతూ ఇబ్బంది పెడుతున్న జగన్ రెడ్డి. నిజంగా తానూ పవిత్రుడు అయితే తనపై వున్న కేసులను త్వరగా విచారించాలని సుప్రీం కోర్టుకు ఎందుకు లేఖ రాయడంలేదు? జగన్ తానూ నిజాయితీ పరుడయితే తప్పు చెయ్యక పోతే సాకులు చెప్పి3070 సార్లు కోర్టు వాయిదాలకు వెళ్ల కుండా ఎందుకు తపించుకొన్నారు?సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో వున్న అక్రమాస్తుల కేసుల్లో ప్రధాన నిందితుడు జగన్ రెడ్డి పిటీషన్లు పై పిటీషన్లు వేసి కావాలనే విచారణను ముందుకు సాగకుండా అడ్డుకొన్నారు జగన్‌రెడ్డి. విచారణ పూర్తీ అయి అభియోగాలు వాస్తవమని రుజువైయితే జగన్ రెడ్డికి యావజ్జీవ కారాగార శిక్ష పడే అభియోగాలు నెత్తిన మోస్తున్ననిందితుడు అధికారం పీఠంపై కూర్చుని రాజ్యం ఏలడం నేర న్యాయ వ్యవస్థకే సిగ్గుచేటు.

నేరగ్రస్త రాజకీయాలకు చరమగీతం పాడాలన్న 'సుప్రీం' తీర్పుల స్ఫూర్తికీ తూట్లుపొడుస్తున్నారు. ఎలాగైనా గెలుపొందాలన్న ఏకైక లక్ష్యంతో నేరచరితులకు వీరగంధాలు అద్దుతున్నరాజకీయ పక్షాల నిర్వాకాలు, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పరువు ప్రతిష్ఠల్ని కుళ్లబొడుస్తున్నాయి. హత్యలు, అత్యాచారాలు వంటి హేయమైన నేరాలతో,అంతులేని అవినీతి, మనీలాండరింగ్ వంటి వాటికి పాల్పడి కుడా పార్లమెంటు సభ్యులుగా శాసన సభ్యులుగా, ముఖ్యమంత్రులుగా శాసన నిర్మాతలై వెలిగిపోతున్న తీరు చూసి ప్రజాస్వామ్యం ఘోషిస్తుంది. నేరగాళ్లే రాజకీయపార్టీలు స్థాపించి శాసన నిర్మాతలై చక్రం తిప్పుతున్నారు. ప్రజాధనం దోపిడి చేసి పచ్చనోట్లతో ప్రజాస్వామ్య విలువలకు తలకొరివి పెడుతున్నవారిని ఎన్నికల్లో పోటీకి దూరంగా వుంచకుండా దేశ, ప్రజల జీవితాలు బాగుపడవు. ప్రజాధనాన్ని ఆబగా భోంచేయ్యడం రాజకీయ నేతాగణం విశిష్టాధికార పరిదిలోని అంశం అయినట్లు దర్యాప్తు సంస్థలు కూడా తేలిగ్గా తీసుకోవడం, ఆయా కేసులు దశాబ్దాల బాటు తెమలక పోవడం ఇండియా విలక్షతగా మారింది.ఎన్నిదారుణాలకు పాల్పడినా తిమ్మిని, బమ్మిని చేసి దర్జాగా తిరగ గలిగే వెసులు బాటుఇప్పటి వరకు ఇండియాలో తప్ప ప్రపంచంలో మరెక్కడా లేదు. పచ్చి దోపిడీతో దేశాన్ని.రాష్ట్రాలను దివాలాతీయించిన వారు పల్లకీలు ఎక్కి ఊరేగే దుస్తితి దాపురించింది. నేరగాళ్లను ఎన్నికల్లో పోటీ చెయ్య కుండా అడ్డుకోవడానికి సుప్రీంకోర్టు తాజా ఆదేశాల అంకుశం సరిపోతుందా లేదా అన్న సందేహం కూడా కలుగుతుంది. కొందరి కేసులు పరిష్కారానికి రెండు దశాబ్దాలు నిరీక్షించాల్సి వస్తుందని,నేరాలు ఎదోర్కొనే వ్యక్తులు ఈ లోగా నాలుగుసార్లు ప్రజా పతినిదులుగా వెలిగిపోయే అవకాశం వుంటుందని మాజీ సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టీస్ రంజన్ గోగోయి గతంలోనే ఆవేదన చెందారు. దేశాభివృద్ధి మాట ఎలా వున్నా రాజకీయాల్లో నేరగాళ్ల వృద్ధి రేటు మాత్రం అబ్బుర పరుస్తుంది,

నీచ నేరాలకు పాల్పడి ప్రజాప్రతినిధులుగా వెలిగిపోయే సౌలభ్యం మనదేశం లోనే వుంది.వేల కోట్ల ప్రజాధనం దోపిడీ చేసినా ఇప్పటివరకు అడిగేవారు, స్పందించే వారు లేకుండా పోయ్యారు.ఎవరెంత దోచుకున్నా ఎన్నికల్లో గెలిచి అధికారం చెలాయిస్తున్నారు. జేబు దొంగలకు జైల్లో పెట్టె చట్టాలున్నాయి. కానీ దేశాన్ని,రాష్ట్రాన్ని దోచుకొన్నా వారికి శిక్షలు లేవు. నేరగాళ్ల వెన్ను విరిచెలా చర్యలుండాలి. నేరస్తులుగా మచ్చపడ్డవారిని అసలు ఎన్నికల్లో పోటీ చేయ్యనియ్యకుండా, చట్టసభల్లో ప్రవేశించ నివ్వకుండా అడ్డుకొని నిష్కలంక పాలనకు శ్రీకారం చుట్టాలన్న న్యాయ వ్యవస్థ ప్రయత్నాలు అవినీతి పరుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తున్నాయి.ఆ మేరకు సుప్రీంకోర్టు తీసుకొన్న చొరవతో వివిధ రాజకీయ పక్షాలు సునామీ చుట్టు ముట్టినంతగా భయపడుతున్నారు.అంతులేని అవినీతి కి పాల్పడిన వారి కాళ్ళ కింద భూమి కంపిస్తున్నట్లుగా ఆందోళన పడుతున్నారు. అవినీతి తో పుచ్చిపోయి లుక,లుకలాడుతున్న రాజకీయ పార్టీకి రాజకీయాలు నడపడం ఎలాగో దిక్కుతోచడం లేదు.ఇప్పుడు హటాత్తుగా సచ్ఛీల రాజకీయాలు అనేసరికి కంగారు పడుతున్నారు. దేశ వ్యాప్తంగా మాజీలు కానీ, ప్రస్తుత ఎంపీలు, శాసనసభ్యులు 2018 నాటికి మొత్తం 4,122 మందిపై క్రిమినల్ కేసులు పెండింగ్ లో వాటి సంఖ్య గత ఏడాది నవంబరు నాటికి 5,175కి ఎగబాకిది. వారిలో 2,556 మంది ప్రస్తుత ప్రజాప్రతినిధులే.. జీవిత ఖైదు పడగల కేసులు 413 వుంటే వాటిలో 174 ప్రస్తుత ఎంపీలు,ఎమ్మెల్యేలెనని వెల్లడైంది..దేశ వ్యాప్తంగా నేరచరిత్ర ఎంపీల సంఖ్య 14వ లోక్ సభలో 24 శాతం వుండగా 15వ లోక్ సభలో 30 శాతానికి, 16వ లోక్ సభలో 34 శాతానికి, 17వ లోక్ స్థానానికి 43శాతానికి విస్తరించింది.తెలుగురాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్‌లో 145 మందిపై తెలంగాణలో 118 మందిపై క్రిమినల్ కేసులు వున్నాయి.

నేరమయ రాజకీయాలను ప్రక్షాళించే దిశగా ఎన్నో వ్యవస్థలు, సంస్థలు చొరవ తీసుకొన్నప్పటికి ఇన్నాళ్ళు అవి వమ్ము అయ్యాయి. 2015 మార్చిలో న్యాయకమీషన్ ఇచ్చిన 255 నివేదికలోను డబ్బు, నేరగాళ్ల ప్రభావాన్ని అరికట్టే అనేక మార్గాలు చూపారు. ఆ చూచనలు, సిఫార్సులు అమలు కాలేదు. నేరస్తులను చట్టసభల్లోకి రాకుండా అడ్డుకొనేందుకు ఎన్నికల సంఘం తాను చెయ్యాల్సిన కసరత్తు చేసింది. సుప్రీం కోర్టును ఆశ్రయించింది.నేరస్తులను చట్టసభల్లోకి రానీయకుండా నిరోధించేందుకు బలమైన చట్టం చేయాలని 2018 సెప్టెంబర్‌లో పార్లమెంటును ఆదేశించింది. ఆ ఆదేశాలను లెక్కచెయ్యకపోవడంతో 2020 ఫిబ్రవరిలో ఈ విషయంపై మరింత గట్టిగా ఆదేశాలు జారీ చేసింది సుప్రీంకోర్టు. క్రిమినల్ కేసులున్న వ్యక్తులు ఎన్నికల్లో పోటీ చేసేటప్పుడు అందుకు దారితీసిన కారణాలను నామినేషన్ వేసిన 48 గంటల్లో తమ వెబ్‌సెట్‌లో ఉంచాలని, పార్టీలకు అనుబందంగా వుండే సామాజిక మాధ్యమాల్లో ఉంచాలని ప్రింట్ మీడియా ద్వారా ప్రకటనలు చేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. నేర నేతల కేసుల విచారణకు ప్రత్యేక న్యాయస్థానాలు ఉండాల్సిందే అని.జాతి ప్రయోజనాల రక్షణ కిది అత్యావసరం అని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఏళ్ల తరబడి పేరుకు పోయిన అవ్యస్తను నిర్మూలించడమే లక్ష్యంగా ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చెయ్యడం ఒకెత్తు అయితే వాటి పనితీరు సజావుగా సాగేలా చూడటం మరోక భాధ్యతగా తీసుకోవాలి సుప్రీం కోర్టు.

అవినీతి నిర్మూలన పై పటిష్ట మైన చర్యలు లేని కారణంగా ఇండియాలో అవినీతి నేతాగణం బొక్కినది ఎంతో ఏ ఆర్థిక గణాంకుడు లెక్కించగలడు. అయినా దొషులెవ్వరికి శిక్షలు పడ్డ దాఖలాలు లేవు. నేరాభియోగాలు, నేరచరిత్ర గల ఎంపీలు మూడోవంతు వున్నారు. వారంతా చట్టసభల్లో చట్టాలు చేస్తున్నారు ఆ గలీజును ప్రక్షాళిస్తానని హామీ ఇచ్చిమోడీ అధికారంలోకి వచ్చి పదేళ్లు అవుతుంది. ఆ దిశగా అడుగులు పడలేదు. కోట్లు గుమ్మరించి ఓట్లు కొనుగోలు చేసి తాము పేట్టిన పెట్టుబడికి నాలుగైదు రేట్లు అధికంగా సంపాదిస్తున్నారు. ఆ యావతోనే ప్రజా సేవను విస్మరించి ఇసుక, భూములు, గనులు నానా విధ దందాలకు పాల్పడుతున్నారు. అక్రమ సంపాదనకు రాజకీయాల్లో ప్రవేశించి ప్రజాస్వామ్యం పై,రాజ్యాంగం పై,చివరికి న్యాయ వ్యవస్థపై యుద్ధం చేస్తున్నారు. అవినీతి పరులను రాజకీయాలకు దూరంగా వుంచాల్సిన ప్రజలు కూడా వారినే అందలం ఎక్కించడంతో నేర రాజకీయ సంస్కృతి బహుముఖంగా విస్తరిస్తుంది. నేరచర చరితులు,దోపిడీ దారులు రాజకీయ రంగ ప్రవేశం చేసి దేశ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేస్తున్నారు. ఇన్నాళ్ళు అసలైన సమస్యని కూడా సమస్య కాదన్న విదంగా వ్యవహరించబట్టే ప్రజాధనం దోచిన నేరగాళ్ళు నీతులు వల్లిస్తూ శాసన నిర్మాతలుగా వెలిగిపోతున్నారు. కావునా ఆర్థిక నేరగాళ్లను ఊడ్చి పారేస్తే తప్ప మనం నిర్మించుకొన్న ప్రజాస్వామ్య వ్యవస్థ పరిడవిల్లదు. ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్న ఈ దుష్ట సంస్కృతికి అడ్డుకట్ట వేసేందుకు సర్వోన్నత న్యాయ స్థానం పకడ్బందీ చర్యలు చేపట్టింది. సుప్రీంకోర్టు ఈ తీర్పుతో అయినాదేశంలోనే అత్యంత ఆర్థిక నేరస్థుడు జగన్ కుసాలు కదులుతాయెమో వేసిచూద్దాం. నేరగ్రస్త రాజకీయాల విషకౌగిలి నుండి దేశాన్ని, చట్టసభలను రక్షించుకోవాల్సిన అత్యంత ఆవశ్యకత ఏర్పడింది. నేరగ్రస్త రాజకీయాలపై న్యాయపాలిక ఇచ్చిన ఆదేశాలు అమలు జరిగి తీరాలి. న్యాయ వ్యవస్థ నేరగ్రస్త రాజకీయంపై అంకుశం మోపి జాతి ప్రయోజనాలు పరిరక్షించాలి.రాజకీయ చరిత్రలోఆర్థిక నేరగాళ్ళను తిరస్కరించడం ప్రజల కర్తవ్యం కావాలి. నేరగ్రస్త రాజకీయాలనుండి చట్ట సభల్ని విముక్తి చేయాలన్న లక్ష్యంతో ప్రజా ప్రయోజన వ్యాజ్యాల రూపేణా న్యాయస్థానాల్లో సాగుతున్న పోరాటాలకు ఎంతో చరిత్ర వుంది. ఈ పోరాటాలకు ఈ సారైనా న్యాయం జరుగుతుందని, చట్టసభలు సచ్ఛీలురతో కొత్త శోభను సంతరించుకోంటాయని ఆసిద్దాము. నేర రాజకీయాలపై పీచమణచే విధంగా కఠిన చర్యలు చేపడితేనే అసలైన జనస్వామ్యానికి బాటలు పరుస్తుంది. కావునా 'సుప్రీం' ఆదేశాలతో అయినా జగన్ కేసుల విచారణ వేగవంతం అవుతుందని ఆశిద్దాం.

## రైతు కష్టాలు పట్టని సీఎం

### - పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి




కడప చైతన్యరథం: సీఎం జగన్మోహన్ రెడ్డి రెండు రోజుల కిందట కడప పులివెందుల పలు చోట్ల పర్యటించారు. అభివృద్ధి గురించి మాట్లాడక పెల్లిళ్లు దేవాలయాలు దర్శించి ప్రారంభం చేసి తాగేదానికి నీరు లేక ప్రజలు ఇబ్బందులకు గురి అవుతుంటే పంటలకు ఇన్సూరెన్స్ ఇస్తాము పంటలే లేకుంటే ఆ మాట అనడం అది కాదు సీఎం నాలుగున్నర సంవత్సరాల పాలనలో ఎటువంటి అభివృద్ధి లేదు గతంలో సీఎం పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు దానిపై ఏ అభివృద్ధి లేదు గతంలో మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డిస్టీల్ ప్లాంట్ కు శంకుస్థాపన చేశారు ఇప్పుడు ఈ సీఎం రెండు మార్లు ఓపెనింగ్ చేశారు. దానిపై ఎటువంటి ఎదుగుబోలేదు అసలు పులివెందుల నియోజకవర్గంలోని నీటి కోసం ఏ అభివృద్ధి పనులు చేయలేదు. గతంలో కడప–బెంగళూరు రైల్వే మార్గం వైఎస్ఆర్ చేపట్టగా ఇప్పుడు ఈ జగన్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి రైలు మార్గం మాకొద్దని కేంద్రానికి లెటర్ వ్రాయడం ద్రోహం కాదా? రాయలసీమలో కరువు అనేది లేదని జగన్ చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. అసలు కరువు గురించి పంటలు గురించి జగన్‌కు ఏం తెలుసని శ్రీనివాసులు రెడ్డి ప్రశ్నించారు. కరువు తాండవిస్తున్నా కేంద్రాని సాయం కోరిన ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి అవసరమా అని శ్రీనివాసులు రెడ్డి ధ్వజమెత్తారు.

**దీపావళి అనంతరం అన్ని నియోజకవర్గాల్లో**

## టీడీపీ-జనసేన విస్తృతస్థాయి సమావేశాలు

**టీడీపీ ప్రధాన కార్యదర్శి చింతకాలయ విజయ్**

విశాఖ (చైతన్యరథం): దీపావళి తరువాత టీడీపీ–జనసేన ఉమ్మడి భవిష్యత్తు ప్రణాళికకు సంబంధించి అన్ని నియోజకవర్గాల్లో విస్తృతస్థాయి సమావేశాలు ఏర్పాటు చేయబోతున్నామని.. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ వెల్లడించారు. ఆ సమావేశాల ద్వారా ప్రజలు, జనసైనికుల నుంచి అభిప్రాయాలు సేకరించి ముందుకు వెళ్లనున్నామని పేర్కొన్నారు. ఇక నుంచి ప్రతి కరపత్రం లోనూ, ఫ్లెక్సీ ఫ్లెలలోనూ చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ల ఫోటోలు ప్రింట్ చేయనున్నామని తెలిపారు. టీడీపీ–జనసేన ఉమ్మడి భవిష్యత్తు ప్రణాళికకు సంబంధించి.. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ శనివారం అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "దీపావళి తరువాత అన్ని నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహిస్తాం. ఆ సమావేశాల్లో ఉమ్మడిగా ప్రణాళికలు రూపొందిస్తాం. రాష్ట్రంలో వైసీపీ పాలనపై ప్రజలు విసుగు చెందారు. ఎన్నికలకు ముందు ఎన్నో హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి.. పోలవరం, అమరావతిని విస్మరించారు. నర్సీపట్నం నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే అవినీతికి పాల్పడుతున్నారు. నర్సీపట్నం ప్రధాన రహదారి విస్తరణ



మొదలుకొని మాకవరపాలెంలోకి ఇసుక దోపిడీ చేస్తున్నారు. దీపావళి తర్వాత ఉమ్మడిగా అన్ని సమస్యలపై పోరాటం చేస్తాం. అని ఆయన అన్నారు.

# దోపిడీకి రెవిన్యూ యంత్రాంగం అండ!

- ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి
- దుర్మార్గపు ప్రభుత్వంపై కలిసి పోరాటం
- అధికారంలోకి రాగానే అందరి లెక్కలు తేలుస్తాం
- ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు



**మండపేట (చైతన్యరథం):** మండలంలోని కేశవరం గ్రామంలో అక్రమ గ్రావెల్ దోపిడీకి రెవిన్యూ యంత్రాంగం అండగా ఉందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో తీసుకువెళ్లడంతోపాటు దుర్మార్గపు ప్రభుత్వంపై టిడిపి, జనసేన పార్టీలు కలిసి పోరాటం చెయ్యాలని, టిడిపి, జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే అందరి లెక్కలు తేల్చుతామని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. మండపేట నియోజకవర్గంలో అక్రమ గ్రావెల్ తవ్వాకాలపై టిడిపి, జనసేన ఉమ్మడి సమావేశం స్థానిక ఆలమూరు రోడ్డులోని బాబూ ఆండ్ బాబూ కన్వెన్షన్ హాల్లో శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ కేశవరంలో జగన్న లేవుట్ ఫిల్లింగ్ పేరుతో అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నారన్నారు. లారీ గ్రావెల్ ను రూ.6000 రూపాయలకు అమ్ముకుంటు రోజుకు రూ.60 లక్షల రూపాయలు దోచుకుంటు న్నారన్నారు. దీనిపై కలెక్టర్ కు ఫిర్యాదు ఇచ్చిన సమాధానం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 114, 30 సెక్షన్లు విధించని రోజే లేదన్నారు. కోర్టు తీర్పు స్పష్టంగా ఉన్నప్పటికీ ఇళ్లస్థలాలు, ప్రభుత్వ కార్యాల యాలకు గ్రావెల్ తరలిస్తున్నామన్న నెపంతో అక్రమ మైనింగ్ చేస్తున్నారన్నారు.

తోట త్రిమూర్తులు సోమేశ్వరం, చెల్లూరు గ్రామాలలో తమ బంధువులను దొంగ ఓటర్లుగా ఎందుకు చేర్పించారో చెప్పాలని ఎన్నోసార్లు అడిగినా తోట సమాధానం ఎందుకు చెప్పరని ప్రశ్నించారు. అలాగే మూడుసార్లు ఎమ్మెల్యే గా నెగ్గిన తాను స్థానిక ఎమ్మెల్యేగా కేశవరం గ్రామం వెళ్లలేకపోయానని ఎమ్మెల్సీ తోట అనడం సిగ్గుచేటన్నారు. గతంలో పెరు గులంకలో గ్రామంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు చేస్తున్న దిబ్బ ఇసుక దోపిడీని ఆపేందుకు తనతో పాటు వచ్చిన జనసేన, టిడిపి పార్టీ నాయకులపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టించిన ఘనత ఎమ్మెల్సీ తోటదని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు గుర్తుచేశారు. కేశవరం గ్రామంలో జరిగే గ్రావెల్ దోపిడీని ఆపేందుకు మండపేట నియోజకవర్గ జనసేన ఇన్ ఛార్జ్ వేగుళ్ళ లీలా కృష్ణతో కలసి కేశవరం గ్రామం వెళ్తున్నామని అక్కడ ఉండే మాఫియా అరాచక శక్తులు ఉంటాయి కాబట్టి స్థానిక ఎమ్మెల్యేగా తమకు రక్షణ కల్పించమని పోలీసులను కోరామన్నారు. పోలీసులనే ఎందుకు రక్షణ కల్పించమన్నామంటే గతంలో తమపై తప్పుడు కేసుల పెట్టారని ఇప్పుడు ఆ పరిస్థితి రాకుండా ఉంటుందని ఒక సీనియర్ పోలీస్ అధికారి గతంలో తనకు చెప్పారన్నారు. పోలీసు అధికారి చెప్పి న ఆవిధానాన్నే తాను ఫాలో అయ్యానన్నారు. దీనికి తోట పెడఅర్థాలు తీయడం ఆయన అక్రమా లను కప్పిపుచ్చుకునేందుకు అని దుయ్య బట్టారు. ప్రత్యేక కార్యాచరణతో ప్రజల్లోకి వెళ్లి 2024లో జనసేన, టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్క రూ కృషి చేయాలని అన్నారు. మండపేట ఎమ్మెల్యే సీటు ఎవరికి ఇచ్చినా తాను మాత్రం గెలుపుకోసం కృ షి చేస్తానని ఈ సంధర్బంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

మండపేట నియోజకవర్గ జనసేన ఇన్ ఛార్జ్ వేగుళ్ళ లీలా కృష్ణ గారు మాట్లాడుతూ కాపు నేతగా చెప్పుకునే ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు రామచంద్రాపురం నియోజకవర్గంలో ఒక్క కాపునేతను కూడా ఆర్థికంగా రాజకీయంగా ఎదగనివ్వకుండా కాపులను అణిగి తొక్కిన చరిత్ర తోటదేనని తీవ్రస్థాయిలో దుయ్యబ ట్టారు. తోట త్రిమూర్తులు దోపిడీకి కొత్తగా ఇంగ్లీషులో సెటిల్మెంట్ అని గర్వంగా చెప్పుకుంటూ... సెటిల్మెంట్లు చేసి డబ్బు దోచుకోవడానికి మాత్రమే రాజకీయనేత అవతారంలో ఏ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉంటుం దో ఆ పార్టీలోనికి తోట చేరి దందాలు చేసుకోవడం అలవాటని వేగుళ్ళ లీలాకృష్ణ తీవ్రస్థాయిలో విమర్శిం చారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు గ్రావెల్ దోపిడీ చేయని నీతిమంతుడైతే తోట కాళ్లు కడిగి తన నెత్తిన ఆ నీళ్ళు జల్లుకుని బహిరంగంగా క్షమాపణ కోరుతా నని లీలా కృష్ణ ఛాలెంజ్ విసిరారు. మండపేటలో రైతులు ధాన్యం అమ్ముకునేందుకు వారి ట్రాక్టర్లకు జిపిఎస్ పెట్టుకోవాలని చెప్పుచున్న జిల్లా అధికారులు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు దోపిడీ చేస్తున్న గ్రావెల్ లారీలకు మాత్రం జిపిఎస్ పెట్టటం సాధ్యం కాదని చెప్పడం విడ్డూరంగా ఉందని వేగుళ్ళ లీలాకృష్ణ దుయ్యబట్టారు. కేశవరం గ్రామంలో కుర్రా వారి మెట్టకు సంబంధించిన కొండకు చెందిన వందలాది లారీలు గ్రావెల్ అక్రమంగా అమ్ముకుంటూ ఎమ్మెల్సీ తోట కోట్ల రూపాయల సొమ్ము చేసుకున్నారని లీలాకృష్ణ విమర్శించారు. ఆ గ్రావెల్ ను ప్రభుత్వ అవసరాలకు కాని రైతులకు కానీ టిడిపి జనసేన పార్టీలు ఆందోళన చేయక ముందు ఒక్క కేజీ మట్టి కూడా పొయ్యలేదని లీలా కృష్ణ దుయ్యబట్టారు. తోట త్రిమూర్తులు చాలెంజ్ చేసినట్లుగా సోమవారం వైసిపి కార్యాలయానికైనా కేశవరం రమ్మన్నా తాను ఒక్కడినే వస్తానని టిడిపి ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావుని రమ్మని చెప్పినా ఇద్దరం మాత్రమే వస్తామని చాలెంజ్ విసిరారు. ఎమ్మెల్సీ తోట ఒక్కడే వస్తారో తమ మంది మార్బలంతో వస్తారో మీడియా ద్వారా ఆదివారం లోపు సమాధానం చెప్పాలన్నారు. తోట గ్రావెల్ దోపిడీని తాము నిరూపించగలమన్నారు. తోట తన నిజాయితీని నిరూపించు కోవాలన్నారు. తోట త్రిమూర్తులు దోపిడీ లేదని అక్రమాలకు పాల్పడలేదని తేలితే తోట త్రిమూ ర్తులు కాళ్లు కడిగి తన నెత్తిన జల్లుకుని బహిరం గంగా క్షమాపణ చెబుతానని లీలాకృష్ణ ఛాలెంజ్ విసిరారు.

అమలాపురం పార్లమెంట్ ఇన్ ఛార్జ్ గంటి హరీష్ మాధూర్ మాట్లాడుతూ.. ప్రకృతి వనరులను దోచుకుని నేనెవరికీ లెక్క చెప్పవలసిన అవసరం లేదని, ఏం పీక్కుంటారో పీక్కోమని వైసిపి నేతలు అంటున్నారంటే ఎంత బరితెగించారో ప్రజలు గమనిస్తున్నారని ఇటువంటి నేతలకు టీడీపీ జనసేన ఉమ్మడి ప్రభుత్వం రాగానే వీరందరి లెక్కలు పక్కాగా తేలుస్తామని హరీష్ మాధుర్ హెచ్చరించారు.

మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కేశవరం గ్రామంలో పెద్ద ఎత్తున గ్రావెల్ కుంభకోణం జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారో అర్ధం కావటం లేదన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాలని చంద్రబాబు నాయుడు గత ఐదు సంవత్సరాలలో అనేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కాని ఈనాడు ముఖ్యంత్రి జగన్మోహన్ రెడ్డి వాటన్నింటిని తుంగలో తొక్కి రాష్ట్రంలో ఉన్న ఖనిజ సంపదను దోచుకోవటంలో తన వంతు పాత్ర పోషిస్తున్నాడ న్నారు. గత నాలుగు రోజులుగా ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ లీలాకృష్ణను కేశవరం వెళ్ళనివ్వకుండా ఏ విధంగా ఇబ్బందులకు గురిచేశారో ప్రజలందరూ అందరూ గమనించా రన్నా రు. గతంలో లేని సాంప్రదాయాన్ని మండపేట నియోజకవర్గంలో తీసుకువచ్చారన్నారు. జనసేన టిడిపి కార్యకర్తలందరూ కలసికట్టుగా ఈ వైకాపా చేస్తున్న దుర్మార్గపు పాలనపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా జనసేన టిడిపి కూటమి అఖండ విజయ సాధించటం ఖాయం అని రామకృష్ణారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కందుల దుర్గేష్ గారు మాట్లాడుతూ మండపేట నియోజకవర్గానికి టిడిపి తరపున క్లాసు లీడర్ గా టిడిపి ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఉండగా పక్క మాస్ లీడర్గా తమ జనసేన నేత వేగుళ్ల లీలా కృష్ణ ఉండడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఈసందర్భంగా సమావేశంలో పాల్గొన్న నేతలు కార్యకర్తలను ఉద్దేశించి కందుల దుర్గేష్ మాట్లా డుతూ టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా వైసిపి రాక్షస ప్రభుత్వంపై పోరాడాలని పిలుపునిచ్చారు. జనసేన టిడిపి పార్టీ నాయకులు ఉమ్మడి సమావేశాలు పెట్టుకుని జగన్ ప్రభుత్వం పై కలసికట్టుగా పోరాడాలన్నారు.

తమ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, టిడిపి అధినేత చంద్రబాబు సమిష్టిగా ఉమ్మడి మేనిఫెస్టో ప్రకటించారని అవి సూపర్ సిక్స్ పథకాలన్నారు. తమ ఉమ్మడి ప్రభుత్వం ఆ పథకాలు అమలు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారన్నారు. జనసేన, టిడిపి ఉమ్మడి మేనిఫెస్టోను జనసేన టిడిపి నాయకులు కలసికట్టుగా ప్రతి గ్రామం, ప్రతి ఇంటిం టికి కలసి ప్రచారం చేయ్యాలన్నారు. రాష్ట్ర జనసేన , టిడిపి నాయకులు తీసుకున్న నిర్ణయాలకు ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలు ఆమోదించి కలసికట్టుగా పని చేయాలన్నారు. రాబోయే రోజులలో టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వమే అధికారంలోనికి వస్తుందన్నారు. ఈనెల 18 ,19 తేదీలలో రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో అధ్వాన రహదారులపై ఆందోళన చేయడానికి ఇరు పార్టీల రాష్ట్ర నాయకులు నిర్ణయం తీసుకున్నారన్నారు. ఇకనుండి ఇరు పార్టీలు రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు కలిసికట్టుగా నియోజక వర్గ, మండల, అలాగే గ్రామస్థాయిలో వైసిపి ప్రభుత్వ వైఫల్యాను ఎండగడుతూ ఆందోళనలు నిరసనలు చేపట్టాలని కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. అనంత రం జనసేన టిడిపి పార్టీల ఉమ్మడి మేనిఫెస్టో కర పత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 2024లో టీడీపీనే గెలిపిస్తాం..!

- వైసీపీ అరాచక పాలనతో విసుగెత్తిపోయాం
- ఏ ఇంటికెళ్లినా... ఏ షాపుకెళ్లినా... మాజీ మంత్రి నారాయణకి భరోసా ఇస్తున్న ప్రజలు
- నెల్లూరు 6 డివిజన్‌లో బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ

**నెల్లూరు (చైతన్యరథం) :** నగరం 6వ డివిజన్ స్టోన్ హౌస్‌పేటలో బాబు షూరిటీ – భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు పాల్గొన్నారు. ముందుగా పప్పులవీధిలోని వినాయక స్వామి ఆలయంలో నారాయణ, కోటంరెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డివిజన్‌లోని...ప్రతీ షాపుకెళ్లి...బాబు షూరిటీ – భవిష్యత్ గ్యారెంటీ కర పత్రాలు అందచేస్తూ రాబోయే ఎన్నికల్లో టీడీపీ గెలుపుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఇందుకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని..2024లో టీడీపీని మిమ్మల్ని ఖచ్చితంగా గెలిపించుకుని తీరుతామని నారాయణకి భరోసా ఇచ్చారు. దీనికి నారాయణ వారందరికి ధన్యవాదాలు తెలియజేసి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం నారాయణ మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వమంటే ఎప్పుడైనా ప్రజల శ్రేయస్సు చూడాలని తెలిపారు. ఈ అరాచక ప్రభుత్వానికి అవేమి పట్టవన్నారు. డెవలప్‌మెంట్ లేకపోతనే అరాచక పాలన సాగుతుందన్నారు. ఎప్పుడో కేసుని ఇప్పుడు తప్పుగా చూపించి చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణమన్నారు.

**కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ...** రేపు కాబోయే మంత్రి పొంగూరు నారాయణ అని ధీమా వ్యక్తం చేశారు. ఏ ఇంటికెళ్లినా ఏ షాపుకెళ్లినా... 2024లో మిమ్మల్ని ఖచ్చితంగా నారాయణన్ని గెలిపించుకుని తీరుతామని ఆశీర్వదించడం గొప్ప విషయ మన్నారు. నెల్లూరులో కూడా రాక్షస పాలన కొనసాగుతోందని మండిపడ్డారు. నెల్లూరు నగరాన్ని అభివృద్ధి చేసింది నారాయణే అని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరీముల్లా, 6 డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ శంకర్ కొండ ,డివిజన్ ఇంచార్జి గుట్ట అన్నపూర్ణ..టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఊసరవెల్లిలా రంగులు మారుస్తున్న వైసీపీ ప్రభుత్వం



- భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో మీనాక్షి నాయుడు

**ఆదోని (చైతన్యరథం):** మండలం బసాపురం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారెంటీ బాబు షూరిటీ లో ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలను లబ్ధిదారులకు వివరించడం జరిగింది. మీనాక్షి నాయుడు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి ఎక్కడ కనిపించట్లేదని ఈ వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో అభివృద్ధిని నిల్ అవినీతికి ఫుల్‌లికేర్ అఫ్ అడ్రెస్సగా ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉందని టీడీపీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులకే రంగులు మారుస్తూ ఊసరవెల్లిలా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుని కక్షతో అరెస్టు చేసి జగన్ శునకానందం పొందారని ఎన్నికుట్రలు చేసిన 2024 లో మళ్ళీ చంద్రబాబు నాయుడు సీఎం అని గత టీడీపీ ప్రభుత్వంలో ఉన్న సంక్షేమాన్ని, అభివృద్ధిని కొనసాగిస్తూ జనసేన టిడిపి ఉమ్మడి మేనిఫెస్టో అమలు చేస్తామని తెలియ జేయడం జరిగింది. ఇందులో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బసాపురం రామ స్వామి,సత్తన్న, శివరుద్రయ్య, పరశురాం, రమణ, రంగన్న, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, బసాపురం టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# చంద్రబాబు రావాలి, పేదల ఇళ్లల్లో కొత్తవెలుగులు నిండాలి

**- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి**



**చిలకలూరిపేట (చైతన్యరథం):** రాష్ట్రంలో మళ్లీ చంద్రబాబు సీఎం అయితేనే పేదల ఇళ్లల్లో కొత్తవెలుగులు నిండుతాయన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. 2014 నుంచి 2019 వరకు ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం, 52 నెలలుగా అధికారం వెలగబెడుతున్న జగన్ ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులే అందుకు నిదర్శనం అన్నారు. నాడు అభివృద్ధి – సంక్షేమం జోడు గుర్రాలైతే, నేడు అవినీతి – అరాచకం జంటకవలలుగా భయానక వాతవరణం నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. చిలకలూరిపేట 12వ వార్డులో బాబు ష్యూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఈ విషయాలపై ప్రజలు అన్ని గమనించాలని ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు. ఇంటింటికీ వెళ్లి తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే మినీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా అమలు చేయనున్న పథకాల గురించి వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. వైకాపా ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించారు. అనంతరం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో స్థానికులను ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడుతూ తెదేపా మేనిఫెస్టోతో ప్రజల భవిష్యత్తు బంగారుమయం అవుతుందన్నారు. వైకాపా ప్రభుత్వం వల్ల రాష్ట్రం సర్వనాశనమైందని.. వైకాపాను సాగనంపకపోతే పేదలందరూ నిరుపేదలకు మారే ప్రమాదం ఉందన్నారు. పేదల తలరాతలు మారాలన్నా, అన్నివర్గాల వారికి రక్షణ ఉండాలన్నా, ఇంటింటికీ సురక్షితమైన తాగునీరు, ప్రతి రైతులు ఏడాదికి రూ. 20 వేల సాయం, మహిళలకు నెలకు రూ. 1500స్త్రీ నిధి, కేటగిరీలను బట్టి రూ. 10వేల పింఛన్లు, ప్రతికుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు, ప్రతినిరుద్యోగికి నెలకు 3వేల రూపాయల సాయం ఇవన్నీ అందాలంటే చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిందే అని ప్రత్తిపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మౌలానా అబ్దుల్ కలామ్ చిరస్మరణీయుడు

**- రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు**

**కొత్తపేట (చైతన్యరథం):** జాతీయ విద్యాదినోత్సవం సందర్భంగా భారత దేశం మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాంని స్మరించుకోవడం మన అదృష్టమని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ అసమాన విద్యావేత్త మరియు పరిపాలకుడని, ఆయన భారత రాజకీయాలు, ఉర్దూ సాహిత్యానికి చిహ్నంగా ఉన్నారు. వారిని ఆదరంగా ప్రజలు "ఆజాద్" అని పిలుస్తాం. ఆజాద్ జీవితం యొక్క ఏకైక లక్ష్యాలు ఐక్యత, స్నేహం మరియు ప్రేమ.వాటిని అందరం ఆచరిద్దామన్నారు. వాడపాలెంలో పార్టీ నాయకులు, మైనార్టీ సోదరులుతో కలిసి సత్యానందరావు మౌలానా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.



# ఏపీ హేట్స్ జగన్ : నల్లమిల్లి



**అనపర్తి (చైతన్యరథం) :** అనపర్తిలో తూర్పుగోదావరి జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు తమలంపూడి సుధాకర్ రెడ్డి కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి నాయకత్వం లో ఏపీ నీడ్స్ జగన్ అనే ఒక కార్యక్రమాన్ని వైసీపీ నాయకులు ప్రారంభించడం జరిగింది. మరి చాలా హాస్యాస్పందమైన నినాదం ఏపీ నీడ్స్ జగన్ కాదు ఏపీ హేట్స్ జగన్.ఆంధ్రప్రదేశ్ జగన్ ని అసహ్యించుకుంటుంది అనేది ఈవేళ తెలుగుదేశం పార్టీ నినాదం, ప్రజల యొక్క నినాదం.ఈవేళ జగన్మోహన్ రెడ్డిని ఎందుకు ఆంధ్రప్రదేశ్ అసహ్యించు కుంటుంది అనే దానికి అనేక కారణాలు ఉన్నాయి. ఆ కార ణాలు అన్ని చెప్పుతూ వేళ్ళితే కనీసం, ఒక రోజు కూడా సరి పోని పరిస్థితి. వాటిలో కొన్ని మాత్రమే మీ ద్వారా ప్రజల ముందు ఉంచడం జరుగుతుంది. ఈవేళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ఈ నాలుగున్నర సంవత్సరాలలో ధరలు కానీ, పన్నులు కానీ,అప్పులు కానీ, ఇవన్నీ బాదుడే బాదుడు కార్యక్రమం ద్వారా ఈ నాలుగున్నర ఏళ్ళ కాలంలో ఒక్కో కుటుంబం పైన జగన్మోహన్ రెడ్డి మోప్పిన అదనపు భారం 8,25,549/– రూపాయలు. ఒక్కో కుటుంబం పైన 8,25,549/– అప్పుల అదనపు భారం మోపి ఈవేళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకం కుదేలు అయ్యే పరిస్థితికి తీసకువచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి ది. అందుకోసమే ఈవేళ ప్రజలందరూ జగన్మోహన్ రెడ్డి ని అసహ్యించుకుంటున్న పరిస్థితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతుంది. అదే విధంగా విద్యుత్ చార్జీలు ఏ విధంగా పెంచారో మనం చూస్తా ఉన్నాం.దాదాపు ఎనిమిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచుతూ 57 వేల కోట్లు రూపాయలు ప్రజల పైన అదనపు భారం విద్యుత్ చార్జీలు రూపేణా మోపడం జరిగింది. అయినప్పటికి కూడా కరెంటు కోతలు తగ్గలేదు. దాదాపు 2.2 వేల కోట్లు రూపాయలతో భీనామీలకు కాంట్రా క్టులు ఇచ్చారు.స్మార్ట్ మీటర్లు, విద్యుత్ పరికరాలు కొనుగోలు అంటూ 15,000 కోట్లు రూపాయలు కమిషన్ తాడేపల్లి ప్యాలస్ కి చేరింది అన్నడం లో ఎటువంటి సందేహం లేదు. అదే విధంగా నాసిరకం మద్యం పోసి 35 లక్షలు మందిని రోగాల బారిన పడవేశారు. అందులో దాదాపు 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారు.దీనికి బాధ్యత వహించాల్సిన జగన్మోహన్ రెడ్డి మాత్రమే.అదే విధంగా మద్యం లో కమిషన్ లు దాదాపు లక్ష కోట్లు తాడేపల్లి ప్యాలస్ కి చేరాయి. అదే విధంగా డ్రగ్స్, గంజాయితో యువతను నిర్వీర్యం అయి పోయి న పరిస్థితి ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యువత పూర్తిగా నిర్వీర్యం అయి పోయిన పరిస్థితి వచ్చింది. ఇది ఒక హెల్త్ ఎమర్జెన్సీ తీసుకువస్తున్న పరిస్థితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉంది. ఈ ఆరోగ్య విపత్తును కప్పిపుచ్చుకోవడం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష అనే కార్యక్రమంతో అనే జగన్ నాటకాన్ని తెర తీసాడాని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. అదే విధంగా తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఉచిత ఇసుక విధానం దానిని రద్దు చేసి ఈవేళ నాలుగు రేట్లు రేటు పెంచి పూర్తిగా భవన నిర్మాణ రంగాన్ని కుదేలు చేసి 120వృత్తులు, వ్యాపారాలను దెబ్బతీసిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి.30 లక్షల మంది భవన నిర్మాణ రంగ కార్మికుల ఉపాధి కోల్పోయే తట్టుగా చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. అమ్మ ఒడి ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి ఇస్తామని దాన్ని ఈవేళ ఒక్క బిడ్డకు మాత్రమే ఇస్తామని దానిని 15,000 నుండి 13,000 వేలకు మాత్రమే పరిమితం చేశారు.మరో పక్క నాన్న బుడ్డి పేరుతో ఒక్కో కుటుంబం నుండి 70 వేలు రూపాయలు కాజేశారు. నవ రత్నాలు పేరుతో నవ మోసాలు చేసారు.ఆటో డ్రైవర్లుకు, ఇతర వాహన చోదకులకు 10 వేలు ఇచ్చి పెట్రోల్ కానీ , డిజిల్ కానీ, టాక్స్ లు కానీ, పోలీస్ జరిమానాలు కానీ, ట్రాన్స్పోర్ట్ జరిమానాలు కానీ 10 వేలు ఇచ్చి లక్ష వసూలు చేస్తున్నారు. అదే ఎస్సి, ఎస్టీ, బీసీ సంబంధించిన నిధులు 1,14,000 కోట్లు నవ రత్నాలు పేరుతో దారి మళ్ళించారు. అన్న క్యాంటిన్ పోయింది, మహిళలకు పసుపు కుంకుమల డబ్బు పోయింది, ఇటువంటి దాదాపుగా 120 సంక్షేమ పథకాలు రద్దు చేసి ప్రజలు కష్టాలో పడేలా చేశారు.అమరావతి ని, పోలవరాన్ని నిర్వీర్యం చేసి రాష్ట్రానికి రెండు కళ్ళను పొడి చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిది. సాండ్, ల్యాండ్, వైన్, మైన్, డ్రగ్స్, గంజాయి, ఎర్ర చందనం దోపిడీ ఒకటి కాదు రెండు కాదు అన్ని రకాలుగా ఈ రాష్ట్రాన్ని దోచేశారు. జగన్మోహన్ రెడ్డి కుటుంబం 3,50,000 కోట్లు అక్రమంగా అర్జించింది అనేది ఈవేళ ప్రజలు చెబుతున్న మాట,అది వాస్తవం కూడా. 3.5 లక్షలు కోట్లు ఈవేళ కొల్లాగొట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని లూటీ చేసి,బాబాయ్ ని క్రూరతి క్రూరంగా గోడలితో నరికి చంపిన ఘనత వహించిన నర హతకుడిని తాడేపల్లి ప్యాలస్ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తరిమి కొట్టాకాపోతే ఈ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంకి భవిష్యత్తు లేదు. అదిశగా ఈరోజు ఆంధ్రప్రదేశ్ పౌరులందరూ, ప్రజానీకం ఆలోచన చేస్తున్నారు దానిని కప్పిపుచ్చుకోవడం కోసం ఈవేళ ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని పెట్టారు.కాని ఏపీ హేట్స్ జగన్ అనేది ప్రజల యొక్క నినాదం.తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలలోకి తీసుకువెళ్ళడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలియ చేశారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు దత్తుడు శ్రీను,తూర్పుగోదావరి జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు,తూర్పుగోదావరి జిల్లా వాణిజ్య వాణిజ్య విభాగ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, తూర్పుగోదావరి జిల్లా అధికార ప్రతినిధి వెంకటరామారెడ్డి,రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీను, మండల పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు బాబు రావు, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకన్న బాబు,తూర్పుగోదావరి జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి బాసి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# స్వార్థం తప్ప ప్రజలకు మంచిచేసే అలవాటు లేని ఎమ్మెల్యే ఆళ్ల



**- జూట్ మిల్ కార్మికులకు పండుగ బోనస్ ఇవ్వకుండా మాయ చేస్తున్న ఆళ్ల**

**- దోచుకోవడం, దాచుకోవడంలో సిద్ధహస్తుడు ఆళ్ల**

**- జర్నలిస్టులక ఇళ్ళస్థలాలు ఇస్తామన్న ప్రకటన నీటి మీద రాతలే..**

**- టీడీపీ ఇన్చార్జి బడేటి చంటి**

**ఏలూరు (చైతన్యరథం):** తన స్వార్థం తప్ప ప్రజలకు మంచి చేసే అలవాటు లేని ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని మరోసారి ఎన్నికల ముందు తన విన్యాసాలు చూపుతున్నారని, అయితే ఆయన మాయ మాటలు నమ్మే పరిస్థితిలో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలు లేరని ఏలూరు టీడీపీ ఇన్చార్జి బడేటి చంటి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏలూరు పవర్ పేటలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తన అవసరానికి ప్రజలను వాడుకోవడం, వారు కష్టాల్లో ఉన్నప్పుడు పట్టించుకోకపోవడం ఎమ్మెల్యే ఆళ్ల నానికి అలవాటుగా మారిందని విమర్శించారు. గతంలో ఏలూరు జూట్ మిల్ మూతపడిన సమయంలో నాకెందుకులే అని వ్యవహరించిన ఆయన ఇప్పుడు కొత్తూరు జూట్ మిల్ యాజమాన్యం కార్మికులకు దీపావళి పండుగ బోనస్ ఇవ్వకుండా మాయ చేస్తే నోరు మెదపకపోవడం ఎమ్మెల్యే నైజమును తెలియజేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి ప్రజానాయకుడు ఉండడం వల్లే యాజమాన్యాలు కూడా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నా యని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దోచుకోవడం, దాచుకోవడం లో సిద్ధహస్తులైన వైసీపీ నాయకుల జాబితాలో ఎమ్మెల్యే ఆళ్ల నాని కూడా చేరిపోయారని ఆయన ఎద్దేవా చేశారు. జగనన్న కాలనీల పేరుతో పేదలకు ఇళ్లు కట్టించి ఇస్తామని చెప్పి వారిని నిలువునా ముంచేశారని ఆయన విమర్శించారు. ఏలూరు నియోజకవర్గ పరిధిలో పేదలకు ఇళ్లు నిర్మించేందుకు రాయలసీమకు చెందిన ఒక ఎమ్మెల్యే అనుచరుడికి కాంట్రాక్ట్ ఇచ్చారని, అయితే ఆయన ఇళ్లు నిర్మించకుండానే లబ్ధిదారుల నుండి సొమ్ములు భోంచేసి మాయమై పోయారని బడేటి చంటి ధ్వజమెత్తారు. ఇప్పుడు ఆ కాంట్రాక్టర్ ను తిరిగి తీసుకు వచ్చారని అయితే అతను ఇళ్లు నిర్మిస్తాడా, మళ్లీ లబ్ధిదారుల నుండి సొమ్ములు వసూలు చేస్తాడా, తిరిగి వాళ్ల నెత్తిమీద శటగోపం పెడతాడా అన్న ప్రశ్నలకు ఎమ్మెల్యే ఆళ్ల నానినే సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని పేదలకు అన్యాయం జరగకుండా చూడాలని ఆయన కోరారు. ఇక ఎమ్మెల్యే మాటలకు తలాడిస్తున్న మేయర్ ఒంటెద్దు పోకడలతో కౌన్సిల్ తీర్మానాలు చేస్తున్నారని ఆయన విమర్శిం చారు. కృష్ణ కాలువ వద్ద ఒక కార్పొరేటర్ కు హెూటల్ పెట్టుకునేందుకు అనుమతినిస్తూ కౌన్సిల్ తీర్మానించిందని, అయితే వ్యవహారానికి న్యాయస్థానం జోక్యంతో బ్రేక్ పడిందన్నారు. ఇప్పుడు ఈ విషయానికి సంబంధించి మేయర్ ఏం సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. అందమైన అబద్ధాలు అల్లడం లో వైసీపీ ప్రజా ప్రతినిధులు రాటు తేలిపో యారని ఆయన విమర్శించారు. కుల సంఘాలకు కూడా స్థలాల పందేరం చేస్తున్నారని, భవిష్యత్తులో వీటి విషయంలో కూడా నిజాలు బయటికి వస్తే బాధ్యత ఎవరు వహిస్తారని ఆయన నిలదీశారు. ఇప్పటికే ఎమ్మెల్యే వ్యవహార శైలి కారణంగా కొన్ని కులాల మధ్య చిచ్చురేగిందని, ఇప్పుడు ఆయన చూపుతున్న కపట ప్రేమతో రానున్న రోజుల్లో ఏం జరుగు తుందోనన్న ఆందోళన ఆయా వర్గాల్లో వ్యక్తమవుతోందన్నారు. ఇక అర్హులైన జర్నలి స్టులందరికీ దీపావళి కానుకగా జగన్మోహన్ రెడ్డి ఇళ్ల స్థలాలు అందించనున్నారని అర్భాటంగా చేసిన ప్రకటన నీటి మీద రాతలుగా మారిందని బడేటి చంటి ఎద్దేవా చేశారు. తాజాగా ఇళ్ల స్థలాల మంజూరుకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం 10 శాతం జర్నలిస్టులకు కూడా న్యాయం జరగదన్న విషయం స్పష్టమైందన్నారు. ఇప్పటికే అన్ని వర్గాలను మోసం చేసిన సైకో సీఎం జగన్ చివరకు జర్నలిస్టులపై తనకున్న కోపాన్ని ఈ విధంగా తీర్చుకున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు పెద్ది బోయిన శివప్రసాద్ మరియు క్లస్టర్ ఇంచార్జిలు, డివిజన్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో ఉద్యోగాలు లేక ఉరి కొయ్యలకు వేలాడుతున్న నిరుద్యోగులు

**- తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు**

**అమరావతి (చైతన్యరథం):** వైసీపీ పాలనలో ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఉరి కొయ్యలకు వేలాడుతున్నారని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు మండిపడ్డారు. చిత్తూరు జిల్లా మదనపల్లెలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో చినబాబు మాట్లాడుతూ....ఉద్యోగం రాలేదన్న మనస్తాపంతో అనంతపురం జిల్లా, కుందుర్పికి చెందిన శ్రీకాంత్ అనే నిరుద్యోగి ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరం. నాలుగున్నరేళ్ల నుంచి ఉపాది, ఉద్యోగాలు లేక వేలాదిమంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారు. జగన్ రెడ్డి చెప్పినట్టు 2.30 లక్షల ఉద్యోగాలిస్తే వేలాదిమంది యువత ఆత్మహత్యలు చేసుకునే వారా? ఈ పాపం జగన్ రెడ్డిదే, ఆత్మహత్యలకు పాల్పడ్డ యువత కుటుంబాలకు జగన్ ఏం సమాధానం చెబుతారు? బాబు వస్తేనే జాబు వస్తుందన్న విషయం యువత గమనించాలి.వచ్చే ఎన్నికల్లో వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించి యువత సత్తా ఏంటో చూపాలని శ్రీరామ్ చినబాబు పిలుపునిచ్చారు.



## చంద్రబాబుకు అండగా ఉందాం..

# రాష్ట్రాన్ని కాపాడుకుందాం..!

**- భవిష్యతుకు గ్యారంటీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్**



**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** వచ్చే ఎన్నికల్లో మనమంతా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు అండగా ఉండి టీడీపీని అధికారంలోకి తీసుకువచ్చి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. శనివారం ఉదయం తూర్పు నియోజకవర్గం పరిధిలోని 20వ డివిజన్ పార్టీ కార్యాలయంలో డివిజన్ యూనిట్ ఇన్చార్జీలు, బూత్ కన్వీనర్లతో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడు ద్వారానే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. చంద్రబాబునాయుడు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు ప్రతి కుటుంబంలోని వారికి ఎంతో సహాయ పడతాయని చెప్పారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు అందాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు ఎలా అమలు చేయాలా అని కాకుండా ఏ చిన్నపాటి కారణాలు చూపించి పథకాలను నిలుపు చేద్దామా అనే ఆలోచనల్లో ఉన్నారని చెప్పారు. చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల వల్ల కుటుంబాల ఆర్థిక స్థితిగతులు పూర్తిగా మారతాయని చెప్పారు. ఏ కుటుంబానికి ఆ పథకాల వల్ల జరిగే లబ్ధిని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ గణాంకాల రూపంలో వివరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్ళి భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో అమలు చేసే సంక్షేమ పథకాల గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. జగన్మోహన్రెడ్డి చేస్తున్న విధ్వంస పాలనతో పాటుగా చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగే సంక్షేమ పాలన గురించి టీడీపీ నాయకులు వివరించాలని చెప్పారు. డివిజన్లో దొంగ ఓట్లను తొలగించడమే కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా చేరేలా బూత్ కమిటీ కన్వీనర్లు చూడాలని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు.ఈ కార్యక్రమంలో చింతా వెంకటేశ్వరరావు, గుండు శ్రీనివాసరావు, పొనుమోలు లక్ష్మీ, మహ్మద్ హాజీ, రేమాల సత్యనారాయణ మరియు పలువురు బూత్ ఇన్చార్జీలు పాల్గొన్నారు.

## అక్రమార్జనే లక్ష్యంగా పనిచేస్తున్న వైసీపీ ప్రభుత్వం

**- మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు**

**సఖినేటిపల్లి (చైతన్యరథం):** అక్రమ అర్జనే లక్ష్యంగా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పని చేస్తుందని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. క్లస్టర్ రెండు పరిధిలో, యూనిట్ 5 నందు కేశవదాసుపాలెం గ్రామంలో జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారాన్ని అవినీతికి అడ్డాగా మార్చుకుందని గొల్లపల్లి అన్నారు. అధికారంలోకి వచ్చిన నాటినుండి అక్రమాధ్యనే లక్ష్యంగా పనిచేస్తున్నారని ప్రజల నోట్లో మట్టి కొట్టి కేవలం 800 కోట్లకే సొంత తాబేదారులకు ఇసుక కాంట్రాక్టులు అప్పగించి ప్రజల దగ్గర దారుణంగా దోపిడి దొంగల మాదిరిగా ఇసుక వినియోగదారుల నుండి దోచుకుంటున్నారని, ఎన్నికల ముందు మద్యపాన నిషేధం చేస్తానని హామీ ఇచ్చి 60 రూపాయలు ఉంటే ఒక సీసా ను 200 రూపాయలకు అమ్ముతూ తన బినామీ డిస్టారీల దారుల నుండి మద్యాన్ని కొనుగోలు చేసి పేద, మధ్యతరగతి కుటుంబాల కష్టార్జితాన్ని దోపిడీ దొంగల మాదిరిగా ప్రభుత్వం దోచుకుంటుందని అన్నారు. భవన నిర్మాణ సామాగ్రి అయిన ఇనుము, సిమెంట్, కంకర వంటి సామాగ్రి ల వ్యవస్థాపకులను బ్లాక్ మెయిల్ చేసి బెదిరించి వారి నుండి దోపిడీ చేస్తున్నారని అన్నారు. నిత్యవసర వస్తువులను బ్లాక్ మార్కెట్ చేయించి వారి దగ్గర నుండి కోట్ల రూపాయల సొమ్మును లంచాల రూపంలో తీసుకుంటూ అత్యధిక ధరలకు అమ్ముకునే సౌలభ్యాన్ని ప్రభుత్వం కల్పించి ప్రజలను బలి పశువులు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో గంజాయి వంటి మాదకద్రవ్యాల అమ్మకాలు విచ్చలవిడిగా అమ్ముతూ యువతను తప్పుడు దోవ పట్టిస్తూ వారి జీవితాలను సర్వనాశనం చేస్తున్నారని ఇదే విధానం రాష్ట్రంలో కొనసాగితే రాష్ట్ర ప్రజలంతా రాష్ట్రం విడిచి వెళ్ళక తప్పదని, ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న వ్యాపారస్తులు దివాలా స్థితి లో ఉన్నారని, ఏ ఒక్క వ్యాపారస్తుడు సుఖమైన జీవితాన్ని గడపడం లేదని, ఆర్థిక సంక్షోభం లో కూరుకుపోయారని అన్నారు.



ఎన్ని దుర్మార్గాలను చేసైనా అయినా సరే మరలా అధికారం పొందాలని ఈ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రజలు తమ ఓటును తామే కాపాడుకోవాలని లేనిపక్షంలో రేపు రాబోయే ఎన్నికల్లో వైయస్సార్సీపి ప్రభుత్వానికి వ్యతిరేకులు అనుకున్న వారు ఓట్లు ఓటర్ లిస్ట్ నుండి గల్లంతు అయ్యే అవకాశం ఉందని, ఓటర్ లిస్టులో ప్రతి ఒక్కరు క్షుణ్ణంగా పరిశీలించుకుని ఓటు ఉందా లేదా అన్నది తెలుసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రజలపై ఉందని గొల్లపల్లి సూర్యారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ముప్పర్తి నాని, యెనుముల సత్యనారాయణ, చాగంటి స్వామి, బెల్లంకొండ సత్యనారాయణ, యెనుముల శ్రీధర్, యెనుముల రమణ, కట్రెడ్డి వెంకటేశ్వరరావు, చిట్టూరి సంతోష్, కడలి వెంకటరత్నం, కుంచె గంగచలం,గానాల వెంకటేశ్వర్లు, చెల్లుబోయిన చంద్రరావు, చిట్టూరి పాపారావు, శంకరగుప్తం వెంకట ముత్యం, యెనుముల బాబ్జి, యెనుముల కృష్ణారావు, చెల్లుబోయిన నాగరాజు, యెనుముల వెంకటేశ్వరావు, చెల్లుబోయిన పండు తదితరులు ఉన్నారు.

## కేశినేని భవన్ లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



**విజయవాడ (చైతన్యరథం):** భారత జాతీయోద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమం విజయవాడ పార్లమెంట్ సభ్యుని కార్యాలయం కేశినేని భవన్ నందు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం గొప్పతనాన్ని గుర్తుచేసుకుంటూ చిన్ననాటనే అరబిక్, పర్షియన్, టర్కిష్, ఉర్దూ భాషలలో ఆజాద్ మంచి పాండిత్యం సంపాదించారు. ఆయన తన 12వ ఏట 'నైరంగ్-ఎ-ఆలం' పత్రికను వెలువరించారు. ఆయన 13వ ఏటన అద్భుత సాహిత్య విమర్శను సృజియించి 'విద్యాగని, సలక్షణ శోభితుడు, మహాకవి, సాటిలేని విద్వాంసుడు'గా ప్రశంసలందుకున్నారు. 1904లో జరిగిన అఖిల భారత ముస్లిం విద్యా సదస్సులో, అఖిల భారత ముస్లిం పత్రికా సంపాదకుల సమావేశాల్లో పాల్గొనటంతో ఆజాద్ ప్రజా జీవితంలో ప్రవేశించారు. 1920 జనవరిలో మహాత్మాగాంధిని కలుసుకున్నాక తన విప్లవ బాటను వీడి అహింసా మార్గం చేపట్టారు. ఖిలాఫత్-సహాయనిరాకరణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొనటం ద్వారా జాతీయోద్యమంలో ప్రవేశించారు. ఆయన చివరివరకు వేర్పాటువాదాన్ని వ్యతిరేకించారు. విద్యాశాఖ మంత్రిగా విలక్షణమ్కెన విద్యా ప్రణాళికలను అమలుచేశారు. ఈనాడు అగ్రగామిగా వెలుగొందుతున్న అకడమిక్-సాంకేతిక విద్యా సంస్థలకు మౌలానా ఆజాద్ పునాదులు వేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ నాయకులు బేగ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాహిద్, రాష్ట్ర మైనారిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు షేక్ అమానుల్లాహ్ , తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు లింగమనేని శివరాం ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా కార్యాలయ కార్యదర్శి సారిపల్లి రాధాకృష్ణ , కార్యదర్శి బురా కనకారావు, పశ్చిమ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ హబీబ్ , తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు షేక్ హజరత్, పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు రాళ్లపూడి మాధవ , అనిల్, సురేష్, రాజ తదితరులు నివాళులర్పించడం జరిగింది.

## ఎవరైనా సమస్యలపై రోడ్ల మీదకు వస్తే అరెస్టు చేస్తున్న వైసీపీ ప్రభుత్వం

**- దుర్మార్గంగా వ్యవహరిస్తున్న జగన్‌రెడ్డి**
**- మరోసారి అవకాశం ఇవ్వొదంటున్న ఇంటూరి**
**- బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించిన ఇంటూరి నాగేశ్వరరావు**

కందుకూరు (చైతన్యరథం): ఈ ప్రభుత్వంలో కనీసం సమస్యలు చెప్పుకునే అవకాశం ఇవ్వడం లేదని, ఎవరైనా సమస్యలపై రోడ్లమీదకు వస్తే అరెస్టు చేసి జైల్లో పెడుతున్నారని... ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్న జగన్మోహన్ రెడ్డికి మరోసారి అవకాశం ఇవ్వొద్దని ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. పట్టణంలోని 14వ వార్డు శ్రీనగర్ కాలనీ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. పార్టీ మినీ మేనిఫెస్టోలోని తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి,



ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఉచిత బస్సు ప్రయాణం, బీసీలకు రక్షణ చట్టం, అన్నదాతలకు ఆర్థిక సహాయం, యువతకు ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగ భృతి, ఇంటింటికి సురక్షిత నీటి సరఫరా అంశాలను స్థానికులకు ఆయన వివరించారు. కాలనీలో పర్యటిస్తున్న నాగేశ్వరరావుకి అక్కడ ప్రజలు మంచినీటి పైపులైను లీకేజీ వలన, మురుగునీరు పైప్ లైన్ లోకి వెళ్తుందని ఆ నీరు త్రాగవలసి వస్తుందని ఎవరు చెప్పిన పట్టించుకోవట్లేదు వాపోయారు.. గత ప్రభుత్వంలో లాగా అందరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాలంటే... రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు గుమ్మడి బ్రహ్మయ్య స్థానిక నాయకులు దార్ల శ్రీను, దార్ల మాలకొండయ్య, పోలయ్య, దార్ల వెంకటేశ్వర్లు, కాకుమాని మాల్యాద్రి, మల్లెబోయిన ప్రసాద్, గుమ్మడి శివ, తూపిలి వెంకటరావు, గల్లా రాధాకృష్ణ, గళ్ళ హరి, గోలి ఏడుకొండలు, యల్లంటి మాల్యాద్రి, కోటపురి శీను, బెంగళూరి సుధాకర్, బాబి, అజయ్, వెంకట్రావు, చక్రవర్తి, సాయి అశోక్, చెంచు కృష్ణయ్య, బలరాం రాజు, వెంకట్రావు, మాధవ పార్టీ నాయకులు కంద్రా మాల్యాద్రి, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, వడ్డెళ్ళ రవిచంద్ర, బెజవాడ ప్రసాద్, రావి వెంకటేశ్వర్లు, షేక్ మున్నా, పులి నాగరాజు, సయ్యద్ జియావుద్దీన్, షేక్ కరిముల్లా, మచ్చా మనోహర్, గౌస్ బాషా, గుమ్మా శివ, మచ్చ మనోహర్, మనికే మాల్యాద్రి, లింగాబత్తిన మాల్యాద్రి ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అమలుకాని నోటిఫికేషన్లతో

# మరోసారి నిరుద్యోగులను మోసం చేస్తున్న జగన్

**- ఎన్నికల వేళ మోసపూరిత గారెడీ లెక్కలు**
**- ప్రభుత్వ చర్యకు నిరసనగా రిక్షా తొక్కి వినూత్నరీతిలో ఆందోళన**
**- గుంటూరులో తెలుగుయువత ఆధ్వర్యంలో నిరసన**



**గుంటూరు (చైతన్యరథం):** వైసీపీ ప్రభుత్వం అమలుకు నోచుకోని నోటిఫికేషన్లు అంటూ ఎన్నికల మోసపూరిత గారెడీలు ఆపి రాష్ట్రంలో వివిధ శాఖల్లో కాళీ పోస్టులను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేసి నిరుద్యోగుల వయోపరిమితి కోల్పోకుండా ఆదుకోవాలి లేకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తామని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ హెచ్చరించారు. గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రిక్షాలు తొక్కుతూ జాబ్ క్యాలెండరు ఖాళీ పోస్టుల భర్తీ కోరుతూ నిరుద్యోగులతో తెలుగు యువత వినూత్న నిరసన తెలిపారు. తెలుగుయువత నేతలు చేపట్టిన నిరసనను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఒక్కసారిగా అక్కడ ఉద్రిక్తత చోటుచేసుకుంది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా జాబ్ క్యాలెండర్ డిమాండ్ చేస్తూ అమలుకాని నోటిఫికేషన్లతో మరోసారి నిరుద్యోగులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వ మోసపూరిత వైఖరికి నిరసనగా గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు రిక్షాలు తొక్కుకుంటూ తెలుగుయువత నిరుద్యోగులు తరలివచ్చారు. పోలీసుకు రిక్షాల ప్రదర్శనను అడ్డుకొని కలెక్టర్ కార్యాలయానికి వెళ్లనివ్వకుండా నిలిపివేసినప్పటికీ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుటే జాబు క్యాలెండరు ఇవ్వాలని ఖాళీ పోస్టులు భర్తీ చేసి రోస్టర్ విధానాన్ని పాటించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ... రాగద్వేషాలకు అతీతంగా పాలన చేస్తామని ప్రమాణం చేసిన ముఖ్యమంత్రి కేవలం రాగ ద్వేషాలకు రాజకీయ కక్షలకు ప్రాధాన్యమిస్తూ యువత నిరిద్యోగులకి భవిష్యత్ మీద భరోసా కల్పించటంలో పూర్తిగా విఫలమయ్యి ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ మెగా డిఎస్సిలు ఇస్తామని ఇప్పటికి మూడు జనవరిలు పోయినా గతంలో వదిలిన జాబులు లేని ఫేక్ జాబ్ క్యాలెండర్ లో అరకకూరగా ఇచ్చిన నోటిఫికేషన్ల భర్తీ ఇప్పటికి జరగకపోగా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మరలా ఏపీపీఎస్సి ద్వారా నోటిఫికేషన్లంటూ ప్రకటన చేపించి మరో గారెడికి తేర లేపారని అన్నారు. నేడు రాష్ట్రంలో నిరుద్యోగులు మీరు నాలుగేళ్లుగా ఖాళీ పోస్టులో భర్తీ చేస్తారని ఎదురు చూసి చూసి వయోపరిమితి కోల్పోతున్నారని ఉద్యోగాల నియామక ప్రక్రియ ఆలస్యమయ్యేకొద్దీ కొందరు నిరుద్యోగులకు వయసు రీత్యా అనర్హులవుతున్నారు. ఈ నేపథ్యంలో 34 ఏళ్ల వయోపరిమితిని 42 ఏళ్లకు పెంచుతూ తీసుకున్న ప్రభుత్వ నిర్ణయం గడువు ఈఏడాది సెప్టెంబర్ 30 వ తేదితో ముగిసింది. ఈ వెసులుబాటు వచ్చే ఏడాది సెప్టెంబర్ దాక పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది కానీ క్యాలెండర్లో ప్రకటించిన ప్రకారం నోటిఫికేషన్ లేనందున వయోపరిమితిని 44 ఏళ్లకు పెంచాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. కావున వెంటనే రాష్ట్రంలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న 66,309 ఖాళీ పోస్టులను అమలు కానీ నోటిఫికేషన్లతో కాకుండా యుద్ధ ప్రాతిపదికన భర్తీ చెయ్యాలని లేకుంటే నిరుద్యోగుల పక్షాన ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా బాబు, ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదవ్,కొల్లిమర్ల రాము, కొండెపు శేఖర్ బాబు, అధికార ప్రతినిధులు సింగు గోపి,షేక్ షకూర్, కార్యనిర్వాహక కార్యదర్శులు షేక్ రషీద్,బొక్కా లక్ష్మణ్,మన్నెం శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల అభ్యున్నతే లక్ష్యంగా రౌండ్ టేబుల్ సమావేశాలు

**- నెల 15వ తేదీ జరిగే బిసి రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి**
**- చర్చించాల్సిన అంశాలపై కొనకళ్ళ నారాయణ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం**



**మచిలీపట్నం (చైతన్యరథం):** బీసీల అభివృద్ధి, అభ్యున్నతి లక్ష్యంగా ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశాలకు సంబంధించి మచిలీపట్నం పార్లమెంటు టీడీపీ కార్యాలయంలో పార్లమెంటు అధ్యక్షులు కొనకళ్ళ నారాయణ ఆధ్వర్యంలో, బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. రౌండ్ టేబుల్ సమావేశం లక్ష్యాలు, అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. జగన్ రెడ్డి పాలనలో బీసీలు ఓటర్లుగా మిగిలిపోతున్నారు. దాడులు దౌర్జన్యాలతో బీసీలను బతకడమే కష్టం అనేలా చేశారు. బీసీల నిధులు లాక్కుని, ఉద్యోగాలు లాక్కుని, పదవులు దూరం చేసి దుర్మార్గంగా వ్యవహరించారు. ఇలాంటి దుర్మార్గపు పాలనలో బీసీలకు భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. మచిలీపట్నంలో చేపట్టే రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ కులాలను, కుల సంఘాలను, ప్రతిపక్ష పార్టీలను ఐక్యం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వ కార్యదర్శి బొడ్డు వేణుగోపాలరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా బీసీ రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహిస్తున్నారని అన్నారు. బీసీల అభ్యున్నతే ద్యేయంగా నిర్వహిస్తున్న ఈ సమావేశాలను పార్టీలకు అతీతంగా జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహ కార్యదర్శులు కొనకళ్ళ జగన్నాథరావు (బుల్లయ్య),బచ్చుల బోసు, రాళ్ల కొట్టు రాము,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు నేరుసు కాశీ విశ్వనాథ్, సగర సాధికారక కన్వీనర్ జంపన శ్రీనివాసరావు, శిష్ట కరణం సాధికారక కన్వీనర్ అక్కు మహంతి రాజా, మొర్ల ప్రసాద్ పీత గోపీచంద్ కాగిత గోపాల్ రావు ,లంకె నారాయణ ప్రసాద్, షేక్ బాలాజీ జిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తిన దాసు కొండవీటి శివయ్య,శొంఠి శివరామ ప్రసాద్,గోకుల శివ, సంఘపు రంగారావు సూర్యనారాయణ ఒడుగు తులసీరావ్ గౌరీ శంకర్ ని తదితర బీసీ ముఖ్య నాయకులందరు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి టీడీపీలోకి వలసలు



**- తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తామంటూ ముందుకు**
**- వర్ల కుమార్ రాజా సమక్షంలో టీడీపీలో చేరిన 50 కుటుంబాలు**

**పామర్రు (చైతన్యరథం):** రాష్ట్రంలో జరుగుతున్న అనైతిక పాలనను ఎదురించి, ఎండగట్టడమే ధ్యేయంగా సుమారు 50 కుటుంబాలు వైసీపీ నుండి టీడీపీలో చేరాయి. పామర్రు పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన 50 కుటుంబలు పామర్రు ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. నాలుగున్నరేళ్ల జగన్ రెడ్డి పాలనంతా అవినీతి, అరాచకం తప్ప ప్రజలకు పైసా మేలు జరగలేదు. ఇలాంటి దగాకోరు ప్రభుత్వాన్ని నేల కూల్చి ప్రజాస్వామ్యబద్ధంగా పని చేసే తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుని తీరుతామని, ఆ మహాయజ్ఞంలో తామవంతు శక్తివంచన లేకుండా పని చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వర్ల కుమార్ రాజా కండువా కప్పి అందరినీ పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ విధానాలు, చేసిన అభివృద్ధే ఇలాంటి చేరికలకు నిదర్శనం అని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంతెన రామాంజనేయులు, వల్లూరుపల్లి గణేశ్, దగ్గుపాటి ఫణి, నందేపు. నాగేంద్ర, వెంకటేశ్వరమ్మ, దాలిపర్తి ప్రసాద్, వీరంకి వెంకటేశ్వర రావు, కేదరేశపల్లి, శ్రీను, పానుగంటి. సందీప్, ప్రసన్న, రామకోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో అక్రమాలను అడ్డుకోవాలి



**- కోవెలమూడి రవీంద్ర(నానీ)**

**గుంటూరు పశ్చిమ (చైతన్యరథం):** వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీ గెలుపు కోసం ఓటరు జాబితాల్లో అక్రమాలకు పాల్పడుతుందని ప్రజలు, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) సూచించారు. శనివారం 35వ డివిజన్ కార్పొరేటర్ ఈరెంటి వర ప్రసాద్ ఆధ్వర్యంలో పట్టాభిపురం స్వామి థియేటర్ వద్ద ఓటర్ నమోదు మరియు పరిశీలన కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని సందర్శించి విలేకరులతో మాట్లాడారు.

గెలుపు కోసం రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ మూకలు వేల కొద్ది దొంగ ఓట్లను నమోదు చేయించిందని, ఓటరు జాబితాల్లో అర్హుల పేర్లు, ప్రతిపక్ష పార్టీల కార్యకర్తల పేర్లు తొలిగించి, అనర్హుల ఓట్లు చేర్పించి, అక్రమాలకు తెరతీసిందని, టీడీపీ శ్రేణులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి అక్రమాలను అడ్డుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పరిశీలకులు సింహాద్రి కనకాచారి,డివిజన్ అధ్యక్షుడు పెంద్యాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



వడిశలేరు గ్రామంలో జరిగిన తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఆళ్ల గోవింద్ జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయసినరాజమహేంద్రవరం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు మాజీ మంత్రి కె.ఎస్ జవహర్. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ ఇన్ఛార్జ్ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోపాలపురం నియోజకవర్గ ఇన్ఛార్జ్ మద్దిపాటి వెంకట రాజు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వినాశక పాలన పోయి.. సంక్షేమ, అభివృద్ధి పాలన రావాలి

**- చంద్రబాబు అధికారంలోకి వస్తే.. ఇచ్చిన ప్రతి హామీని నేరవేస్తాం**
**- భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత**

**రాప్తాడు (చైతన్యరథం):** రాష్ట్రంలో వినాశక పాలన పోయి సంక్షేమ, అభివృద్ధి పాలన కావాలని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో 3వ రోజు బాబు ష్యూరిటీ - భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఇంట్లో ఎంత మంది ఉన్నారు.. వారు ఏ ఏ పథకానికి అర్హులు అన్నది చెప్పారు. టీడీపీ ప్రకటించిన ఆరు పథకాల్లో ఏ పథకానికి అర్హులన్నది వివరించారు. అలాగే ప్రస్తుతం ప్రభుత్వంలో ఏఏ పథకాలు వస్తున్నాయి.. రాకపోతే.. ఎందుకు రాలేదన్నది ఆరా తీశారు. చాలా చోట్ల అన్ని అర్హతలు ఉన్నా.. ఏదో ఒక కారణం చూపుతూ పథకాలు ఇవ్వడం లేదని సునీత దృష్టికి తీసుకెళ్లారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు అన్ని ఆలోచించి ఆరు అద్భుతమైన పథకాలు మ్యానిఫెస్టోలో పెట్టారని.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఈ పథకాలు అందుతాయన్నారు. ముఖ్యంగా మహిళలకు ప్రతి నెల 1500 ఆర్థిక సాయం, ఇంట్లో ఎంత మంది పిల్లలున్నా వారికి అమ్మకు వందనం పేరుతో ఆర్థిక సాయం, ప్రతి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వంటివి ఉన్నాయన్నారు. నిరుద్యోగులకు ప్రతి నెల 3వేల భృతి ఇవ్వడంతో పాటు ఉద్యోగ కల్పన కోసం నిర్దిష్టమైన ప్రణాళికతో వెళున్నట్టు చెప్పారు. ప్రజలకు మంచి చేయాల్సిన ఈ ప్రభుత్వం.. ప్రతిపక్షాలపై కక్ష సాధింపులకు పరిమితమైందన్నారు. ఈ నాలుగున్నరేళ్లలో ఎలాంటి అభివృద్ధి జరగకపోగా.. ఉన్నది కాస్త పోయే పరిస్థితి వచ్చిందన్నారు. ఇలాంటి అన్ని అంశాలను ప్రజలు గమనించాలన్నారు. ఈ సందర్భంగా



చెన్నేకొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన బన్యాల సూరి, హరి, లత, మాడెం ఓబిరెడ్డి, ఓబుగారి ఆంజనేయులు, మాడెం సరోజమ్మ, మాడెం శ్రీనివాస రెడ్డి తదితరులు స్థానిక తెదేపా మండల నాయకుల ఆధ్వర్యంలో, పరిటాల సునీత సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరగా సునీత తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా వారిని పార్టీలోకి ఆహ్వానించి పార్టీ మీకు అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది.

# అరవిందన్నా...అఖండ మెజార్టీతో గెలిపిస్తాం..

- అందరివాడు... ఆత్మ బంధువు ...అరవిందన్నను గెలిపించుకుంటామంటున్న పేట ప్రజలు
- జననీరాజనం మధ్య డాక్టర్ చదలవాడ అరవింద బాబు
- 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ'యాత్ర

**నరసరావుపేట (చైతన్యరథం) :** ప్రజల అభ్యున్నతి,నియోజకవర్గ అభివృద్ధి కోసం అమర్నిశలు శ్రమించే అరవిందన్నా...నిన్ను గెలిపించుకుని తీరతామంటున్న ప్రజల ఆదరాభిమానాల మధ్య నరసరావుపేటలో డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆద్వర్యంలో 'బాబు ష్యూరీరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం కొనసాగింది. నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో నియోజకవర్గానికి పైసా ప్రయోజనం లేకపోయిందని, ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి దోపిడీ పై ఉన్న శ్రద్ధ అభివృద్ధి పై లేకుండా పోయిందని 19వ వార్డులోని అరవండల్ పేట ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ... నియోజకవర్గాన్ని అభి వృద్ధి పథంలో నడిపించి, ప్రజల రుణం తీర్చుకోవడమే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చానని పేర్కొన్నారు. ప్రజాజీవితంలోకి వచ్చాక ప్రజలే కుటుంబ సభ్యులుగా,ఏం చేసినా వారి అభ్యున్నతి కోసమే చేయాలనే ధృఢ సంకల్పం ఉన్నపుడే ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. దొంగ ఓట్లతో అధికారంలోకి రావాలని చూసే నాయకులు ప్రజాస్వామ్యాన్ని ఏ విధంగా కాపాడుతారని ప్రశ్నించారు. నియోజకవర్గంలోని ప్రజల ఆస్తులకు రక్షణ లేని పరిస్థితి సృష్టించిన వ్యక్తి ప్రజాప్రతినిధిగా ఉండే అర్హత ఉందా అని నిలదీశారు.సమస్యల పై గొంతు వినిపించే బడుగు బలహీనవర్గాల ప్రజల గొంతు నొక్కే ప్రభుత్వాన్ని తొక్కి పట్టి నారతీయాల్సిన అవసరం



ఏర్పడిందని పిలుపునిచ్చారు.చంద్రబాబు నాయుడు 40 సంవత్సరాలుగా ప్రజా జీవితంలో ఉంటూ...ప్రజల కోసమే అహర్నిశలు శ్రమించారు అన్నారు. వారి స్ఫూర్తికి,దూర దృష్టికి నేటి హైదరాబాద్ నగరం నిలువెత్తు నిదర్శనం,అదే స్థాయిలో ఆంధ్ర రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రిగా గెలవాల్సిన అవసరం ఉందన్నారు.అదే సమయంలో బడుగు,బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు,స్వయం ఉపాధి సాకారమైనపుడే వారు అభివృద్ధి చెందుతారన్నారు.పేదలు పేదలుగా మిగిలిపోకూడదనే లక్ష్యంతోనే చంద్రబాబు పూర్ టు రిచ్ అనే వినూత్న కార్యక్రమానికి రూపకల్పన చేశారన్నారు.జగన్ రెడ్డి సంపద సృష్టించకపోగా...ఉన్న సంపదను తాకట్టు పెట్టి,ప్రజల సంపదను దోచుకుంటున్నాడని ఎద్దేవా చేశారు.చంద్రబాబు అమరావతి లాంటి సంపద సృష్టించారు.దాని ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రజలకు పంచే మహత్తర కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నారని,అలాంటి చంద్రబాబును గెలిపించుకోవడం ద్వారా మాత్రమే రాష్ట్రం అభివృద్ధి మార్గంలో అడుగులు వేస్తుందని డాక్టర్ చదలవాడ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేశంలో విద్యా విధానాల సంస్కరణలకు పునాది మౌలానా అబ్దుల్ కలామ్

- మొహమ్మద్ నసీర్

**గుంటూరు (చైతన్యరథం) :** జాతీయ విద్యా దినోత్సవం, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం టీడీపీ కార్యాలయంలో ఆ మహనీయుని చిత్రపటానికి మైనార్టీ నాయకులతో కలిసి గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మొహమ్మద్ నసీర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ... విద్యావేత్త, స్వాతంత్ర సమరయోధుడు దేశంలో విద్యా విధానాల సంస్కరణలకు పునాది వేసిన మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణం అని స్వతంత్ర భారతదేశనికి విద్యాశాఖ మంత్రిగా సుదీర్ఘ కాలం పాటు పనిచేశారని దేశంలో ఎన్నో విద్యా సంస్థలను మెడికల్ కాలేజీలను, ఇంజనీరింగ్ సంస్థలను నిర్మించడంలో అబ్దుల్ కలాం కృషి ఎంతో ఉందని ప్రతి ఒక్క విద్యార్థి ఆయన స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో నడవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు పఠాన్ జమీర్, హుస్సేన్, నాయబా, హఫీజ్, ఆన్వర్ మున్వర్, ఖలీల్, రెహమాన్, ఖుద్దూస్ తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల వారిని ఇబ్బందులకు గురిచేస్తున్న వైసీపీ ప్రభుత్వం : మాజీ ఎమ్మెల్యే వర్మ



**పిఠాపురం (చైతన్యరథం):** జగన్ పాలనలో నిత్యావసర, విద్యుత్ ఛార్జీలు భాదుడు, పెరిగిన వంట గ్యాస్, అన్ని రంగాలు, వర్గాలు వారిని ఇబ్బందులకు ఎలా గురి చేశారో మాజీ ఎమ్మెల్యే వర్మ వివరించారు. వర్మ అధ్యక్షతన నేడు భవిష్యత్తుకు గ్యారంటీ, మన ఇంటికి మన వర్మ ఆశీర్వదిద్దాం కార్యక్రమంలో భాగంగా ఉప్పాడ గ్రామంలో నాయకర్ కాలనీ, కొత్తపట్నం పేటలలో ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ పథకాలు వివరించారు. అదే విధంగా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మత్స్యకారులందరికి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగనే అన్నీ విధాలుగా ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. మత్స్యకారులుకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బోట్లు, వలలు, ఆయిల్ ఇంజిన్ మరియు సబ్సిడీ పై ఆయిల్ కార్డులు, మత్స్యకారులుకు ఉపయోగ పడేలా మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్స్ నిర్మాణం, వేట సమయంలో ప్రమాద సాత్తు మరణించిన వారికి చంద్రన్న భీమా కింద 5 లక్షలు ప్రోత్సహం అందించే వారమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్న బేతపూడి వైసీపీ పార్టీలో తీవ్ర అసమ్మతి



- నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో టీడీపీ కండువా కప్పుకున్న 30 మంది వైసీపీ నాయకులు

**బాపట్ల (చైతన్యరథం):** వైసిపి పార్టీలో తమకు తీవ్ర అన్యాయం జరిగిందని , ఎటువంటి అభివృద్ధికి నోచుకోని గ్రామాలుగా తమ నివాస స్థలాలు మిగిలిపోయాయని, అభివృద్ధికి దార్శినికుడు, ప్రత్యక్షంగా 3 వేల కుటుంబాలకు పరోక్షంగా కొన్ని వేల కుటుంబాలకు తన పరిశ్రమల ద్వారా జీవనాధారమైన నరేంద్ర వర్మ కే పూర్తి మద్దతు ఇస్తామని జరగబోయే ఎన్నికల్లో నరేంద్ర వర్మను అఖండ మెజార్టీతో గెలిపించి నియోజక వర్గ ప్రజలందరికీ మంచిని చేసే ఎమ్మెల్యేగా నిలబెడతామని జయహో నరేంద్ర వర్మ అంటూ ముక్తకంఠంతో బాపట్ల టిడిపి పార్టీ కార్యాలయంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ శుభ సందర్భంగా బాపట్ల నియోజకవర్గ అసెంబ్లీ బాధ్యుడు నరేంద్ర వర్మ మాట్లాడుతూ.... తెలుగుదేశం పార్టీ అంటేనే అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ అని... చిన్న బేతపూడి వైసిపి నాయకులకు టీడీపీ కండువా కప్పి భవిష్యత్తుకు భరోసా కల్పిస్తూ తమ పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు ముక్కామల సాంబశివరావు, గుడిపల్లి సాంబశివరావు,రాజ్ గోపాల్ రెడ్డి, డి.అప్పన్న, శరత్ ,చంద్ర ,రాజశేఖర్, కిరణ్, నాని, రవి, జగదీష్, విజయ్ ,ఏసు, చరణ్ రాజు, అలేఖ్య, సునీత, తేజ, మహేశ్వరి, రాధా, అనసూరి, సాలమ్మ, అనిత, మానస, సంజన, మౌనిక, గోపి,షమ్మి, లక్ష్మీ ,జ్యోతి ,సంధ్య, దీనమ్మ, అనిల్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదిరులు పాల్గొన్నారు

# చంద్రబాబు నాయకత్వంతోనే ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్‌కు గ్యారెంటీ

- కోవెలమూడి రవీంద్ర

**గుంటూరు (చైతన్యరథం):** టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు నాయకత్వంతోనే ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్‌కు గ్యారెంటీ అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర తెలిపారు. శనివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 28వ డివిజన్ సీతమ్మ కాలనీలో బాబుతో భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా టీడీపీ మినీ మేనిఫేస్టోను ప్రజలకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ.... పేదలను సంపన్నులను చేసే బాధ్యత చంద్రబాబుదేనని తెలిపారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 అందిస్తామని, తల్లికి వందనం పేరున ఇంటిలో ఎంతమంది పిల్లలుంటే అంత మందికి సంవత్సరానికి రూ.15 వేలు ఇస్తామని చెప్పారు. అన్నదాత పథకం కింద ప్రతిరైతుకు రూ.20వేలు ఆర్థికసాయం ఉంటుందన్నారు. రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు వైసీపీ పాలనలో చిన్నాభిన్నమయ్యాయన్నారు. తప్పుడు హామీలతో



అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ప్రజలకు మోసంచేస్తోందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి ప్రజలకు దూరం చేయాలనుకుంటోందన్నారు. రానున్న ఎన్నికల్లో దీనికి తగిన మూల్యం చెల్లించు కుంటుందని తెలిపారు. ప్రజలు గట్టిగా గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

# బీద రవిచంద్రతో సమావేశమైన రాష్ట్ర ఎస్టీ సెల్ నేతలు

**నెల్లూరు (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రయాదవ్‌ను మాగుంట లే అవుట్ నందు గల ఆయన నివాసంలో కలిసిన రాష్ట్ర గిరిజన నాయకులు, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షురాలుగా నూతనంగా నియమితులైన కత్తి పద్మ నేతృత్వంలో గిరిజన నేతలు బీద రవిచంద్రను సన్మానించారు. గ్రామస్థాయిలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు, గిరిజనులను వైసీపీ ప్రభుత్వం చేస్తున్న మోసాల పట్ల ప్రజలను చైతన్యవంతులను చేయాలని గిరిజన నేతలకు బీద రవిచంద్ర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపి కావలి నియోజకవర్గ ఇన్చార్జి మాలేపాటి సుబ్బా నాయుడు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శులు మొగిలి.కల్లయ్య, కుడుముల గోపాల్,



తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు సుబ్బయ్య, అధికార ప్రతినిధి కళావతి మరియు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో ఎన్నో అక్రమాలను కళ్లారా చూశాం

- టీడీపీ ఇంచార్జి మాదినేని ఉమామహేశ్వర నాయుడు

కళ్యాణదుర్గం ((చైతన్యరథం): ఈ నాలుగున్నర ఏళ్ల వైసీపీ పాలనలో ఎన్నో అక్రమాలను కళ్లారా చూశామని కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు అన్నారు. నియోజకవర్గ పరిశీలకులు నాగేశ్వర్ యాదవ్ తో కలిసి కళ్యాణదుర్గం పట్టణం లో బాబు ష్యూరిటీ – భవిష్యత్తు కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం పట్టణంలో 8,13,22 వ వార్డులలో ఇంటింటికీ వెళ్ళి బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు కు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అక్రమాలపై స్వంత వైసీపీ పార్టీ నేతలే ఛీదరించుకునే స్థాయికి వచ్చారని విమర్శించారు. చంద్రబాబు పాలనకు ప్రజలు స్వాగతం పలుకుతున్నారన్నారు. మనమందరం సమిష్టిగా వైసీపీ ప్రభుత్వం పోరాటం చేస్తూ చంద్రన్న రాజ్యం స్థాపనకు కృషి చేద్దాం అంటూ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ లు, మాజీ ప్రజా ప్రతినిధులు,ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# భార్యను చూసేందుకు ఇంటికి వెళ్లిన సిసోడియా

- కోర్టు అనుమతితో.. జైలు నుంచి ఇంటికి వెళ్లిన సిసోడియా
- ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ మాత్రమే..
- విచారణ నెమ్మదిగా సాగితే.. మూడు నెలల్లోపు సిసోడియా మళ్లీ బెయిల్ కోసం దరఖాస్తుకు అర్హత



**న్యూఢిల్లీ :** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసుల్లో అరెస్టైన ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి, ఆమ్‌ఆద్మీ పార్టీ నేత మనీష్ సిసోడియా శనివారం జైలు నుంచి బయటకు వచ్చారు. అనారోగ్యంతో ఉన్న తన భార్యను చూసేందుకు మధురా రోడ్డులోని నివాసానికి వెళ్లారు. మనీలాండరింగ్ కేసులో తీహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న సిసోడియా కోర్టు అనుమతితో శనివారం ఉదయం 10 గంటలకు ఇంటికి చేరుకున్నారు. సాయంత్రం 5 గంటల వరకూ ఆయన తన భార్యతోనే ఉండనున్నారు. కాగా, భార్య అనారోగ్యంతో ఉందని తనను కలుసుకునేందుకు అనుమతించాలంటూ సిసోడియా గతంలో కోర్టుకు విన్నవించుకున్న విషయం తెలిసిందే. తన భార్యను కలుసుకునేందుకు 5 రోజులపాటు అనుమతి ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నారు. శుక్రవారం దీనిపై విచారణ చేపట్టిన ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు సిసోడియాకు అనుమతి ఇచ్చింది. శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ ఇంట్లో తన భార్యను కలిసేందుకు అనుమతిచ్చింది. అయితే, ఎలాంటి రాజకీయ సమావేశాలు, ప్రసంగాలు నిర్వహించరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే శనివారం ఉదయం సిసోడియా జైలు నుంచి ఇంటికి చేరుకున్నారు. సాయంత్రం తిరిగి జైలుకు వెళ్లిపోనున్నారు.

ఢిల్లీ లిక్కర్ పాలసీ కుంభకోణంతో మనీష్ సిసోడియాకు సంబంధం ఉన్నట్లు ఆరోపణలు రావడంతో ఏడాదిన్నర క్రితం సీబీఐ, ఈడీ అధికారులు సిసోడియాను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. లిక్కర్ స్కామ్ కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ), ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రెండూ విచారిస్తున్నాయి. ఈ క్రమంలో మనీష్ సిసోడియాను రెండు దర్యాప్తు సంస్థలకు చెందిన అధికారులూ ప్రశ్నిస్తున్నారు.

మరోవైపు అవినీతి, మనీలాండరింగ్ కేసుల్లో సిసోడియాకు బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. గతంలో సిసోడియా దాఖలు చేసిన రెండు వేర్వేరు బెయిల్ దరఖాస్తులపై అక్టోబర్ 17న తీర్పును రిజర్వ్ చేసిన న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, ఎస్వీఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం.. అక్టోబర్ 30న తీర్పు వెలువరించింది. ఈ కేసుకు సంబంధించిన కొన్ని ఆధారాలను ఈడీ తమకు అందించినట్లు కోర్టు తెలిపింది. లిక్కర్ స్కామ్‌లో రూ.338 కోట్ల నగదు బదిలీకి సంబంధించి ఈడీ కొన్ని ఆధారాలను చూపించినట్లు దేశ అత్యున్నత న్యాయస్థానం వెల్లడించింది. ఇక ఈ లిక్కర్ స్కామ్ కేసులో విచారణను పూర్తి చేసేందుకు ఈడీకి సుప్రీంకోర్టు 6 నుంచి 8 నెలల సమయం ఇచ్చింది. విచారణ నెమ్మదిగా సాగితే.. మూడు నెలల్లోపు సిసోడియా మళ్లీ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు అర్హత పొందుతారని సుప్రీం పేర్కొంది.

# హర్యానాలో దారుణం..

- కల్తీ మద్యం తాగి 19 మంది మృతి

**చండీఘడ్ :** హర్యానాలో కల్తీ మద్యం తాగి 19 మంది మృతిచెందారు. యమునానగర్, అంబాలా జిల్లాలో ఉన్న కొన్ని గ్రామాల్లో ఈ మరణాలు నమోదు అయ్యాయి. దీంతో స్థానిక గ్రామస్థులు ఆందోళన చేపట్టారు. లిక్కర్ డీలర్లపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఈ ఘటనతో లింకున్న ఏడు మందిని పోలీసులు అరెస్టు చేశారు. మందేబరి, పంజెతో కా మజ్రా, పూస్‌ఘర్, సరన్ గ్రామాల్లో మరణాలు సంభవించాయి. మనోహర్ లాల్ ఖట్టర్ ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ వైఖరిని ప్రతిపక్ష పార్టీలు ఖండించాయి. ప్రస్తుతం పోలీసులు అనేక ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. అంబాలా జిల్లాలో యూపీకి చెందిన ఇద్దరు కార్మికులు గురువారం కల్తీ మద్యం తాగి మరణించారు. ఓ నిషేధిత ఫ్యాక్టరీలో తయారు చేస్తున్న మద్యానికి చెందిన సుమారు 200 డబ్బాలను పోలీసులు సీజ్ చేశారు. లిక్కర్ తయారీకి వాడిన వస్తువులను కూడా స్వాధీనం చేసుకున్నారు.



# ప్రపంచ రికార్డుకు ముస్తాబైన అయోధ్య నగరం

**- ఒకేసారి 25 లక్షల దీపాలు వెలిగించి రికార్డు సృష్టించేందుకు సిద్ధం -**




**యూపీ :** దీపావళి వేడుకలకు ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య నగరం ముస్తాబైంది. ఒకేసారి లక్షలాది దీపాలు వెలిగించి ప్రపంచ రికార్డు సృష్టించేందుకు సిద్ధమైంది. ఏటా దీపావళి పర్వదినానికి ముందు రోజు అయోధ్యలోని సరయూ నదీ తీరంలో 'దీపోత్సవ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. ఏటాలానే ఈ ఏడు కూడా ఈ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేశారు. మొత్తం 51 ఘాట్‌లలో ఒకేసారి 25 లక్షల దీపాలు వెలిగించేందుకు ఏర్పాట్లు చేశారు. శనివారం సాయంత్రం 6:30 గంటలకు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్.. సరయూ హారతి ఇస్తారు. అనంతరం నది ఒడ్డున దీపోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. మొత్తం 25 వేల మంది వాలంటీర్లు ఒకేసారి 25 లక్షల దీపాలను వెలిగించ నున్నారు. ఈ కార్యక్రమానికి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమాన్ని మొత్తం డ్రోన్ కెమెరాలతో చిత్రీకరిస్తూ దీపాలను లెక్కించనున్నారు. ఈ దీపోత్సవానికి అన్ని శాఖల మంత్రులు, ప్రభుత్వ అధికారులు హాజరుకానున్నారు. కార్యక్రమం అనంతరం లేజర్ షో ఏర్పాటు చేశారు.

# దాల్ సరస్సులో అగ్ని ప్రమాదం..

- ముగ్గురు విదేశీ పర్యాటకులు మృతి



**శ్రీనగర్ :** ప్రముఖ పర్యాటక కేంద్రమైన దాల్ సరస్సులో శనివారం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. జమ్మూ-కశ్మీర్‌లోని దాల్ సరస్సులో ఉన్న ఐదు హౌస్‌బోట్‌లు కాలి బూడిదయ్యాయి. ఈ ఘటనలో ముగ్గురు విదేశీ పర్యాటకుల మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. ఘాట్ నంబరు 8 వద్ద నిలిపి ఉంచిన ఓ హౌస్ బోట్‌లో ఆకస్మికంగా మంటలు చెలరేగడంతో ఈ ప్రమాదం సంభవించింది. తొలుత ఓ బోట్‌లో మంటలు వేగంగా వ్యాప్తి చెంది... పక్కనే ఉన్న మరికొన్ని పడవలకు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో ఐదు హౌస్‌బోట్‌లు పూర్తిగా దగ్ధం కాగా... పలు పడవలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. సమాచారం.. అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.

ఈ క్రమంలోనే మంటల్లో కాలిపోయిన ఓ పడవలో బంగ్లాదేశ్‌కు చెందిన ముగ్గురు పర్యాటకుల మృతదేహాలు లభ్యమయ్యాయి. అయితే, ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. విద్యుదాఘాతం కారణంగానే మంటలు చెలరేగి ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. ఆస్తి నష్టం రూ.కోట్లలోనే ఉంటుందని అంచనా వేస్తున్నారు. పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు జరుపుతున్నారు.

# యూనిఫామ్ సివిల్ కోడ్ అమలు చేస్తున్న తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్



**డెహ్రాడూన్:** యూనిఫాం సివిల్ కోడ్(ఉమ్మడి పౌర స్మృతి) అమలు చేయనున్న తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ అవతరించ నుంది. జస్టిస్ (రిటైర్డ్) రంజనా దేశాయ్ నేతృత్వంలోని కమిటీ తన నివేదికను సమర్పించడంతో ఉత్తరాఖండ్ యూనిఫాం సివిల్ కోడ్)ను అమలు చేసిన తొలి రాష్ట్రంగా చరిత్రలో నిలవనుంది. వచ్చే వారంలో ఈ కోడ్ అమల్లోకి వస్తుందని అధికారులు తెలిపారు. జస్టిస్ (రిటైర్డ్) రంజనా దేశాయ్ నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ మరో రెండు రోజుల్లో ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామికి నివేదికను సమర్పించనుందని వివరించారు. శాసనసభ ప్రత్యేక సమావేశాన్ని దీపావళి అనంతరం నిర్వహిస్తారు. ఆ సమావేశాల్లో యూసీసీ బిల్లును సభ ఆమోదిస్తుంది. అనంతరం అది చట్ట రూపం దాలుస్తుంది. జూన్‌లో, యూనిఫాం సివిల్ కోడ్ ముసాయి దా కమిటీ సభ్యుడు, సుప్రీం కోర్టు రిటైర్డ్ జస్టిస్ రంజనా ప్రకాష్ దేశాయ్ మాట్లాడుతూ.. ఉత్తరాఖండ్‌కు యూసీసీ అమలు ముసా యిదా పూర్తయిందని, త్వరలో రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని వెల్లడించారు. ముసాయిదాతో పాటు నిపుణుల కమిటీ నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని జస్టిస్ దేశాయ్ తెలిపారు. ఆ రాష్ట్రం మాదిరిగానే గుజరాత్ కూడా 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు యూనిఫాం సివిల్ కోడ్‌ను అమలు చేయవచ్చని బీజేపీ తెలిపాయి.

**యూసీసీ అంటే..** ఉమ్మడి పౌర స్మృతి అమల్లోకి వస్తే వివాహం, విడాకులు, దత్తత, వారసత్వం వంటి అంశాల్లో దేశంలోని ప్రజలందరికీ ఒకే రకమైన నిబంధనలు వర్తిస్తాయి. ప్రస్తుతం హిందువులు, క్రైస్తవులు, ముస్లింలు, సిక్కులకు వేర్వేరు వ్యక్తిగత చట్టాలు అమలవుతున్నాయి. హిందూ చట్టాల ప్రకారం తల్లిదండ్రుల ఆస్తిలో వారసత్వ హక్కులు పురుషులతో సమానంగా మహిళలకు కూడా ఉన్నాయి. క్రైస్తవులకు వర్తించే చట్టం ప్రకారం క్రైస్తవ మహిళలకు ముందుగా నిర్ణయించిన వాటా మాత్రమే లభిస్తుంది. పిల్లలు, ఇతర బంధువులు ఉండటాన్నిబట్టి ఈ వాటా ఉంటుంది. పారశీక మతానికి చెందిన మహిళ తన భర్త మరణించినట్లయితే, తన పిల్లలతో సమాన వాటాను పొందవచ్చు. ముస్లిం మహిళలకు తమ తండ్రి ఆస్తిలో పురుషులకు లభించే వాటాలో సగం లభిస్తుంది. బీజేపీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీల్లో యూసీసీ కూడా ఉన్న సంగతి తెలిసిందే. భారత రాజ్యాంగంలోని అధికరణ 44 కూడా ఉమ్మడి పౌర స్మృతిని తీసుకురావాలని చెప్తోంది. ఈ అంశంపై ప్రధాని మోదీ గతంలో దేశంలోని అన్ని వర్గాలవారికి, ప్రతి ఒక్కరికీ ఒకే చట్టం అమలు కావాలని చెప్పారు. ఈ సున్నితమైన అంశంపై ముస్లింలను కొందరు రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. యూసీసీని తీసుకురావాలని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని తెలిపారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నవారు మాత్రం దీనిని వ్యతిరేకిస్తున్నారన్నారు. ఒక దేశం రెండు రకాల వ్యవస్థలను ఎలా అమలు చేయగలదని ప్రశ్నించారు.

# ప్రముఖ నటి సైరాభానుతో ప్రధాని మోడీ భేటి



**న్యూఢిల్లీ:** ప్రధాని మంత్రి నరేంద్రమోదీ ప్రముఖ నటి సైరా భానుతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో వారు పలు విషయా లపై చర్చించారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీనే స్వయంగా తన అధికారిక ఎక్స్(ట్విట్టర్) ఖాతా ద్వారా వెల్లడించారు. సైరా భానును కలిసి దిగిన ఫోటోను కూడా షేర్ చేశారు. "సైరా బాను జీని కలవడం చాలా అద్భుతంగా ఉంది. సినిమా ప్రపంచంలో ఆమె మార్గదర్శకత్వం తరతరాలుగా ప్రశంసలు అందుకుంటుంది. మేము అనేక విషయాలపై చర్చించాం." అని ట్వీట్ చేశారు. కాగా దిగ్గజ నటుడు దిలీప్ కుమార్ భార్యనే సైరా భాను. సైరా భాను 1961లో సినిమాల్లోకి అరంగేట్రం చేశారు. ఆ ఏడాది షమ్మీ కపూర్ సరసన నటించిన 'జంగ్లీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. దీనికి ఆమె ఉత్తమ నటిగా ఫిలింఫేర్ అవార్డును కూడా అందుకున్నారు.

ఆ తర్వాత నటించిన షాగిర్డ్ (1967), దివానా (1967), సగినా (1974) చిత్రాలకుగాను సైరా భాను ఉత్తమ నటిగా నామినేట్ అయ్యారు. బ్లఫ్ మాస్టర్(1963), ఆయీ మిలన్ కి బేలా (1964), ఝుక్ గయా ఆస్మాన్ (1968), పడోసన్ (1968), విక్టోరియా నంబర్ 203 (1972), హేరా ఫేరి (1976), బైరాగ్ (1976) వంటి అనేక చిత్రాలలో నటించారు. దీంతో గ్రామీ నామినేషన్ల జాబితాలో ప్రధాని నరేంద్రమోదీ సైరా భానుకు చోటుకల్పించారు. కాగా ప్రధాని నరేంద్రమోదీ సహకారంతో అమెరికన్ గాయకురాలు ఫాలూ రూపొందించిన పాట ఉత్తమ సంగీత ప్రదర్శనకు నామినేట్ అయింది. అబండెన్స్ ఇన్ మిల్లెట్స్ అనే ఈ పాటను ముంబైలో జన్మించిన ఫాల్గుణి షా రాసి ఆలపించారు. ఆమె భర్త గౌరవ్ షా కూడా ఈ పాటలో భాగం పంచుకున్నారు.

చైతన్యరథం

### హమాస్-ఇజ్రాయెల్ యుద్ధంలో

# గాజాలో ప్రతి 10 నిమిషాలకు ఒక చిన్నారి మరణం!



ఇజ్రాయెల్ దాడులతో గాజాలో పరిస్థితులు.. రోజురోజుకు ఆందోళనకరంగా మారుతున్నాయి. అక్కడ.. ప్రతి 10 నిమిషాలకు సగటున ఒక చిన్నారి ప్రాణాలు కోల్పోతున్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ(WHO) వెల్లడించింది.

పాలస్తీనా తీవ్రవాద సంస్థ హమాస్, ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధం.. 37వ రోజుకు చేరింది. ఇజ్రాయెల్ సైన్యం గాజా స్ట్రిప్‌పై నిరంతరం బాంబులు వేసి హమాస్ స్థానాలను ఎంపిక చేసుకుంటోంది. గాజా స్ట్రిప్ చుట్టూ ఉన్న శిథిలమైన భవనాలు ఇజ్రాయెల్ సైన్యం చేసిన బాంబు దాడులకు సాక్ష్యమిస్తున్నాయి. ఇంతలో, ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) ముఖ్యమైన సమాచారాన్ని పంచుకుంది. గాజా స్ట్రిప్‌లో సగటున ప్రతి 10 నిమిషాలకు ఒక చిన్నారి చనిపోతున్నదని డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ శుక్రవారం UN భద్రతా మండలికి తెలిపారు.

గాజాలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరూ సురక్షితంగా లేరని WHO హెచ్చరించింది. అక్టోబర్ 7న హమాస్ యోధులు ఇజ్రాయెల్‌లోకి ప్రవేశించి మారణకాండ సృష్టించి అనేక మంది ఇజ్రాయెల్ పౌరులను బందీలుగా పట్టుకోవడంతో హమాస్ మరియు ఇజ్రాయెల్ మధ్య ఈ యుద్ధం ప్రారంభమైందని మీకు తెలియజేద్దాం. హమాస్ చేసిన ఈ దాడికి ఇజ్రాయెల్ తగిన సమాధానం ఇచ్చింది, దాని స్థావరం గాజా స్ట్రిప్‌ను పూర్తిగా ధ్వంసం చేసింది. డబ్ల్యూహెచ్ఓ చీఫ్ టెడ్రోస్ ఇంకా మాట్లాడుతూ గాజాలోని 36 ఆసుపత్రుల్లో సగం ప్రస్తుతం పని చేయడం లేదని, పని చేస్తున్నవి ఖచ్చితంగా అధిక భారంతో ఉన్నాయని అన్నారు. అటువంటి పరిస్థితిలో, గాజా ఆరోగ్య వ్యవస్థ పూర్తిగా కుప్పకూలింది. గాజాలో వేలాది మంది ప్రజలు ఆసుపత్రుల్లో తలదాచుకోవాల్సి వస్తోందని టెడ్రోస్ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలికి తెలిపారు.

పాఠశాలల్లో వేలాది కుటుంబాలు కిక్కిరిసి ఉన్నాయి, అక్కడ వారికి ఆహారం లేదా వసతి ఏర్పాట్లు లేవు. ఇలాంటి ప్రదేశాల్లో చిక్కుకున్న ప్రజలు కూడా తాగునీటి కోసం జంకుతున్నారు. ఒక నివేదిక ప్రకారం, గాజా స్ట్రిప్‌లో ఇప్పటివరకు 10 వేల మందికి పైగా మరణించారు, వారిలో 70 శాతానికి పైగా మహిళలు, పిల్లలు. గాజాలో సగటున ప్రతి పది నిమిషాలకు ఒక చిన్నారి చనిపోతున్నదని ఆయన చెప్పారు.

## ప్రమాదంలో 39 మంది చిన్నారుల ప్రాణాలు

గాజాలోని అల్-షిఫా ఆసుపత్రిలో విద్యుత్ సరఫరా నిలిచిపోయి ఆక్సిజన్, మందుల కొరత కారణంగా 39 మంది శిశువులు మరణించే ప్రమాదం ఉందని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ శనివారం తెలిపింది.

మునుపటి నివేదిక ప్రకారం, ముట్టడి చేయబడిన ఎన్‌క్లేవ్‌లోని అతిపెద్ద వైద్య సౌకర్యం వద్ద తరచుగా విద్యుత్ కోత కారణంగా అల్-షిఫా ఆసుపత్రిలో నవజాత శిశువు మరణించిందని గాజాకు చెందిన పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ శనివారం ఆరోపించింది. ఇక ఆసుపత్రిలో జన్మించి నెలలు నిండని 37 మంది నవజాత శిశువులు ఉన్నారన్నారు. ఇజ్రాయెల్ దాడుల ఫలితంగా పూర్తిగా విద్యుత్ నిలిచిపోవడంతో వైద్య సిబ్బంది ఈ చిన్నారుల్లో కొందరికి గత కొన్ని గంటలుగా కృత్రిమ శ్వాసను అందిస్తునట్లు తెలిపారు.

# దుబాయిలో డ్రైవింగ్ చేసేటప్పుడు జర జాగ్రత్త..

### లేకుంటే భారీమూల్యం చెల్లించక తప్పదు..!

దుబాయిలో డ్రైవింగ్ చేసేటప్పుడు జర జాగ్రత్త.. రోడ్డు ప్రమాదాల నివారణకు అక్కడి ట్రాఫిక్ విభాగం ఇలా కఠిన నిబంధనలను అమలు చేస్తోంది. దుబాయ్‌లో రోడ్డు ప్రమాదాలు చాలా తక్కువగా సంభవిస్తుంటాయి. నివాసితులు, దేశ పౌరులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాల్సిందే. లేనిపక్షంలో భారీ జరిమానాలు, బ్లాక్ పాయింట్స్ వేయడం జరుగుతుంది. అలాగే ట్రాఫిక్ అధికారులు వాహనం కూడా జప్తు చేస్తారు. ఈ నేపథ్యంలోనే తాజాగా దుబాయి ట్రాఫిక్ పోలీసులు ఇటీవల తరచూ రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్న ఒక కీలక అంశానికి సంబంధించిన వీడియోను విడుదల చేశారు. అదేంటంటే.. అనుమతిలేని చోట వాహనాలను 'యూటర్న్' చేయడం. ఇలా నిషేధిత ప్రాంతాల వద్ద ట్రాఫిక్ రూల్స్‌ను బ్రేక్ చేస్తూ వాహనాలను యూటర్న్ చేయడంతో తరచుగా ప్రమాదాలు సంభవిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. దుబాయి పోలీస్ విభాగానికి చెందిన స్మార్ట్ ట్రాఫిక్ వ్యవస్థ ఈ విషయాన్ని బయటపెట్టింది. దాంతో ఈ విషయాన్ని ఇకపై ఉపేక్షించేది లేదని ట్రాఫిక్ పోలీస్ డిపార్ట్‌మెంట్ వెల్లడించింది. ఈ ఉల్లంఘనకు గాను 500 దిర్హాములు (రూ.11,347) జరిమానా, 4 బ్లాక్‌పాయింట్స్ వేయడం జరుగుతుందని తెలిపారు.



ఇలా అనుమతిలేని చోట్లలో యూటర్న్ చేయడం వల్ల గత 10నెలల్లో ఏకంగా 29,463 ప్రమాదాలు జరిగినట్లు తెలిసింది. ఈ ఘటనల కారణంగా ఆరు మంది తీవ్రంగా గాయపడ్డారని అధికారులు వెల్లడించారు. సో.. ఇకపై ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా నివారించడంలో భాగంగా కఠిన నిబంధనలు అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వాహనదారులను ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని దుబాయ్ పోలీసులు కోరారు.

## ఇజ్రాయెల్ దాడులు ఆపాలి: ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్



గాజాపై ఇజ్రాయెల్ భీకరంగా దాడులను ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ తీవ్రంగా ఖండిస్తున్నటు తెలిపారు. తనను తాను రక్షించుకునే ఇజ్రాయెల్ హక్కును గుర్తిస్తూ, గాజాలో "ఈ బాంబు దాడిని ఆపాలని మేము వారిని కోరుతున్నామని ఆయన చెప్పారు. హమాస్‌తో ఎలాంటి సంబంధం లేని సామాన్య పౌరులపై ఇజ్రాయెల్ బాంబు దాడులు దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులపై బాంబులకు బలవుతున్నారని మేక్రాన్ అన్నారు. వీటిని ఆపేయాలని ఇజ్రాయెల్‌కు విజ్ఞప్తి చేశారు.

మేక్రాన్ ఈ వ్యాఖ్యలపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్పందించారు. ప్రపంచ దేశాలు ఖండిచాల్సింది హమాస్‌ను కానీ.. ఇజ్రాయెల్‌ను కాదని ఆయన స్పష్టం చేశారు. హమాస్ సామాన్య పౌరులను రక్షణ కవ చాలుగా ఉపయోగించుకుంటూ.. తమ దేశంపై దాడులకు తెగబడుతోందని అన్నారు. ఇవాళ.. ఇజ్రాయెల్లో జరిగిన దాడులే రేపు పారిస్, న్యూయార్క్‌లలో జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. గాజాలో సంభవిస్తున్న మరణాలకు పూర్తి బాధ్యత హమాస్‌దే కానీ ఇజ్రాయెల్‌ది కాదని నెతన్యాహు తేల్చి చెప్పారు.

### ఐస్‌లాండ్‌లో వరుస భూకంపాలు

# 14 గంటలు.. 800 సార్లు ప్రకంపనలు.. ఎమర్జెన్సీ ప్రకటించిన దేశం

ఐస్‌లాండ్‌లో వరుస భూకంపాలు ఆ దేశ ప్రజలని వణికించాయి. కేవలం 14 గంటల్లోనే 800 సార్లు అక్కడ భూమి కంపించింది. ఫలితంగా ప్రభుత్వం అప్రమత్తమైంది. వెంటనే state of emergency ప్రకటించింది. రేక్‌జేన్స్ పెనిన్సులా ప్రాంతంలో భూకంప తీవ్రత ఎక్కువగా ఉంది. ఇప్పటికే అధికారులు ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. భూకంపం మరింత తీవ్రంగా నమోదయ్యే అవకాశముందని, అగ్ని పర్వతాలు బద్దలయ్యే ప్రమాదమూ ఉందని వార్నింగ్ ఇచ్చారు. ఇప్పటికే అందరినీ అప్రమత్తం చేశారు.

యూరప్‌లోని ఐస్‌లాండ్ దేశంలో జనాభా 4 లక్షలకన్నా తక్కువే. కానీ ఆ దేశం అగ్ని పర్వతాల పుట్ట. అంతచిన్న దేశంలోనే 30 అగ్ని పర్వతాలు ఉన్నాయి. పేరుకు, చూపుకి మాత్రం ఐస్లాండ్. ఆ దేశం కింద తక్కువ లోతులోనే వేల డిగ్రీల వేడితో సలసల కాగే మాగ్మా ఉంది. ఆ మాగ్మా కదిలినప్పుడల్లా భూమి కంపిస్తుంది. కొన్నేళ్లుగా ఎప్పుడూ లేని రీతిలో రెండున్నరేళ్ల క్రితం (2021 మార్చిలో) వారం వ్యవధిలోనే 18 వేల సార్లు భూమి కంపించింది. అయితే వాటిలో ఏ ఒక్కసారి కూడా రిక్టర్ స్కేలుపై 5.6 తీవ్రత దాటలేదు. ప్రకంపనల తీవ్రత పెరిగితే ఎక్కడ అగ్ని పర్వతాలు బద్దలవుతాయోనని ఆ దేశం ఆందోళన చెందింది.

ప్రాథమిక గణాంకాల ప్రకారం, గ్రిందావిక్‌కు ఉత్తరాన 5.2 తీవ్రతతో అతిపెద్ద ప్రకంపనలు నమోదయ్యాయి. దేశంలోని నైరుతి రేక్‌జానెస్ ద్వీపకల్పంలో వరుస శక్తివంతమైన భూకంపాలు సంభవించాయి. దీంతో ప్రమత్తమైన ఐస్‌లాండ్ ప్రభుత్వం శుక్రవారం అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. ఈ ప్రకంపనలు అగ్నిపర్వతాల విస్ఫోటనానికి కారణం



కావొచ్చని అంచనా వేస్తున్నారు. గ్రిందావిక్‌కు ఉత్తరాన ఉన్న సుంధంజూకాగిగర్ వద్ద తీవ్రమైన భూకంపం(కార్యకలాపం) కారణంగా పౌర రక్షణ కోసం అత్యవసర పరిస్థితిని ప్రకటించామని సివిల్ ప్రొటెక్షన్ అండ్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఒక ప్రకటనలో తెలిపింది.

రాజధాని రేక్‌జావిక్‌కు దాదాపు 40 కిలోమీటర్ల దూరంలో రెండు బలమైన భూకంప కేంద్రాలను అధికారులు గుర్తించారు. భూ ప్రకంపనలకు దేశంలోని దక్షిణ తీరంలో చాలా వరకు, కిటికీలు, గృహోపకరణాలు ధ్వనించాయి ప్రాథమిక గణాంకాల ప్రకారం, గ్రిందావిక్‌కు ఉత్తరాన 5.2 తీవ్రతతో అతిపెద్ద ప్రకంపనలు నమోదయ్యాయి. ప్రకంపనల కారణంగా గ్రిందావిక్‌కు ఉత్తరం-దక్షిణం వైపు వెళ్లే రహదారిని పోలీసులు శుక్రవారం మూసివేశారు. ఐఎంవో ప్రకారం.. అక్టోబర్ చివరి నుంచి ద్వీపకల్పంలో దాదాపు 24 వేల ప్రకంపనలు నమోదయ్యాయి, శుక్రవారం అర్ధరాత్రి, 1400 జీఎంటీ మధ్య దాదాపు 800 భూకంపాలు నమోదయ్యాయి. ఉపరితలం నుంచి దాదాపు ఐదు కిలోమీటర్ల (3.1 మైళ్లు) లోతులో శిలాద్రవం భూగర్భంలో పేరుకుపోయిందని ఐఎంవో గుర్తించింది. అది ఉపరితలం వైపు కదలడం ప్రారంభిస్తే అది అగ్నిపర్వత విస్ఫోటనానికి దారితీయవచ్చని అంచనా వేశారు. అయితే శిలాద్రవం ఉపరితలం చేరుకోవడానికి చాలా రోజులు పడుతుందని తెలిపింది.

భూకంప కార్యకలాపాలు అత్యధికంగా ఉన్న చోట ఒక చీలిక కనిపించగా లావా గిందావిక్ వైపు కాకుండా ఆగ్నేయ, పడమర వైపు ప్రవహిస్తుందని గుర్తించారు. అయినప్పటికీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సివిల్ ప్రొటెక్షన్ పెట్రోలింగ్ నౌక థోర్‌ను భద్రత దృష్ట్యా గ్రిండావిక్‌కు పంపుతున్నట్లు తెలిపింది. శుక్రవారం తర్వాత గ్రిండావిక్‌లో ఎమర్జెన్సీ షెల్టర్‌లు, సహాయ కేంద్రాలు, అలాగే దక్షిణ ఐస్‌లాండ్‌లోని మరో మూడు ప్రదేశాలలో సమాచార ప్రయోజనాల కోసం తరలింపులో ప్రజలకు సహాయం చేయడం కోసం తెరుస్తారు. గురువారం, బ్లూ లగూన్, భూఉష్ణ స్పాలు, లగ్జరీ హెూటళ్లకు ప్రసిద్ధి చెందిన గ్రిండావిక్ సమీపంలో ఉన్న ప్రసిద్ధ పర్యాటక ప్రదేశం, మరొక భూకంపం సమూహం తర్వాత ముందుజాగ్రత్తగా మూసివేయబడింది. రేక్‌జానెస్ ద్వీపకల్పంలోని 30 వేల మంది నివాసితులకు విద్యుత్, నీటి యొక్క ప్రధాన సరఫరాదారు అయిన స్వర్ట్‌సెంగి జియోథర్మల్ ప్లాంట్ కూడా సమీపంలో ఉంది. విస్ఫోటనం సంభవించినప్పుడు ప్లాంట్‌ను అందులోని కార్మికులను రక్షించడానికి ఇది ఆకస్మిక ప్రణాళికలను కలిగి ఉంది.